
23822


మహిళ
జన్మదిన సంచిక నుండి మహత్తర కానుక!
మీ అభిమాన రచయిత్రి
(కోడూరి) కౌసల్యాదేవి
పాఠకులకు అందిస్తున్న రసవత్తర నవలారాజం
సీరియల్‌గా జూలై సంచిక నుండి ప్రారంభం
నేడే మీ కాపీ మీ వారి ఏజెంటువద్ద రిజర్వు చేసుకొనండి.
విడిప్రతి రూ 2/-
మహిళ,
తిరుపతి - 517501.
మహిళల మధుర జీవనానికి మార్గదర్శి
మహిళ
GOPAL
PERALA
CHIRALA



గంగ, యమున, సరస్వతుల సంగమం
త్రివేణి
రుచి, సువాసన, పరిమళాల సమ్మేళనం
"త్రివేణి" వక్కపొడి
TRADE MARK
Regd No 169505
TRIVENI
PARIMAL
NUT POWDER
PHONE 27
తయారుచేయువారు..
త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపె
మేనేజింగ్ పార్ట్‌నర్.... దోసు వెంకటసుబ్బారావు....
ఫోర్టు రోడ్ .... మచిలీపట్నం (ఆంధ్ర)
KAMAL Process
బ్రాంచీలు హైదరాబాద్ సికింద్రాబాద్, ఏలూరు, కాకినాడ, గుడివాడ, విజయవాడ

జూలై 1977

జ్యోతి

సంపుటి 15
సంచిక 6

సచిత్ర మాసపత్రిక

సంస్థాపకులు
శే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్.
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

సహకార సంపాదకుడు : వేమూరి సత్యనారాయణ

విషయసూచిక

ముఖచిత్రం "ఎదురీత"లో వాణిశ్రీ

జ్యోతి, 5, III క్రాస్ స్ట్రీట్, ట్రస్ట్‌పురం, మద్రాస్ 600 024
ఫోన్: 423123. సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో) రు. 42/-.

మీరు ఓటరు కాదా

1-6-1977 నుండి ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాలు పునఃపరిశీలనా కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. మీరు 1-1-1977 నాటికి 21 సంవత్సరములు లేదా అంతకు మించిన వయసు కలిగియుండి, ఓటరు అయేందుకు ఎట్టి అనర్హతలు లేకున్నచో మీరు ఎన్నికల జాబితాలో నమోదయేందుకు అర్హులు. ఎన్నికల జాబితా తయారుచేయు అధికారి త్వరలో మీ యింటికి రానున్నారు. దయచేసి వారితో సహకరించి సరియగు వివరములను అందజేయండి.

ఎన్నికల జాబితా తయారుచేయు అధికారి రాకపోయిననూ, 25-6-1977 లోపల ఎన్యూమరేషన్ డూప్లికేట్ కాపీ మీకు అందకపోయిననూ ఈ క్రింది ఉద్యోగులను వెంటనే సంప్రదించగలరు.

దగ్గర రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ లేక తహసీల్దార్	మొఫూసిల్ ప్రాంతం

హైదరాబాద్ సికింద్రాబాదు జంటనగరాలలో

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాదులోని సర్కిల్ ఆఫీసుకి చెంది ఈ వ్యవహారములు చూడు డిప్యూటీ కమీషనర్లు. లేక మునిసిపల్ కార్పొరేషన్ హైదరాబాదు, హైదరాబాదులోని ఎడిషనల్ కమీషనర్ (రెవెన్యూ) (ఫోన్ నెం 57796 లేక 57763)	హైదరాబాదు ప్రాంతం
డిప్యూటీ కమీషనర్, మునిసిపల్ కార్పొరేషన్, ఆఫ్ హైదరాబాదు, సికిందరాబాదు (ఫోన్ నెం 72012)	సికింద్రాబాదు ప్రాంతం

కె. హెచ్. లాల్
(చీఫ్ ఎలక్టొరల్ ఆఫీసర్.)

రత్నం కోసం వెదికింది సీత


రాయి దొరకటం ఆమె తరాత

రాతిని రత్నంగా మార్చుకుంది పూజలచేత

యమ్ బాలయ్య బి.ఎ. సమర్పించు అమృతా ఫిలిమ్స్ వారి

ఈనాటి బంధం ఏనాటిదో

(కలర్)



దర్శకత్వం

కె యస్ ఆర్ దాస్

నిర్మాతలు

అలపర్తి సూర్యనారాయణ

మన్నవ వెంకట్రావు

శ్రీ ఫిలిమ్స్

జ్యోతి

దీపావళి నవలల పోటీ

ప్రథమ బహుమతి: రు. 2000/-

ద్వితీయ బహుమతి: రు. 1000/-

తృతీయ బహుమతి రు. 750/-

పోటీలో పాల్గొను రచయితలు పాటించవలసిన నిబంధనలు :

1. నవలలు 'జ్యోతి నవలానుబంధం' సైజులో 128 పేజీలకు మించకుండా (ముద్రణలో) ఉండాలి
2. స్వీయ రచనలే పంపాలి. అనువాదాలు, అనుసరణలు అంగీకరింపబడవు రచన స్వీయమేననీ అనువాదంగానీ, అనుసరణగానీ కాదనీ హామీ పత్రం జతపరచాలి.
3. కాగితానికి ఒకేవైపు రాయాలి. మానిఫోల్డ్ (మరీ పలుచని) కాగితం వీలయినంతవరకూ వాడొద్దని మనవి. పోటీ పరిశీలనలో రెండు మూడుసార్లు చదవడంవల్ల పలుచని కాగితాలయితే చిరిగిపోయే అవకాశముంటుంది.
4. రచనలు తిప్పి పంపగోరువారు తగినన్ని పోస్టల్ స్టాంపులు అతికించిన స్వంత చిరునామాగల కవరు జతపరచాలి.
5. నవలలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ 31 ఆగష్టు 1977.
6. కలం పేర్లతో రచనలు పంపినా రచయితలు తమ అసలు పేర్లను తెల్పాలి.
7. రచనలు పంపే కవర్లపై 'దీపావళి నవలలపోటీ'కి అని తప్పకరాయాలి.

గమనించండి!

- ప్రథమ బహుమతి పొందిన నవల 1977 జ్యోతి దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించబడుతుంది
- బహుమతులు పొందిన నవలలలో ప్రచురణార్హమైన నవలలను జ్యోతిలో సాధారణ ప్రచురణకు ఎన్నుకొనే హక్కు మాకుంటుంది.
- ఎన్నుకోబడ్డ నవలలు జ్యోతి నవలానుబంధంలో ప్రచురించబడతాయి.
- ప్రచురణ సౌలభ్యంకోసం అవసరమైన మేరకు నవలలను సంక్షిప్తీకరించే హక్కు మాకు వుంటుంది.
- పోటీకి సంబంధించి జ్యోతి సంపాదకులదే తుది నిర్ణయంగా వుంటుంది.

ఈ పోటీలో, రచయితలు వైవిధ్యమున్న రచనలతో పాల్గొని సహకరిస్తారని ఆశిస్తున్నాము. —ఎడిటర్

తొలిమాట

జూన్ సంచిక 'జ్యోతి' లోని 'తొలిమాట'లో 'జ్యోతిపై విమర్శనా సమీక్ష' పంపమని పాఠకులకు మేము విజ్ఞప్తి చేశాము. అయితే ఆ సమీక్షలు పంపేందుకు గడువేదీ ప్రకటించలేదు మేము. ఈ మాటలు రాసే రోజుకి కూడా సమీక్షలు అందుతూనే వున్న కారణాన సమీక్షకులకు మేము ప్రకటించిన బహుమతులపరంగా ఏ నిర్ణయమూ తీసుకోలేకపోయాము.

అగస్ట్ సంచికలో ఉత్తమ సమీక్షల పేర్లు ప్రకటించగలము. వ్యవధి వున్న కారణాన జూన్ నెలాఖరులోపు మాకు చేరే సమీక్షలు కూడా పరిగణనలోకి తీసుకొని బహుమతులు నిర్ణయిస్తాము. జ్యోతిని అభిమానించే పాఠకులు, జోతిలో వారికి నచ్చిన అంశాలూ, నచ్చని అంశాలూ, వారు కోరుకొనే మార్పులూ, ప్రస్తావిస్తూ జ్యోతికి వారి సలహాల నందించే సాధనంగా ఈ విమర్శనా సమీక్షను స్వీకరించ గలరని భావిస్తున్నాము. మరోసారి విన్నవిస్తున్నాము. జ్యోతిని పాఠక జనరంజకంగా మలచేందుకు మార్గదర్శకంగా ఉండేందుకు మీ సమీక్షలు మా కుపయోగిస్తాయి. జ్యోతికి అభినందనలేగాక అభిశంసనలుకూడా అందించమని పాఠకులకు మనవి.

* * *

జ్యోతి త్వరలో ప్రారంభించబోయే అత్యంతాకర్షణీయమైన రెండు శీర్షికల వివరాలు వచ్చే సంచికలో మీ కందిస్తాము.

వె. సోమనాథశాస్త్రి

జ్యోతి నవలలపోటీ వివరాలు: 6వ పేజీలో

* • • •

జ్యోతిపై విమర్శనా సమీక్షలకై పాఠకులకు ఆహ్వానం

వివరాలు 'తొలిమాట'లో

కథా రచయితలకు రచయిత్రులకూ ఆకర్షణీయమైన ప్రత్యేక పథకం

జ్యోతిలో ప్రచురితమయిన 'కథ'లలో ప్రతినెలా రెండు ఉత్తమ కథల నెన్నికచేసి, జ్యోతి, మామూలుగా యిస్తున్న పారితోషికం కాక అదనంగా ఆ రెండు కథలకూ ఒక్కో కథకూ రు. 75/- చొప్పున ప్రత్యేక పారితోషికం అందిస్తోంది జ్యోతి.

అంతేకాదు—అలా ప్రత్యేక బహుమతి పొందిన కథలలో మూడింటికి—సంవత్సరాంతాన—జ్యోతి సంవత్సర బహుమతుల క్రింద (మొత్తం 12 నెలలలో ప్రత్యేక పారితోషికం పొందిన 24 కథలలో)

ఉత్తమ కథకు రూ. 500/-, ద్వితీయ ఉత్తమ కథకు రూ. 250/-, తృతీయ ఉత్తమ కథకు రూ. 116/- ప్రత్యేక బహుమతులు అందజేస్తుంది జ్యోతి.

జ్యోతిలోని ఉత్తమ కథల ఎన్నిక జ్యోతి సంపాదక శాఖ కాకుండా, అయిదుగురు ప్రముఖ రచయితలతో కూడిన ఒక కమిటీ చేస్తుంది.

ఈ పథకం ఏప్రియల్ 1977 సంచిక నుంచీ ప్రారంభించబడింది.

జూన్ '77 సంచికలో ప్రత్యేక పారితోషికం

పొందిన కథలు

నేను చచ్చిపోయానా—రచన: సి. హెచ్. మధు

మాణిక్యం—రచన కావిలిపాటి విజయలక్ష్మి

బీనాదేవి

జ్యోతి ద్వారా పాఠకుల కందిస్తున్న

నవల ఏమిటి?

చదవండి!

జీవితం కష్టసుఖాల సంగమం, అనడం ఏవంత కష్టంకాదు. కాని ఏది కష్టమో, ఏది సుఖమో తెలుసుకోవడం కనిపించినంత తేలికకాదు. కానీ కష్టాలు సుఖాలు ముసుగేసుకొని తిరుగుతుంటాయి. వీటిని కనిపెట్టడం నిజంగా కష్టం. సామాన్యుడికి సుఖాలు ఎండమావుల్లాను, కష్టాలు ఒయాసిస్సులాను కనిపిస్తాయి. అందుకే అతని జీవితం ఆద్యంతాలు తెలీని ఎండలో ఎడారిలా, చీకటిలో ఆకాశంలా వుంటుంది. ఎడారిని, చీకటిని ఎటునుంచి చూచినా, ఎలాచెప్పినా ఒక్కలాగే వుంటుంది. అలాంటి బతుకుల్ని 16 ఎమ్ ఎమ్ లో చూపించినా, 70 ఎమ్ ఎమ్ లో చూపించినా తేడా ఏదీ కనిపించదు. ఇది తెలుసుకునే నేమో మన స్టాండర్డు సినీ నిర్మాతలు ఆకల్ని, అరుపుల్ని వీలైతే 16 ఎమ్ ఎమ్ లోనో లేదా 35 ఎమ్ ఎమ్ లోనో తెలుపు నలుపుల్లో అరగంటకో గంటకో కుదించి మరీ చూపిస్తారు. అదే మూడంతస్థులమేడలో, ఎర్రరంగు ఇంపాలా కార్లో అయితే ముద్దుగా, బొద్దుగా వుండే హీరో హీరోయిన్లను వాటికి జతపరచి 70 ఎమ్ ఎమ్ లో రంగు రంగుల్లో 20 రీళ్ళకు తగ్గకుండా వారానికో వెరైటీలా చూపించడానికి ఏమాత్రం వెనుకాడరు.

అందుకే అనగనగా ఒక రాజుతో మొదలుపెట్టిన కథలు అంత యింపుగా వుంటాయి.

మిగతావన్నీ ముష్టికథలే మరి.

ఇంతకీ కష్టాలనేవి కొద్ది "అర్థం" తేడాతో అందరికీ వుంటాయి-సీతకూ్కడా, మధ్యతరగతివాడి బతుకు పునాది, పైకప్పులేని ఇంటి అడ్డుగోడల్లా వుంటుంది. బీటలు పడిన ఆ గోడలు బాగుచేసుకోవాలంటే ముందుగా పునాది గట్టిచేసుకోవాలో, లేదా చూరుకన్నుల్లోంచి కారే నీరునే ఆపాలో తెలీని అయోమయ పరిస్థితి అతనిది. వాడు ఇల్లు కట్టుకోవడం అంటే కూలిపోయిన కాపరాన్ని నిలబెట్టుకోవడం కష్టం.

అసలీ కష్టాలు ప్రజలకేకాదు, ప్రభుత్వాలకీ వున్నాయి. గుట్టల్లాంటి రోడ్లు వెయ్యడం, గుంటల్లాంటి బావులు తవ్వడం, ప్రభుత్వంవారికి నష్టంలేకపోయినా కష్టంతోకూడిన పనే. ధర్మాసుపత్రులు- జైళ్ళు కట్టడం ఏవంత కష్టంకాదు. ఎటొచ్చీ వాటిని సక్రమంగా నడపడంమాత్రం బాలాకష్టం. ఈ సంగతి తెలీకే కొన్ని ప్రభుత్వాలు కూలిపోతూ వుంటాయి.

కొన్ని పనులు మొదలుపెట్టడం కష్టమైతే, మరికొన్ని ముగించడం కష్టం. మంచి సినీమా ముందు న్యూస్‌రీలు చూడాల్సివస్తే కొంచెం కష్టంగానే వుంటుంది. కథ మొదలుపెట్టడం తేలికే. ఎటొచ్చీ ముగించేప్పుడే మొదలౌతుంది కష్టం అంతా. అదే తెలుగు సినీమా అయితే ఎంచక్కా చివరిసీనులో అందర్నీ కలిపేసి, ప్రేక్షకుల్ని విడగొట్టేవచ్చు.

కొన్ని కష్టాలు ముల్లులా గుచ్చుకుంటే, మరికొన్ని తీగెలా కౌగిలించుకుంటాయి. ముల్లే అయితే మరోసారి ఆలోచించకుండా తీసిపారేవచ్చు. కాలి లతలా అందంగా చుట్టుకుంటే___

రోగంవస్తే ఆసుపత్రికి, నేరంచేస్తే జైలుకి వెళ్తాం అనేది ఏ స్టాండర్డు ఆక్స్‌ఫర్డు డిక్షనరీ తిరగేసినా కనిపించే అర్ధం. కాని ఆస్పత్రినుండి బైటపడ్డాక, లేదా బైటబడడానికి ఎంతమంది ఎన్ని రోగాలు కొని తెచ్చుకుంటున్నారో, జైల్లోకెళ్లాకే అసలు నేరం ఏఁవిఁటో, అది ఎలా చెయ్యాలో ఎందరు నేర్చుకొంటున్నారో ఎంత మందికి తెలుసు? అవి తెలియాలంటే ఎలా తిరగేసినా-నానార్థాలు స్ఫురించేసే డెవిల్స్ డిక్షనరీలు ఎంతైనా అవసరం. అవి కొన్ని నవలల రూపంలోనూ, మరికొన్ని కథల రూపంలోనూ అక్కడక్కడ కనపడతాయి.

కాని అవి మాకు 'అర్ధం' కావని కొందరంటే, వాటిల్లో 'అర్ధం'లేదని పబ్లిషర్లు అంటారు.

ఏది ఏమైనా నిజానికి నామట్టుకు నేను మనస్ఫూర్తిగా కాయితంమీద కలంపెట్టి రెండేళ్ళయిందీ అంటే అది అబద్ధంకాదు. కాదు అంటే నేను చెయ్యగలిగిందీ లేదు. అప్పటికి పత్రికలవాళ్ళు మాకో కథ అర్జెంటుగా పంపండి అంటూ అదేపనిగా రాస్తూ వుండేవారు. అన్నిసార్లు అడిగించుకోవడం ఏం బావుంటుందనీ ఎలాగో రాసి అర్జెంటుగా పంపిస్తే అంతకంటె యమర్జెంటుగా అవి తిరిగొచ్చేవి. ఈనాటి పరిస్థితుల్ని మీరు మరీ ఇదిగా రాస్తున్నారు. ఇదీ సమాధానం.

ఈనాటి పరిస్థితుల్ని మరేనాడు వ్రాయాలో నాకు ఇప్పటికీ అంతుపట్టలేదు.

ఇన్నాళ్ళూ నేను, జబ్బు పడ్డప్పుడే మందు పుచ్చుకోవాలి అన్న అపోహలో వున్నాను.

పోనీ రేపటి సంగతి రాస్తే?

వాల్మీకిలా ఏనాడో జరగబోయే రామాయణం యీనాడే రాసెయ్యగల ఫోర్ సైట్ నాకు లేదు.

అలాగని ఎప్పటి సంగతులో చెప్పుకొని యిప్పుడు ఏడవడం నాకు సుతరామూ యిష్టంలేదు.

అసలీ అనగా అనగా కథలు వినగా వినగా నాకు పిచ్చెత్తిపోయింది.

పరిస్థితులిలా వున్నప్పుడు ఏవో అప్రస్తుతపు మాటలు మాట్లాడ్డానికి 'రూలు' కర్రతో గీతలు గీయించుకొని ఆ గ్రాపు పేపరుమీద కలం పెడితే పిరాముద్దలు తప్ప వో అక్షరంముక్క కూడా రాలేది కాదు. అప్పటికీ నా శ్రేయోభిలాషులు "ఫరవాలే దండీ. మైక్రోస్కోప్‌కింద పిరాముద్దలుకూడా అందంగా కనిపిస్తాయ"ని ఊరడించినా, నా మనస్సు మాత్రం ఒప్పుకోలేదు.

బహుశ నా జాతకం బావులేదేమో అనుకున్నాను. కాని ఆ పీరియడ్ చాలా మందికి బావులేదనీ, ముఖ్యంగా ఆర్టిస్టులకి మరీ బావులేదనీ, కొమ్ములు కొనదేలిన వాళ్లూ, కండలు మెలితిరిగినవాళ్ళూ కూడా యిదే అవస్థకు లోనయ్యేరనీ తరువాత తెలిసింది.

ఎంత తలకొట్టుకున్నా మాట పెగిలిరానప్పుడు, ముప్పై మైకులుపెట్టుకొని అరుస్తున్నా అవతలివాడు చెవులు మూసుకొని విననప్పుడు, మనం నోరుమూసుకోవడం ఉత్తమం. గుడ్డివాడికి తాటికాయంత అక్షరాలురాపి వెయ్యికాండిల్స్ వెలుగులో చూపించడం వెర్రితనం.

వెర్రివిన్యాసాలు చేసేకన్న గురితప్పుతుంది అనుకున్నప్పుడు అర్జును డంతటి వాడైనా అస్త్రసన్యాసం చెయ్యటం మంచిది.

ఇలాంటి పరిస్థితుల్లో, ఇన్ని సంగతులు ఆలోచించి కూడా, ఏమీ రాయాలో అదైనా ఆలోచించకుండా సరేనని గంగిరెద్దులా తలూపేను 'జ్యోతి' పత్రికవారికి.

ఆ తలవూపే యీ నవల. —బీనాదేవి

ఈ నవల
వచ్చే సంచిక నుండే
సీరియల్‌గా ప్రారంభం!

రోకటి పాట

పొద్దుటినుంచి అర్ధరాత్రిదాకా
అచ్చంగా—అంతా మామూలే!
మామూలు పండ్లపొడి మామూలు టీ
మామూలు ఉత్సాహం,
నా యింటినుంచి తాజ్‌మహల్ దాకా
ఎందరో అసంతృప్త జీవుల్ని చూశాను
అంతా ఒకేలాగ, పోతపోసినట్లు
చిరునవ్వుల రెక్కల వెనక నిస్పృహల వేడి నిట్టూర్పులతో;

*   *   *

మఱ్ఱిచెట్టులా పఱచుకున్న జీవిత సుషుప్తిలో
గబ్బిలాలు మాత్రమే కలలను మోస్తున్నాయి;
ఈ జీవితపు తెరమీద అంతా భ్రమే!
ఏడుపే!,
నవ్వురాని రసహీనమైన హాస్యం
చండాలమైన కథ, అల్పమైన ఆలోచనలు
అన్ని కలుపులూ ఒకే రాటకు కట్టే ప్రయత్నం
వ్యభిచార మార్గంలో ముసలివాళ్ళు, యువకులు;

*   *   *

మామూలు ఉత్సాహమే ప్రతిరోజూ—
మామూలు సిద్ధాంతాలు
మామూలు పువ్వులు
పాత పాత పారవశ్యం
మంచం మామూల్దే, అది చేసే సవ్వడుల్తో సహా,
ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన నాకు
రోమన్లు, డచ్‌వారు చేసుకునేట్లు.
ఎలా చేసుకున్నా, ఆత్మహత్యకూడా మామూలే
మామూలు 'ఆత్మ'
మామూలు 'హత్య'
ఇంత రోదిస్తున్నా
పట్టించుకోక పోవడం
'నీ'కు కూడా మామూలే!

పద్మపాణి. టి

"నిజమేనంటావా లతా!" మళ్ళీ జావ కారిపోతూ అడిగాడు. 'నన్ని' ఆరడుగుల మనిషి నాలుగువందల రూపాయలు నెల జీతం తెచ్చుకుంటున్న ఉద్యోగి. నిండా ఇరవయి నాలుగేళ్లులేని జాజిపూవులాంటి అమ్మాయి చెప్పిన విషయానికి అంతలా జావకారిపోవటం చూస్తే లతకి చాలా చిరాకేసింది. "అబద్ధం చెప్పాల్సిన అవ వరం ఏముంది? నాలుగేళ్ళ మన పరిచ యంలో నేను ఏ విషయంలో నయినా నీతో అబద్ధం చెప్పానా?"

"అదికాదు లతా నీ కన్నీ తెలుసు కదా! ఈ విషయంలో ఎందుకింత అల సత్వం చూపేవు?"

"ఈ మధ్య మా బాచ్ వాళ్ళందరం పిక్నిక్ లనీ, ఎగ్జిబిషన్స్ అనీ ఒకటే హడా విడిలో పడ్డాం గమనించుకోలేదు. తీరా లెక్కవేసి చూస్తే ఫోర్త్ మన్త్ నడు స్తోంది. ఇప్పుడు కొంచెం కష్టం అవు తుంది. ఏదన్నా జబ్బులో పడ్డానంటే పరీ క్షలకు కూర్చోలేను లాస్ట్ఇయర్ కదా! అని ఆలోచిస్తున్నాను. పైగా ఇందులో అంత గాభరా పడాల్సిందేముంది? ఇద్దరం అనుకున్నాంకదా? నువ్వు సరేనంటే మా ఫ్రెండ్స్ తో చెప్పి చిన్న పార్టీ అరేంజ్ చేస్తాను, గుళ్ళో పెళ్ళి చేసేసుకుందాం!" లత చాలా ఈజీగా ఏమాత్రం భయం లేకుండా చెప్పింది "నన్ని"కి గుండెలు దడదడమన్నాయి శ్రోత్రియ కుటుంబం. తల్లీ తండ్రీ అన్నావదిన అక్కకుటుంబం చక్కని పల్లెటూరి సంసారం తనవాళ్ళది మావాడు పట్నంలో పెద్ద ఉద్యోగస్థుడు. అని చెప్పుకుని మురిసిపోతూ ఉంటారు. ఒక జాకెటు బట్టకొంటే మురిసిపోయి అందరికీ చూపించి చూపించి పది సంవ త్సరాలు ఆ జాకెటుబట్ట, అపురూప వరంలా దాచుకునే తల్లి అక్కావదినలు. చిన్న చిన్న బొమ్మలు, జోళ్ళు, రిబన్లు కోసం ఎదురుచూసే చిన్న చిన్న పిల్లలు బాబాయి, మామయ్య రాకకోసం వెయ్యి కళ్ళతో స్వాగతం చెప్తారు. ఈ మహా పట్నంలో తన జీతం ఏమాత్రం సంసా రానికి సరిపోతుంది? ఏదో పదిమందితో కలసి "మెస్"లో తింటూ గడుపుతున్నాడు గనుక. నెలకి నూరు నూటయాభయ్ సర దాలకు షికార్లకి ఖర్చు పెట్టుతున్నాడు. 'లత'ని పెళ్ళిచేసుకొని ఆమెతో సంసారం నిర్వహించగల స్తోమత తనకుందా?

"ఏమిటి ఆలోచనలో పడ్డావ్! పెళ్ళ యిన ఆరునెలలకే తండ్రి అవ్వాలంటే సంకోచం కలుగుతోందా?" రెట్టించింది లత.

"అదికాదు, లతా, నాకు కొంచెం "టైం" కావాలి పెళ్ళి అంటే మాటలా?" నంగి నంగిగా అన్నాడు ఫక్కుమని నవ్వింది లత.

"మైడియల్ యంగ్ మాన్! పెళ్ళి అంటే అల్లా బిగిసిపోతున్నావ్! ప్రేమ ప్రేమ అంటూ అంతలా ఎందుకు ఎగి రావు? ప్రేమించానంటే నిజంకాబోయు అనుకున్నాను. బంగారు పళ్ళెరమయినా గోడ చేరుపులేకుంటే బోర్లగిల పడక తప్పదు. అనుకున్నాను. అందుకే నీతో చనువు పెంచుకున్నాను "

"మీ ఆడాళ్ళంతా ఇంతే! ఆలోచనా పాలోచనా వుండదు తలుచుకున్నంతలో

తాత పెళ్ళికావాలంటే ఎలాగు?"

"అయితే తాతవయితేకాని పెళ్ళి కొడుకువు కాలేవన్నమాట! వెల్ సెడ్! అప్పుడే చేసుకుందువుగాని! ముందు నేను నా బిడ్డకో తండ్రిని వెతుక్కోవాలి." అంది లత వెటకారంగా.

"ఏం మాటలు లతా! మా ఇంట్లో వాళ్ళకి చెప్పద్దూ! వాళ్ళని బ్రతిమాలి నచ్చ చెప్పి ముహూర్తం పెట్టించేటప్పటికి ఒకటి రెండు నెలలు గడుస్తాయి అప్ప టికి నీ పరిస్థితి చాలా ఆక్వర్డ్‌గా వుం టుంది నలుగురులో మనిద్దరం అవమా నాలపాలు కావటం తప్ప, సంతోషం ఏ ముంటుంది? ఈసారి ఇంకోమార్గం ఏదయినా చూడు నేను నిన్ను మోసం చేయను మా వాళ్ళకు అన్ని చెప్పుకుని మన పెళ్ళికి అవకాశం కల్పిస్తాను కాని 'టైం' కావాలి. "టైం" పట్టితీరుతుంది. నువ్వు ఆలోచించు."

"నేను ఆలోచించను. ఆలోచించా ల్సిన అవసరంకానీ, నన్ను మోసం చేయకు అంటూ నిన్ను ప్రాధేయపడా ల్సినంత అగత్యంగానీ నాకు లేదు. నేను ఈ తరం అమ్మాయిని నేను వృత్తి విద్య చదువుకుంటున్నాను ఒకటి రెండు నెలలలో నా చదువు పూర్తి అవుతుంది. నన్ను నేను పోషించుకోగలను."

"ఎందుకంత ఆవేశపడతావ్' లతా నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను అంటు న్నానా!"

"ఆవేశంకాదు నిర్ణయం చెబు తున్నాను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎబార్షన్ చేయించుకోను. నా పిల్లను నేను పెంచు కోగలను. ఆనందం. సుఖం ఇద్దరం అనుభవించాము. బాధ్యత విషయం వచ్చే సరికి మగవాళ్ళు పిరికిపందలు. అని మరో సారి నీ ద్వారా రుజువు అయ్యింది నీ లాంటి పిరికిపందతో జీవితాంతం ముడి పడి వుండటానికి గతీ మతీలేని పిల్లను కాను. మైండిట్!" అంటూ విసవిస నడిచి వెళ్ళిపోయింది లత. బీచ్ ఒడ్డున వంటరిగా మిగిలిపోయేడు నరసింహశాస్త్రి. "ఎందుకంత కోపం లతకు! తను చెప్పిన విషయం విని ఆహా! నా జన్మ ధన్య మయింది అని మురిసిపోలేదనా? బాధ్య తలు అంటే బెదిరిపోయే పిరికిపందనుట! మహా వీరనారి బయలుదేరింది. మెళ్ళో తాళిలేకుండా పుట్టిలా కడుపు పెంచుకుని కాలేజికి వెళ్ళితే తెలుస్తుంది, ఆమె ప్రతాపం! కాళ్ళావేళ్ళా పడాల్సిందిపోయి తెగ పైరైపోతుంది అదే మరొ కరయితే ఎంత బాధపడుదురు? ఎంత బెంగపెట్టుకుందురు? ఈ తరం అమ్మా యిట! ఈ తరం అమ్మాయి చదువు కుందిట! తనుకన్న పిల్లను తను పోషిం చుకుంటుందిట! పోషించుకోమను. ఎవరు వద్దన్నారు? ఇదీ ఒక మేలుకొరకే అని లతకు కోపం రావటం తనకు మంచిదే అయ్యింది. హాయిగా తమ వూరు వెళ్ళి అయిదువేలు కట్నంతో ఆడబిడ్డ లాంఛ నాలతో తమవూరు కరణంగారి మేన కోడల్ని పెళ్లి చేసుకోవచ్చును. ప్రేమ ప్రేమంటూ ఈవిడని పెళ్లిచేసుకుంటే మర్నాటినించీ తన గొంతెమ్మకోరికల్ని తీర్చలేక చద్దును " తేలిగ్గా గాలి పీల్చు కున్నాడు నరసింహశాస్త్రి. "లత" తను

నేను యింట్లో అడుగు పెట్టగానే వాళ్ళ నాన్నగారు వాళ్ళమ్మని కేకేసారు ఏదో పనిలో ఉందేమో ఆవిడ కొద్దిగా చిరాకుతోనే బయటికి వచ్చింది ముఖం అలసటగా ఉంది. పనివల్ల నుదురంతా చెమట పట్టి కుంకుమ తడిచి నుదరంతా పాకిపోయింది.

"సరోజిని వాళ్ళ ఆఫీసులో కొత్తగా జాయినయిన అమ్మాయే" అని ఆవిడకి మళ్ళా గుర్తు చేసేరు

"అవునవును, ఓసారి వచ్చావు కదమ్మా రా! అమ్మాయి అప్పుడే పీటల మీద కూర్చుంది. పందిట్లోకి రామ్మా" అంటూ తిన్నగా పందిట్లోకి తీసుకుపోయి కూర్చోబెట్టింది ఓ నిమిషం నా పక్కనే చతికిలపడి మళ్ళా ఏదో పనివుందని పట్టు చీర పరపర లాడిస్తూ లోపలికి వెళ్ళి పోయింది

రోజూ ఆఫీసులో అందర్నీ హడల గొట్టించేలా దడ దడా వాగే సరోజిని బుద్ధి మంతురాల్లా తలవంచు కూర్చో వటం చూస్తే నవ్వొచ్చింది ఓసారి కళ్ళెత్తిచూసి తను కనిపించగానే కళ్ళ తోనే పలకరించి చిన్న చిరునవ్వు విసి రింది ఎవరో టిఫిను తీసుకొచ్చిపెట్టారు. కానీ అంతమందిలో తినబుద్ధికాక అలానే ఉంచేసాను.

మా కాలీగే మరోకామెవుంది, కానీ ఆవిడ వాళ్ళ తమ్ముడి పెళ్ళికి బెజవాడ వెళ్ళిపోయింది, అందుకే మరీ ఒంటరి దాన్ని అయిపోయాను. మౌనంగా ఆ హడావుడి అంతా చూస్తూ కూర్చున్నాను.

కలవారింటి ఆడపడుచులు అప్పుడు తప్పితే సమయం దొరకదని అరగంట అరగంటకీ చీరలు మారుస్తూ, నగలు మారుస్తూ ఫేషన్ పెరేడుగా మార్చేశారు పెళ్ళి పందిరంతా. కొత్తగా యవ్వనంలో అడుగు పెట్టిన కన్నెపిల్లలు అడ్డు చెప్పే వాళ్ళు లేకపోవటాన లేడి పిల్లల్లా తుళ్ళి తుళ్ళి పడుతున్నారు. వాళ్ళని ఆకర్షించు కోవటానికి అబ్బాయిలు ఏదో సాకుతో వాళ్ళతో మాటలు కలుపుతున్నారు ఒకరి మీద ఒకరు జోకులు విసురుకొని పగలబడి నవ్వుతున్నారేమో కళ్ళల్లో నీళ్ళుకూడా వచ్చేస్తున్నాయి కొంతమందికి. వాళ్ళ మాటలు, కేకలలో కలసిపోయి వినిపిస్తు న్నాయి పురోహితుడు గుక్క తిప్పుకో కుండా వల్లిస్తున్న మంత్రాలు. ఆ కోలా హలంలో అతను ఉచ్చరిస్తున్నవి ఏం మంత్రాలో బహుశా ఎవరికీ అర్థంకావటం లేదేమో.

కొంతసేపు ఆ హడావుడి సరదాగానే అనిపించింది నాకు కూడా-కొంతసేపటికి విసుగెత్తింది. ఒంటరిగావెళ్ళి సినీమా చూస్తున్నట్లు అనిపించింది. అంతమంది మధ్యలో కూర్చున్నా అడవిలో ఒంటరిగా ఉన్నట్లనిపించింది. ఎవరివన్నా తెలిసిన ముఖాలు కనిపిస్తాయేమోనని పందిరంతా కలయజూశాను. నా కళ్ళు ఆగిపోయాయి.

అదనుకోసం చూస్తున్నట్లు చటుక్కున నాచూపుల్ని అంది పుచ్చుకొని, దానికి చిరునవ్వు పూలుగుచ్చి నా మీదకే విసి రాయి రెండు ఆకర్షణీయమైన కళ్ళు. అప్రయత్నంగానే నేనూ నవ్వాను. అంద మైన ఆ పెద్ద సోగ కళ్లు చేపల్లా మిల మిల్లాడాయి.

ఎవరోచేసిన హాస్యానికి అందరూ ఖ్లిన నవ్వటంతో నా చూపుల్ని తప్పించాను. మళ్ళీ ఓ నిమిషం తర్వాత సూదంటురాయిలా నా చూపులను అటు వైపు లాక్కున్నాయి ఆ కళ్లు. లేత పెదాల్లోంచి పాలపళ్ళు తెల్లగా మెరిసాయి. ఆ కళ్ళలోనూ, ఆ నవ్వులోనూ ఉన్న ఆకర్షణ నన్ను ముగ్ధురాల్ని చేసింది. రమ్మన్నట్లుగా తల ఆడించాను. సంశయిస్తున్నట్లుగా ఓ నిమిషం చుట్టూ చూసి ఆగిపోయింది. మళ్ళా పిలిచాను మరోసారి చుట్టూ చూపి. వీధి వాకిలివైపు చూస్తూ గబగబా అందర్నీ తప్పించుకొని వస్తుంటే నా చెయ్యి అందించి నా ముందున్న వాళ్ళని దాటించాను. ప్రక్కన కూర్చో బెట్టుకున్నాను.

"నీ పేరేమిటి పాపా?"

నా ప్రశ్నకి సమాధానం చెప్పకుండా "నీ వళ్ళో కూర్చోనా" అంది.

"ఒళ్ళో కూర్చుంటేనే గానీ మాట్లాడవా?" అని నవ్వుకొని వళ్ళో కూర్చో బెట్టుకున్నాను, వెంటనే ఆ పాప ముఖం వెలిగి పోయింది.

అంతలోనే నా ప్రక్కనున్న ప్లేటు చూపింది "నేను తిననా" అన్నట్లుగా నా ముఖంలోకి చూపింది. "తిను" అని ప్లేటు తీసి అందిచ్చాను. తాను తింటుంటే ఆ పాపనే చూస్తూ ఆలోచనలో పడిపోయాను పాపకి సంబంధించిన వాళ్ళెవ్వరో కానీ ఆ పాపంటే వాళ్ళకి అశ్రద్ధలా వుంది. లేకపోతే పెళ్ళి పనుల్లోపడి ఆ పాపని పట్టించుకో లేదో. జుత్తు ఒత్తుగా నల్లగావుంది, కానీ చాలారోజులై జుట్టు దువ్వనట్లుగా అట్టలు కట్టివుంది. గౌను కూడా పాత బడినదే వేసుకుంది. ముదురు నీలిరంగు కావటంవలన గౌను మురికిగా కనిపించటం లేదు. తెల్లని మోములో కాటుక లేకపోయినా నల్లటి పెద్ద కళ్ళు తళ తళ లాడుతున్నాయి. బహుశా ఆ పాపకి నాలుగైదేళ్లు వుండొచ్చు. చిట్టి చేతులతో తింటూ ముద్దొచ్చేలా వుంది

తింటూ మధ్యలో తలెత్తిచూపి తననే చూస్తున్న నన్నుచూపి నవ్వింది. అప్పుడు జ్ఞాపకం వచ్చినట్లుగా తన నోట్లో పెట్టుకోబోతున్న లడ్డూముక్కని "నువ్వుకూడా తినమ్మా" అని నా నోట్లో పెట్టేసింది.

అనుకోకుండా జరిగిన సంఘటనకు ఉక్కిరి బిక్కిరైపోయాను. ఆ వుక్కిరి బిక్కిరిలోనే నోటిలోని లడ్డూముక్క మింగేయటంతో పొలమారిపోయింది ఐదు నిమిషాలకి సర్దుకొని ఆ పాపవైపు చూసేను బిక్క ముఖం వేసుకొని బెదురుగా చూస్తోంది. మళ్ళా దగ్గరకు తీసుకున్నాను "కొడతావా" అంది. కంఠంలో భయం ధ్వనించింది.

మళ్లా మనసు ఉక్కిరి బిక్కిరైంది

ఈపాటికి పెళ్ళైవుంటే ఇలా తీయగా పిలిచే పాపలు నాకూ ఉండేవారేమో. కట్న పిశాచి కోరలు చాస్తున్నకాలంలో ఉద్యోగం చేస్తున్న కన్నె పిల్లలంటే చులకనగా చూసే సమాజంలో నాలాంటి వృద్ధ కన్యల ఆశలు తీరటం కష్టం

"అమ్మా'" అని ఎంత తీయగా పిలిచింది మనసులో తీయని అనుభూతి కదిలింది.

అప్రయత్నంగానే నాచేతిలోని చిట్టి

—లో



ఎందుకు? ఎ.కృష్ణ

సుశీలకా పేరు వాళ్ళ మేనత్త పెట్టింది.

పుట్టినపుడు తెల్లగా, బొద్దుగా సిరి మల్లెపూల చెండులా వుందని ముచ్చట పడి "అన్నాయ్! ఎప్పటికైనా యిది నా కోడలేరా" అని ఒక స్టేటుమెంటులాంటి దిచ్చి ఏరి కోరి ఆ పిల్లకి 'సుశీల'ని నామ కరణం చేసింది.

సుశీలకు పదిహేనేళ్ళు వచ్చేవరకు యింటా బయటా ఆ పిల్ల గోపాలం పెళ్ళామని చాలా గాఢంగా అభిప్రాయ పడ్డారు. కానీ గోపాలం ఎవరూ వూహించ లేనంత ప్రయోజకుడైపోయి, స్కూలు ఫైనలు పాసై, సెకండరీగ్రేడు టీచర్ ట్రైనింగు కూడా పూర్తిచేసి, వున్న వూళ్ళోనే టీచరుగా స్థిరపడ్డాక సుశీల మేనత్త, ఆవిడ మొగుడుకూడా "సుశీలని కోడలుగా చేసుకోవటమా!" అని సందిగ్ధ పడ్డారు.

చిన్నప్పటి నుండీ అనుకున్న సంబంధం. కట్నమడిగితే బావుంటుందా అని తనలో తనే చాలా మధనపడింది సుశీల మేనత్త. బయట సంబంధాలు చేసు

కుంటే ఐదారువేల కట్నం వస్తున్నపుడు, అవి వదులుకుని బుద్ధి తక్కువగా నోరు జారి అన్న మాటలకు అంత విలువ ఎందుకివ్వాలో ఆవిడ మొగుడికి బుర్ర బద్దలు కొట్టుకున్నా అర్థం కాలేదు "మన కేమన్నా యియ్యాలా! పెట్టాలా? తన మేనల్లుడు. తనిచ్చుకుంటాడు. ఇయ్యమని నేను యేరే అడగాలేంది?" అని కూడా అన్నాడు చాలా లౌక్యంగా వూరివాళ్ళతో.

కానీ మరో రెండేళ్ళకి సుశీల తండ్రి- ఆయన పేరు నరసయ్య పరిస్థితి తారు మారై పొలమంతా పూర్తిగా అమ్మేసు కుని, కరణంగారి పొలం కౌలుకు తీసు కుని గుట్టుగా సంసారం లాక్కురావడం ప్రారంభించడంతో బయటవాళ్ళ సంగ తేమోగానీ సుశీల మేనత్త ఆవిడ మొగుడు యిహ పెళ్ళికి సంబంధించిన మాటలు మాటాడ్డం మానేశారు ఎవరైనా "కొడుక్కి పెళ్ళెప్పుడు చేస్తావు కాంతమ్మా?" అంటే ఆవిడ గుంభనగా నవ్వి "చిన్న వెధవ! వాడి కిప్పుడు పెళ్ళేవిటమ్మా! ఈ రోజుల్లో ఆడ ముండలుకూడా పాతికేళ్ళు వస్తేనేగానీ పెళ్ళిపీట ఎక్కటం లేదు" అనేది.

ఆవిడ వుద్దేశం గ్రహించాక వూరి వాళ్ళందరూ నరసయ్య కూతురికి ఎలా పెళ్ళి చేస్తాడా?అని పరమ కుతూహలపడి అతను అడుగు బయటకు పెడితే చాలు "ఏం నరసయ్యా! పిల్లదానికి పెళ్ళెపుడు చేస్తావ్?" అనడిగేవాళ్ళు, ఆ భారమేదో తమ భుజస్కంధాలమీద వున్నట్టు. సరిగ్గా అలాంటి విషమ పరిస్థితిలో కర ణానికి దొరికిపోయాడు నరసయ్య. రెండేళ్ళ క్రితం భార్య వ్యాధి నయం చేయించుకునేందుకు పుచ్చుకున్న మూడు వేలూ ఉన్నపళానా కక్కుతావా? ఛస్తావా? లేదా నీ కూతుర్ని నా కొడుక్కిస్తావా అని పీకలమీద కూర్చున్నాడు కరణం.

కరణం వయసులో ఉన్నపుడు పట్నంలోని ప్రతి సందులోనూ అందాన్ని కొనుక్కున్నందుకు ఫలితంగా పుట్టాడు వెంకటేశం. వాడు వెర్రిబాగులవాడు అని తండ్రీ, అమాయకుడమ్మా అని తల్లి, "పిచ్చివాడు" అని వూళ్ళోవాళ్ళుఅంటారు. పెళ్ళిచేస్తే కొడుకు పిచ్చి తగ్గుతుందేమో అని కరణం ఆశ. ఈ ప్రయోగాలకి పరికరంగా ఆయన సుశీలను వాడదలచు కున్నాడు, బుద్ధివున్న వాడెవడూ తన పుత్రరత్నానికి పిల్లనివ్వడు గనుక, నర సయ్య సమయానికి తనచేతిలో చిక్కాడు గనుక

ఆ విషయం వినగానే సుశీల తల్లి భోరున ఏడవలేదు. తండ్రి కరణం బుర్ర బద్దలు కొడతానని ఆవేశపడిపోలేదు. కరణంలాంటి గొప్పింటి సంబంధంచేస్తే ఆడపడుచుని ఎంత చులకనగా చూడ వచ్చో తలచుకొని మురిసిపోయింది తల్లి. ఈ పెళ్ళిచేస్తే పిల్లకి కూడుకి, గుడ్డకీ, నగలకీ లోటుండదు. తనకీ వడ్డీలు కట్టే బాధా, అప్పుతీర్చే బాధా వుండదు ముఖ్యంగా పెళ్ళెప్పుడు చేస్తావని వేధించే పెద్దమనుషుల బాధ వుండదు అయినా కుర్రవాడు, ముసలివాడా, ముతకవాడా! కాస్త వెర్రిబాగులవాడు. అంతేగా" అను కున్నాడు తండ్రి తన నోటితో తను పిచ్చి వాడు అని ఎన్నోసార్లు హేళన చేసిన

కుర్రవాడిని తలచుకుని.

సుశీల మాత్రం చాలా బాధపడింది అయితే ఏడుస్తూ కూర్చోలేదామె కొద్దిగా ధైర్యాన్ని ప్రదర్శించింది గోపాలందగ్గర కెళ్ళి "మనిద్దరం ఎక్కడికైనా వెళ్ళి పోదాం బావా!" అంది. జీవితాన్ని కథల్లో చదివీ, తెలుగు సినిమాల్లో చూసీ అయితే గోపాలం ప్రపంచం తెలిసినవాడు. తమ పెళ్ళివల్ల తనకూ, తన కుటుంబానికీ, ఆమెకూ, ఆమె కుటుంబానికి వచ్చే కష్ట నిష్ఠూరాలు వివరించి, "నువ్వు దయ చూడాలేగానీ నే నెప్పుడూ నీవాడినే. పవిత్ర ప్రేమకి పెళ్ళి ససేమిరా అవసరం లేదు అసలు పెళ్ళి పవిత్ర ప్రేమను నిలువునా ఖూనీ చేస్తుంది కూడాను. అయినా ఆ వెర్రివాడితో నువ్వేం సుఖ పడతావో నాకు తెలీదా" అన్నాడు భుజం మీద చేయివేస్తూ. సుశీల విదిలించుకు వచ్చేసింది.

సుశీలకి వెంకటేశంతో పెళ్ళయ్యాక తెలిసింది అతను ఓ మాదిరి వెర్రివాడు కాదని, ఎల్లప్పుడూ ఇనుప గొలుసులతో మంచానికి కట్టి పడెయ్యవలసినంత పిచ్చి వాడని కరణం ప్రతి మధ్యాహ్నమూ ఆమెకు భగవద్గీత చదివి వినిపించేవాడు. ఆయన భార్య సుశీలకి పతివ్రతల కథలు, చన్నీళ్ళ స్నానంవల్ల కలిగే ఉపయోగాలు, ఆత్మనిగ్రహం గురించీ గంటల తరబడీ బోధించేది.

అయినా పెళ్ళయిన ఆరు నెలలకి సుశీల పక్కింటి శ్రీధరంతో లేచి పోయింది.

రాత్రి ముడుచుకుని వున్న మొగ్గలు తెల్లవారగానే విచ్చుకుని పూలవుతాయంటే ఎవరూ ఆశ్చర్యపడరు!

తేనెవున్న పూలమీద తుమ్మెదలు వాలతాయన్నా ఎవరూ ఆశ్చర్యపడరు!!

గేదెలు పాలిస్తాయన్నా, కుక్క మొరుగుతుందన్నా, క్రొత్త చెప్పులు కరుస్తాయన్నా, అగ్గిపుల్ల మండుతుం దన్నా, పాలు పొంగుతాయన్నా ఒక్కరూ ఆశ్చర్యపడరు!!!

అంతెందుకూ? ఇప్పటికీ కరణం అర్ధ రాత్రి మంగి దగ్గరకు వెళ్తాడని తెలిసీ ఆశ్చర్యపోరు ఆ వూరివాళ్ళు. ఆయన రసికతకి ముసిముసిగా నవ్వు కుంటారు.

కానీ ఇరవై ఏళ్ళు నిండని సుశీల తండ్రి బాధ్యతారాహిత్యానికి, తల్లి అతి శయానికి, కరణం గొప్పకీ, క్రూరత్వా నికీ బలై, వెర్రివాడికి ఇల్లాలై, ఆ బ్రతు కుని భరించలేక శ్రీధరంతో వెళ్ళిపోతే మాత్రం పరమ ఆశ్చర్యపడ్డారు. "ఎంత నీలుగుడు దీనికి, ఇంత సంపదను కాల దన్నుకుపోతుందా?ఆ ముచ్చటెన్నాళ్ళులే" అని ఈసడించుకున్నారు. "అసలు ఇదేం మాయరోగం దానికి? హాయిగా కరణం గారి నీడన పడివుండక ఏం చూసుకు ఆ శ్రీధరంగాడితో లేచిపోయింది" అని పదే పదే ఆశ్చర్యపోయారు.

మీరు చెప్పండి మాష్టారూ!

ఇందులో వాళ్ళని అంతగా ఆశ్చర్య పరిచిన దేమిటి?

ఇరవై ఏళ్ళ వ్యక్తికి స్వభావసిద్ధమైన కోరిక వుండటమా? లేక చన్నీళ్ళ స్నానాలు, భగవద్గీతా పారాయణాలు ఆ కోరికను చంపలేక పోవడమా? □

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్

ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు

1977_78 విద్యా సంవత్సరమునకు, దిగువ తెలియపరచబడిన కరస్పాండెన్స్ కోర్సులలో ప్రవేశమునకు భారతదేశములోగల, అర్హులైన అభ్యర్థులనుంచీ దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది 20_7_1977. దరఖాస్తు ఫారాలు 1_6_77 నుంచీ ఇవ్వబడుతాయి.

కోర్సు 2 సంవత్సరముల పి.యు.సి (బోధనాభాష ఇంగ్లీషు లేక తెలుగు)

సబ్జెక్టులు. 1. హిస్టరీ మరియు సివిక్స్ & ఎలిమెంట్స్ ఆఫ్ ఇండియన్ ఎడ్మినిస్ట్రేషన్

2. ఎకనమిక్స్ మరియు సివిక్స్

3. ఎకనమిక్స్, అకౌంట్స్ మరియు కమ్మర్షియల్ నాలెడ్జ్

4. హిస్టరీ మరియు ఎకనమిక్స్ మెయిన్ యాన్సిలరీస్

కోర్సు మూడు సంవత్సరముల బి.ఏ (బోధనాభాష: ఇంగ్లీషు మాత్రమే)

సబ్జెక్టులు: 1. ఎకనమిక్స్__హిస్టరీ మరియు పాలిటిక్స్

2. హిస్టరీ__ఎకనమిక్స్ మరియు పాలిటిక్స్

3. పాలిటిక్స్__హిస్టరీ మరియు ఎకనమిక్స్

4. పాలిటిక్స్__పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ మరియు హిస్టరీ

5. పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్__పాలిటిక్స్ మరియు హిస్టరీ

మూడు సంవత్సరముల బి.కాం (బోధనాభాష ఇంగ్లీషు మాత్రమే)

స్పెషలైజేషన్స్ : కాస్టింగ్ లేక సెక్రటేరియల్ ప్రాక్టీస్

యూనివర్శిటీ రెగ్యులర్ విద్యార్థులకు మాదిరిగానే సిలబస్, పాఠ్యాంశాలు, పరీక్షలు ఈ స్కూలు నిర్వహిస్తుంది. రెగ్యులర్ విద్యార్థులకువలెనే యూనివర్శిటీ ఈ కోర్సు విద్యార్థులకు డిగ్రీ లిస్తుంది. వయో పరిమితిలేదు.

అభిలాషగల అభ్యర్థులు ప్రాస్పెక్టస్, సిలబస్ మరియు ఎక్సంప్షన్‌నూ, ప్రవేశానికీ దరఖాస్తు ఫారములకు రు. 5 (అయిదు రూపాయలు మాత్రం) మనియార్డరు ద్వారానే పంపి ఈ క్రింది సంతకందారుకు రాసి తెప్పించుకొనవచ్చును. వేర్వేరు కోర్సులకు వేర్వేరు సిలబస్‌లు వున్నందున మనియార్డరు కూపనులో ఏ కోర్సుకు సంబంధించిన దరఖాస్తు ఫారము మరియు సిలబస్ కావాలో స్పష్టంగా రాయాలి. నగదు, చలానులు, చెక్కులు, డ్రాఫ్టులు అంగీకరించబడవు.

సరిపడు పోస్టల్ స్టాంపులతో కూడిన స్వంత చిరునామాగల కవరులేని విచారణలు పరిశీలించబడవు.

15_7_1977 తేదీ తర్వాత ప్రాస్పెక్టస్ మొదలగు వాటికొరకు పంపే మనియార్డరులు తిరస్కరింపబడును.

వాల్తేరు
2-6_1977

ప్రొఫెసర్: కె. వి. శివయ్య
డైరక్టర్

చిత్రం

నిరంజనాన్ని చిరకాలంగా పీడిస్తోన్న కోరిక ఈనాటికి తీరింది. తన ప్రతి బింబాన్ని చిత్రంలో చూసుకోవాలని అతని తహతహ అయితే ఫోటో తీయించు కోవడం నిరంజనాని కిష్టంలేని పని. మంచి చిత్రకారుడిచేత తైలవర్ణ చిత్రం గీయించుకోవాలనుకొన్నాడు ఫలితంగా క్రితంరోజు ఒక స్నేహితుడు పరిచయం చేసిన ప్రఖ్యాత చిత్రకారుడి దగ్గర దాదాపు ఒకపూట కూర్చుని అతను తిరగమన్న ట్లా తిరిగి చిత్రం గీయించుకొన్నాడు. రఫ్‌గా గీసిన ఆ చిత్రానికి కొన్ని మెరుగులు దిద్ది ఈరోజు సాయంకాలానికి ఇస్తానని చెప్పాడు చిత్రకారుడు.

అతని ఇంటికి చేరుకుని తలుపుతట్టాడు నిరంజనం తలుపు తెరుచుకొంది. 'రండి మీ చిత్రం చాల బాగవచ్చింది. నా ఈ చేత్తో మంత్రిగారి చిత్రంగీశాను. ప్రఖ్యాత నటి తార చిత్రం వేశాను. తాజ్‌మహల్ గీశాను. తిరుపతి దేవుడి చిత్రం గీశాను' చెబుతూనే కవరులోంచి జాగ్రత్తగా చిత్రంతీసి నిరంజనం చేతికిచ్చాడు చిత్రకారుడు.

ఆశ్చర్యపోయాడు నిరంజనం. క్షణం పాటు అతని దవడ క్రిందికి జారింది.

"ఇది నాదేనా?" చివరికెలాగో నోరు పెగుల్చుకోగలిగాడు నిరంజనం.

"అవును. ముక్కు కొద్దిగా కొనగా దిద్దాను."

"ఈ కళ్ళు, కాళ్ళు, ఈ పాదాలు. పొట్టా ఇవన్నీ నావేనా? అసలీ చిత్రం నాదేనా అంట?" నిరంజనానికి చిర్రెత్తు కొచ్చింది. ఏడుపు వచ్చినంత పనైంది.

"అవునండీ ముమ్మాటికీ మీదే. పాదాలు అందంగావేసి చెప్పులు గీశాను. కళ్ళు అరిదంగా కనబడేలా దిద్దాను. పొట్ట ఎత్తుగా లేకుండా సరిపడవేసి చొక్కాకి గుండీలు తగిలించాను. చూడండి, ఎంత బాగా కుదిరిందో" చిత్రాన్ని మరో యాంగిల్‌లో పెట్టి చూపిస్తున్నాడతను.

"చూడు" నిరంజనం అతని భుజం తడుతూ అన్నాడు.

"నేను ఇక్కడికొచ్చింది నా చిత్రం-అక్షరాలా నా చిత్రం గీయించుకోవాలని, అది ఎంత అసహ్యంగా ఉన్నా సరే, మా అమ్మ నాకిచ్చిన రూపాన్ని చిత్రంలో చూసుకుందామని. నేను చచ్చిపోతే నా భార్యాపిల్లలకి, నా స్నేహితులకి నన్ను గుర్తుంచుకునేలా చేయడానికి నా చిత్రం గీయమన్నాను. అంతేగాని ముక్కు కొనగాదిద్ది, కళ్ళు అందంగా గీసి, పొట్ట కనబడకుండాచేసి చివరికి పాదాలు సైతం అందంగా చిత్రించి చక్కని చిత్రం నా కందిస్తావని కాదు. జీవంలేని చిత్రాన్నయితే మార్చగలిగావుగాని ప్రాణమున్న నన్ను మార్చలేవు కదా? సరే, ఎంతో కష్టపడి ఇవన్నీ చేశావు గనక ఈ చిత్రాన్ని నువ్వే ఉంచుకో. దీనిద్వారా నీ చిత్రకళా నైపుణ్యాన్ని ప్రదర్శించుకో. జనం బహుమతులూ, మెడల్సూ ఇచ్చి సన్మానిస్తారు. నా దృష్టిలో మాత్రం నా చిత్రంగా దానికి వీసమెత్తు విలువలేదు."

ఒక్క అంగలో బయటకొచ్చాడు నిరంజనం.

—దమయంతి.

సీరియల్

సప్తస్వరం సంగమం



ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి

40

అక్కడ ఆఫీసు జేరకుండానే మార్గమధ్యంలో ఒక నిర్జన ప్రదేశంలో అటకాయించ బడ్డాడు సత్యమూర్తి.

అయితే అలా అడ్డువచ్చి తననూ, తన కారునూ జబర్దస్తీగా వాళ్ళు ఎక్కడకు ఎందుకు తీసుకు పోతున్నారో తెలియలేదు

ఓ ఇరవై నిముషాల అనంతరం కారు ఓ అడవి ప్రాంతాన్ని జేరుకున్నది.

అక్కడ మరోకారూ, ఎవరో ఇద్దరు విదేశీ పురుషులు కారు పాడై బయల్దేర దీయలేక అవస్థపడ్తున్నారు.

సత్యమూర్తిని కారులోనుండి క్రిందకు పడదోస్తూ "వెళ్ళి ఆ కారు బాగు చెయ్యి, వాళ్ళకు సాయపడు" అంటూ పారిపోయారు అతడిని అంతదాకా బల వంతంగా లాక్కు వచ్చిన మనుషులు.

కొన్ని క్షణాలు సత్యమూర్తికి అంతా అయోమయమైపోయింది.

ఇక్కడ ఆగివున్న కారునూ, దాని బాపతు విదేశీవ్యక్తులనూ, అటు పారి పోతూన్న కారునూ మార్చి మార్చి చూచాడు.

ఆ పోయే కారులో మనుషులలోనున్న స్త్రీ ఎవరబ్బా ఎక్కడో చూచినట్లే వున్నది —— ఆ నవ్వూ, ఆ పొగరూ, ఆ వికటం తనకు చాలా పరిచితం —— 'ఆఁ, ఔను, ఆమె మిసెస్ కైలాసం!'

"హూ ఆర్ యూ?"

విదేశీయులు అతడిని పిస్టల్ చూపుతూ, బెదురు చూపులతోనూ, అధికారంగానూ కూడా అడిగారు

అంతలోనే పోలీసు వాన్‌లు వస్తూన్న శబ్దం. రెండు నిముషాలకే పోలీసులు ఆ పరిసరాలను చుట్టుముట్టివేశారు

విదేశీ వ్యక్తులూ, సత్యమూర్తీ అందరూ పోలీసుల ఆధీనంలోనికి తీసుకో బడ్డారు

"ఏమిటిది? నేనేమి చేశాను?" సత్యమూర్తి అడిగాడు

"ఏమి చేశావో తెలియదూ?" వెటకారంగా అడిగాడు పోలీస్ ఇన్స్పెక్టర్. "ఇలా ఇదివఱలో ఎన్ని విగ్రహాలను అమ్మావ్? ఇవి ఎక్కడ సంపాదించావ్"

అప్పుడు చూచాడు సత్యమూర్తి విదేశీ కారులోనున్న సుందర శిల్పఖండాలను.

"ఇన్స్పెక్టర్‌గారూ నేనొక గౌరవమైన వ్యక్తిని అర్ధరాత్రి ఫోన్ కాల్ వస్తే "

"మిష్టర్! మీరు చెప్పుకొనే మాటలు తర్వాత కోర్టులో వింటారు ప్రస్తుతం నడవండి మాతో."

ఓపెన్ టాప్ జీపులో చుట్టూ పోలీసుల మధ్య బందీఅయివున్న సత్యమూర్తి మనసు పరి పరి విధాలపోతోంది.

'అక్కడ ఇంట్లో పరిస్థితి ఎలావుందో ? అక్కడ కూడా ఎవళ్ళూ ఏమీ వల పన్న లేదు కదా ? తప్పకుండా గడ బిడ ఏదో జరుగుతూనే వుండాలి.' అతడి మనసు పదేపదే ఘోషించసాగింది.

జీపు నిర్మానుష్యమైన రాస్తాపై పరుగిడితున్నది. పోలీసులు కొంచం జోగుతూన్నట్టు కన్పిస్తోంది.

రాస్తాకు ఇరువైపులా పెద్ద పెద్దవృక్షాలు.

అదనుకోసం చూస్తున్న సత్యమూర్తికి దైవసహాయంలాగా కన్పట్టాయి. అతి క్రిందుగా వాలి వున్న ఓ చెట్టు కొమ్మలు.

ఆ కొమ్మలను పట్టుకొని పైకిలేచిపోయాడు సత్యమూర్తి లేని జీప్ ముందుకు సాగిపోయింది

పోలీసులు జీపు ఆపి వెనక్కు వచ్చివెదకే లోగానే సత్యమూర్తి చాలా దూరం పాకిపోయాడు.

వేసారి, రిక్త హస్తాలతో వెనుదిరిగారు. రక్షక భటులు

"ఎక్కడికి పోతాడు ? ఇల్లుజేరివుంటాడు. నడవండి" ఇన్స్పెక్టర్ ఆజ్ఞాపించాడు.

41

సరిగా శంకర్ ఉమా సుందరీ ప్రభృతుల వాహనం గేటుదాటబోతూన్నది

యమకింకరుడిలా ఆయత్తమయ్యాడు అక్కడకు సత్యమూర్తి.

ఈ సన్నివేశాన్ని ఊహించనైనా ఊహించని శంకర్, అతడి అనుచరులూ మొదట గాభరాపడినా వెంటనే తేరుకున్నారు

కారును కదలనీయలేదు గేటు బంధించివేసి ఉడుంపట్టు పట్టిన సత్యమూర్తి.

కానీ అతడు ఒక్కడు

వైరులు ఏడెన మండుగురున్నారు.


ముష్టియుద్ధం ప్రారంభమైంది

ఆడవాళ్ళు ఎటూ పారిపోకుండా కారును ఒకడు కాపలా కాస్తున్నాడు.

కానీ సత్యమూర్తి ఒక్కడూ అలా పోరాడుతూంటే చూడలేని సుందరి, ప్రాణాలకు వెరవకుండా కారు తలుపును ఒక్క తోపుతన్ని బయటకు దుమికింది.

శాయశక్తులా తానూ సత్యమూర్తికి సాయపడాలనే ఆమె సత్సంకల్పమైనప్పటికీ అది ఎదురు తిరిగి శత్రువులకు మేలుజరిగించి.

శంకర్ సత్యమూర్తుల ఘోరపోరాటంలో శంకర్ సత్యం చేతిలో చచ్చే స్థితిలో వున్నాడు.



సరిగా అదే క్షణంలో కారునుండి బయటకు దుమికిన సుందరి, మిసెస్ కైలాసం కుమారుడైన విశ్వం చేతులలో చిక్కుకున్నది.

"జాగ్రత్త సత్యం. శంకర్‌ను విడు, లేదా ఇదుగో నీ ప్రాణాధికం— సుందరి వికార శవరూపాన్ని చూడగలవ్." అంటూ గొంతెత్తి అరిచాడు విశ్వం.

అటు సత్యం నీళ్ళుగారిపోతున్నాడు, ఏమి చేయాలో పాలుపోక, ఇటు ఉమ శంకర్‌ను నానా దుర్భాషలూ ఆడుతోంది. కారులో నిస్సహాయంగా పడివుండి.

మరొకరు పసిబాబును చేతులలో ఎత్తిపట్టి తారస్థాయిన అన్నాడు : "సత్యం! ఇదుగో నీ కొడుకు క్రింద పారేశానంటే ముక్కలు ముక్కలౌతాడు జాగ్రత్త?"

"వాడు నీ కొడుకే శంకర్ ! దౌర్భాగ్యుడా !" సిగ్గు విడనాడి ఎలుగెత్తి అరచింది ఉమ.

వికటంగా నవ్వాడు శంకర్.

"ఈ లెక్కన నాకు ఏడెనమందుగురు కొడుకులుండి వుండాలి. ఎక్కడ వున్నారో, ఎవరు పెంచుతున్నారో నాకే తెలియదు."

"సత్యమూర్తిగారూ" సుందరి అన్నది ధైర్యంగా

"నేను ఛస్తే ఏమీ ఫర్వాలేదు ఆ మృగాన్ని మాత్రం విడువవద్దు నన్ను చావనీయండి."

కొన్ని క్షణాలు భయంకర నిశ్శబ్దం.

అందరూ ప్రాణాలు ఉగ్గబట్టి చూస్తున్నారు.

అంతలో ఎవ్వరూ ఊహించని విధంగా ఎక్కడినుండో రివాల్వర్ ప్రేలింది. అది విశ్వం జబ్బలోనుండి దూసుకుపోయింది.

మరొకటి — అది శంకర్ గుండె ప్రక్కగా దూసుకుపోయింది.

జనం ఖంగారుగా చెల్లాచెదరై పోయారు.

శివరావూ, మీనాక్షి పరుగు పరుగున వచ్చారు. "అమ్మా సుందరీ" అంటూ, సుందరి వారి చేతులలో యిమిడిపోయింది

సత్యం మాత్రం పారిపోతున్న శత్రుమూక వెంటపడ్డాడు.

అంతలో అన్ని వైపులనుండీ పోలీసు ముట్టడి జరిగింది

ఎక్కడివారక్కడే శిలా సదృశ్యలై పోయారు.

మీనాక్షి గడగడ వణుకుతోంది.

నెత్తురు చిమ్ముతూన్న శరీరాలతోనే ఇంకా పారిపోయే ప్రయత్నంలో వున్నారు విశ్వం. శంకర్‌లు.

సత్యమూర్తి ఒక్క ఉదుటున మీనాక్షినిజేరి. శరీరంపై స్పృహే లేనట్లు నిలిచివున్న ఆమె చేతిలోని రివాల్వర్‌ను తాను తీసుకుని పట్టుకు నిలబడ్డాడు.

ఇది శివరావు గమనించాడు.

ఉమా. ఆయా కూడా గమనించారు కాని ప్రాణభయంతో బిగుసుకుపోయిన గూండా మూకలో ఎవరూ చూడలేదు. పోలీసులూ చూడలేదు

"క్షమించండి ఇన్‌స్పెక్టర్‌గారూ!" తనకుతానే పోలీస్ అధికారిని సమీపిస్తూ చేతులు ముందుకు చాచాడు

"ఇప్పుడు అరెస్టు చేయండి నన్ను. ఇంటివద్ద ఉమా సుందరీ ఆడపిల్లలిద్దరే. ఏమి వైపరీత్యం జరుగుతోందోనని నేను మీ నుండి పారిపోయానుకానీ మరో ఉద్దేశ్యం లేదు."

శంకర్. విశ్వంల కొరకు పోలీస్ అంబులెన్స్‌కు కబురు చేయమని కొట్లాటలో వారినందరి చేతులకూ బేడీలు తగిలించమన్నాడు అధికారి.


"ఆగండి," సత్యమూర్తి చేతులకు సంకెళ్ళు తగిలించుతూంటే వారించుతూ ఘోరుమన్నది సుందరి.

"నా ముఖం చూచి నిజం చెప్పండి. సత్యమూర్తిగారూ, ఏమిటిదంతా? రివాల్వర్ మీరు పేల్చలేదు. నాకు తెలుసు!"

"సుందరీ!" గర్జించినట్లే అన్నాడు సత్యమూర్తి. "నీకు మతిపోయిందనుకుంటాను. ఆయా! ఆమెను లోపలికి తీసుకుపో."

"లేదు లేదు" గింజుకుంటూ. నిస్సహాయంగా నుదురు కొట్టుకుంటూ, రోదిస్తూ చెప్పసాగింది సుందరి. "ఈయనకు అసలు రివాల్వర్ అంటే ఏమిటో తెలియదు. ఏ నాడూ అటువంటి వస్తువులు చేతపట్టుకొని ఎరుగరు. అది ప్రేల్చినదానను నేను. అది మా మమ్మీ రివాల్వర్ నా తప్పును ఆయన కప్పిపెట్టటానికి చూస్తున్నారు."

ఈసారి శ్రోతలందరికీ మతిపోయింది.



మీనాక్షిలో చలనం వచ్చిందికానీ, అయోమయంగా అందర్నీ చూడసాగింది.

శివరావు ఏమీ తోచనట్లు నిలబడివున్నవాడల్లా పోలీస్ అధికారిని సమీపిస్తూ, "మిస్టర్! ఒక్కమాట!" అన్నాడు.

"చెప్పండి" గొప్ప బిజినెస్ మాగ్నెట్ అయిన శివరావును అధికారి ఎరుగును.

"ఈ సత్యమూర్తి మా అల్లుడని మీకు తెలుసా?"

"తెలియదు."

"ఇప్పుడు తెలుసుకోండి. ఇతడు నా పెద్ద అల్లుడు. ఇటువంటి హీన పరిస్థితులకూ ఇతడికీ చాలా దూరం చాలా సౌమ్యుడు."

"సారీ! మేము మా కళ్ళతో చూచాం."

"ఏమిటి?"

"ఈయన మన దేశపు అమూల్య శిల్పఖండాలైన రెండు పురాతన దేవతా విగ్రహాలను కొండపల్లి అడవులలో విదేశీయులకు అమ్ముతున్నారు. పట్టుబడి, మా ఆధీనంనుండి పారిపోయి ఈ కొట్లాట జరుపుతున్నారు ఇక్కడ."

"వాట్!" శివరావు నమ్మలేనట్లు అడిగాడు.

"అంతేకాదు. మొన్నరాత్రి మీ ఆఫీస్‌లో తానే చోరీచేసి, ఎవరో చేశారని పుకారు పుట్టించి, ముఖ్యమైన రికార్డును ఒక మార్వాడీకి తనఖాపెట్టి కొన్ని లక్షలు తీసుకున్నారు. అందులో మీ సంతకాన్ని ఫోర్జరీ చేశారు!"

శివరావుకు తల తిరిగిపోతోంది. ఏమీ అనలేక ఏమీ అడగలేక సత్యందెస చూచాడు.

"నన్ను క్షమించండి బాబుగారూ!" నెమ్మది స్వరాన అన్నాడు సత్యం. "పేద వాడిని. డబ్బుకు ప్రలోభపడడంలో ఆశ్చర్యంలేదు."

బేడీలుపడ్డాయి సత్యమూర్తి చేతులకు.

"లేదు డాడీ లేదు. అందరి తప్పులనూ ఆయన తన నెత్తిన రుద్దుకుంట న్నారు" అంటూ సుందరి ఘొల్లుమన్నది తండ్రి పాదాలను చుట్టుకుపోతూ.

"ఆ దొంగతనం అక్కా "

"సుందరీ." అని దిక్కులు పిక్కటిల్లేటట్లు గర్జించాడు సత్యమూర్తి సుందరి మాటలను మధ్యలోనే ఆపివేస్తూ, "మరి ఒక్కమాట మాట్లాడావంటే నామీద ఆన! నాపై గౌరవముంటే మరి మాట్లాడకు, ఇవన్నీ నేనే చేశాను. ఇన్ స్పెక్టర్ గారూ నన్ను తీసుకుపొండి శివరావుగారూ—నన్ను క్షమించండి. శంకర్ కు ప్రాణం నిలి చేట్లు మంచి వైద్యం చేయించి, ఉమతో పెళ్ళి జరిపించండి, పదండి ఇన్ స్పెక్టర్ గారూ."

ఇంతలోనే రంయ్యిన మరో పోలీస్ జీపూ, ఒక కారూ వచ్చి ఆగాయి.

అందలి జవానులు దిగుతూ, ఇన్ స్పెక్టర్ కు సల్యూట్ చేసి. కారులోని వ్యక్తు లను క్రిందికి దింపారు.

వారు మిస్టర్ అండ్ మిసెస్ కైలాసాలు, విదేశీ మనుషులు ఇద్దరూ.

"సార్! పారిపోయిన సత్యమూర్తికోసరం వెదకుతూంటే అడవిలో మరో దారిన వీరి కారు స్పీడ్ గా పోతూంటే పట్టుకున్నాం. ఈ విదేశీయులు తమకు విగ్రహా లను అమ్మినది కైలాసం భార్య అని స్పష్టంగా చెప్తున్నారు! సత్యమూర్తిని వారు ఎరుగరట!"

"వాట్?'' ఈసారి ఇన్ స్పెక్టర్ కు మతిపోయింది

"ఓ! ఇతడు ఇతడే నన్ను లండన్ లో కలపి, ఇక్కడకు రప్పించినది విదేశీయుడు విశ్వాన్ని గుర్తుపట్టి లబో దిబోమంటూ చెప్పాడు "నాకు విగ్రహా లిచ్చి నది ఈమెకూడా" అంటూ మిసెస్ కైలాసాన్ని చూపాడు.

''మరి మీరు అక్కడ ఎందుకు వున్నారు?" సత్యమూర్తిని అడిగాడు ఇన్ స్పెక్టర్.


సత్యమూర్తి వివరాలు చెప్పాడు.

"కానీ మీరు మా అధీనమునుండి పారిపోయారు. ఇక్కడ కొట్లాట జరిపి ఇద్దరు మనుషులను చంప ప్రయత్నించారు. అందుకు మిమ్మల్ని అరెస్ట్ చేయక తప్పదు."

"ఔను. నడవండి."

"కాదు!''

గంభీరంగా వినవచ్చిన ఆ కంఠం దెస అందరూ చూచారు.



అతడు పరబ్రహ్మం.

శివరావు బ్లడ్ ప్రెషర్ రోగి కావటం, ప్రత్యేకంగా తమ కారులోనే తీసు కొచ్చాడు డాక్టర్ని జాగ్రత్తకోసం.

పరబ్రహ్మం నెమ్మదిగా మీనాక్షి దెస నడిచాడు.

"అమ్మా! మీనాక్షమ్మగారూ!"

మీనాక్షి తల వాల్చుకున్నది.

"అభం శుభం ఎరుగని సత్యమూర్తి జీవితాన్ని అలా నాశనం చేయటానికి మీకు మనస్సెలా ఒప్పింది?"

మీనాక్షి శిరస్సు మరింత కృంగిపోయింది.

''ఇప్పటికైనా నిజం చెప్పండి. లేదా అంతా నేను చెప్పవలసి వస్తుంది?"

మీనాక్షి భారంగా విశ్వసించింది!

''మీరే చెప్పండి పరబ్రహ్మంగారూ, నాకు నోరు రావటంలేదు. నిజంగానే నేను చాలా అన్యాయంగా ప్రవర్తించాను."

శివరావు పరబ్రహ్మం క్లుప్తంగా వివరించిందంతా ఆశ్చర్యంతో విన్నాడు. అంతలో అతడి వదనం విషణ్ణంతో గంభీరంగా మారిపోయింది.

''ఛీ, మీనా, నా భార్యవా నువ్వు? ఛీ ఛీ."

"క్షమించండి '' భోరున విలపిస్తూ శివరావు పాదాలను స్పృశించింది, డీఐజీ కుమార్తె హోదానూ కోటీశ్వరిననే అభిమానాన్నీ విడనాడిన మీనాక్షి.

"అంతేకాదు మనం వచ్చేటప్పటికి ఔతూన్న గందరగోళం చూస్తూనే నేను రివాల్వర్ సిద్ధంగా పెట్టుకున్నాను ."

"అమ్మగారూ!'' సత్యం ఆక్రోశించాడు. "మీరు సంఘంలో పేరైనవారు,

నాలాంటి వాళ్ళెలాపోయినా ఫర్వాలేదు. నన్ను పోనీయండి. 'రివాల్వర్ ప్రేల్చినవాడు సత్యమూర్తి' అని చెప్పండి.

"సత్యం!" అటు నడుస్తూ ఆదరంగా ఆర్ద్రంగా అతడి శిరస్సును మూర్కొన్నది మీనాక్షి. "ఇంకా నా పాపాలను ఎక్కువ చేసుకోనా బాబూ? నువ్వు మట్టిలోని మాణిక్యానివనీ, మాపాలిట దైవానివనీ ఇప్పుడైనా గుర్తించాను నా పాపాలు ప్రక్షాళిత మౌతాయి. నన్ను క్షమించు. నిన్ను ''

"ఎంతమాట అమ్మగారూ?"

మరి మాటల కవకాశమీయకనే మీనాక్షి పోలీస్ అధికారితో అన్నది: "నేనే రివాల్వర్ పేల్చాను. అంతేకాదు ఈ మిసెస్ కైలాసం యిలా మనదేశంనుండి ఖరీదైన వస్తువులన్నీ పరదేశస్థుల పరంజేయడం గురించి ఈ మధ్యనే తెలిసింది నాకు. నేనే ఈ విషయం ప్రభుత్వానికి తెలియజేశాను "

పోలీస్ అధికారి అన్నాడు: "మిసెస్ కైలాసం ఓ సంవత్సరం నుండీ ప్రభుత్వం దృష్టిలోనున్నది. ఈమెపై యింకా కొన్ని నేరాలున్నాయి. సినిమాలకు క్రొత్త నటీమణులు కావాలని ప్రకటన యిచ్చి, అది చూచి వచ్చిన అమాయక ఆడ పిల్లలను బ్రాతల్ హౌసెస్‌కు ఒప్పజెప్పడం, కుమారుడు విదేశంనుంచి పంపిన వాచీలూ, బంగారం కస్టమ్స్ కళ్ళు కప్పి తెచ్చి ఇక్కడ డబ్బు చేసుకోవడం "

"అమ్మో అమ్మో!" గుండెలు బాదుకోసాగింది మిసెస్ కైలాసం. "మీనాక్షీ, మీరూ మీరూ అంతా ఒకటై నన్ను ఆడిపోసుకుంటున్నారటే? ఆ విదేశీ సరకులు నువ్వు మాత్రం కొనుక్కోలేదూ నా దగ్గర?"

శివరావు గంభీరంగా అన్నాడు "ఇన్‌స్పెక్టర్‌గారూ, మీరు మీ విధులు కానీయండి. డ్యూటీ ఈజ్ డ్యూటీ!" అంటూ ప్రక్కకు తిరిగి నిలబడ్డాడు, చూడలేనట్లుగా.


"మీనాక్షిగారూ, భయంలేదు. మేమున్నాం. రేపే బెయిలుమీద తీసుకువచ్చేయమా? మరి అధికారులు విధి నిర్వర్తించాలి కదా?" పరబ్రహ్మం మీనాక్షికి ధైర్యం చెప్తూ రోదిస్తూన్న సుందరీ ఉమలను అక్కున జేర్చుకున్నాడు.

42

"శంకర్!" అతడి చేయిని ఆప్యాయంగా తీసుకుంటూ అన్నాడు సత్యమూర్తి. "నీవు బ్రతికావన్న సంతోషంతో నేను పండగ చేసుకోవాలనుకుంటున్నాను. లేకుంటే నాకు జీవితాంతం మనశ్శాంతి వుండేది కాదు."

"నన్నింకా సిగ్గిల జేయకు సత్యం, మనిషి అంటే ఏమిటో మానవత్వపు విలువలేమిటో నాకు తెలియచెప్పావ్. నీ జీవితాన్ని నరకం చేసిన నాకు రక్తమిచ్చి ప్రాణదానం చేశావ్. నీ ఋణం ఎల్లా తీర్చుకోను?"

"నీవు తలచుకుంటే తీర్చగలవ్ శంకర్!"



"చెప్పు సత్యం. నా చర్మం చెప్పులు కుట్టి యిచ్చినా తీరదు. చెప్పు "

"అంత మాటలు వద్దు కానీ—ఉమను ప్రేమగా స్వీకరించు శంకర్. ఆమెకు నీపై పంచప్రాణాలు, ఆ బిడ్డ, నీ బిడ్డ ఆ తల్లీ తనయులు ఆనందం, తద్వారా శివ రావుగారి ఆనందం మినహా నాకేమీ అక్కర్లేదు."

"సత్యం!"

"సత్యం!"

ఆ కంఠం విని ఇరువురూ గుమ్మం దెస ఉలికిపాటుతో చూచారు. ఎప్పటి నుండో అక్కడ నిలబడి వుండి అంతా విన్నట్లుగా వున్నది శివరావు ముఖ కవళిక.

"ఏమిటి మీ సంభాషణ ఆంతర్యం?" కఠినంగా వున్నది ఆయన గొంతు.

"క్షమించండి బాబుగారూ కుటుంబం పరువు కొరకే నేను ఉమను వివాహ మాడానేగాని ఆమెను ఈనాటివరకూ స్వంత సోదరిగా చూచుకున్నాను."

"ఆఁ!?"

"ఔను. అందుకే ఆనాడు మీరెంత పట్టుబట్టినా నేను హైందవ సాంప్ర దాయపు వివాహానికి అంగీకరించలేదు. పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ పసుపు తాడుతో బంధింపబడే మంగళసూత్రంపై నాకు చాలా పవిత్రమైన అభిప్రాయాలూ, గౌరవాలూ వున్నాయి. అందుకే నేను వివాహం ఆనాడు రిజిష్ట్రాఫీస్‌లో చేసు కున్నది."

"నిజం సత్యం నీ మాట చెల్లిస్తాను. నేను చాలా తప్పుగా ప్రవర్తించాను. ఉమను నేను స్వీకరిస్తాను." సత్యం చేయి నొక్కుతూ అన్నాడు శంకర్.

"బాబూ, సత్యం" మీనాక్షి ఆర్ద్రంగా, సిగ్గుగా సంబోధించింది, "నిన్ను ఎంతగానో అవమానాలు పాలుచేసిన నాపై కూడా నీకు కోపం లేకపోగా, నా నేరా లను నెత్తిన వేసుకోవటానికి కూడా సిద్ధపడ్డావ్. ఇంతవరకూ అన్ని కష్టనిష్ఠూరాలకూ ఓర్చి ఇంటి పరువంతా కాపాడుతూ వున్నావ్ "

"అంత పెద్ద మాటలు వద్దండి. ఒకనాటి నా జీవన దాతలు శివరావుగారు."

"ఇన్ని మాటలెందుకు? నేను చెప్తున్నాను వినండి అంతా." పరబ్రహ్మం మధ్యవర్తిగా కలుగజేసుకున్నాడు. సత్యం పవిత్రంగా భావించే పసుపు తాడును సుందరి మెడలో బంధింపజేసి మీవాడిని చేసుకోండి. ఉమాశంకర్‌ల బాబు బాలసాలే సుందరీ సత్యంల వివాహం—రెండు శుభకార్యాలూ ఒకసారే జరగాలి."

"ఔను సత్యం. నన్ను మన్నించు యింతకాలం నీ మనసు గుర్తించక నొప్పించినందుకు" శివరావు సత్యమూర్తిని ఆదరంగా చెంతకు తీసుకున్నాడు. "నామకార్థమే నీవు అల్లుడవు కానీ, నీవు నాకు కన్న కుమారునికన్న మిన్న."

"మీ యిష్టం బాబుగారూ." క్రీగంట సుందరి దెస చూస్తూ మెల్లగా అన్నాడు సత్యం.

"ఈ శుభకార్యాలు మీ అమ్మగారు వచ్చాక జరగాలి," శివరావు అన్నాడు.

""అమ్మ రేపే రావాలి. ఉత్తరం వచ్చింది."

"కానీ " మీనాక్షి ఏదో సందేహించుతోంది.

"ఏమిటి?"

"మరలా ఇప్పుడు ఉమకు శంకర్‌తో వివాహం అంటే అందరూ నవ్వుతారు. లోకుల నోళ్ళలో చులకనై పోతాము."

"తప్పదు. నీవు చేసిన తప్పులకు మరో అమాయక ప్రాణి బలి కాకూడదు. సత్యమూర్తి సత్యం కాదు—మనపాలిట దైవం." స్థిరంగా అన్నాడు.

"లోకులు ఈనాడు నవ్వుతారు రేపు మరచిపోతారు. ఫర్వాలేదు, మీరు మాత్రం మరలా మిసెస్ కైలాసం వంటి వాళ్ళతో స్నేహాలు చేయకండి!" పరబ్రహ్మం నవ్వాడు.

అంతవరకూ మౌనంగా ఓ మూల సిగ్గిలుతూ నిలబడిన ఉమను అప్పటికి చూశాడు శివరావు. ఆమె పదే పదే కనులు తుడుచుకుంటూన్నది.

"ఉమా!"

బెదరిపోయింది ఉమ ఒక్కసారి ఘొల్లుమన్నది

"పిచ్చి పిల్లా. నేను కోపంగా ఉన్నాననుకున్నావా నీమీద?"

"నన్ను క్షమించండి డాడీ. ఈ అనర్థాలన్నీ నావల్ల కలిగాయి." అన్నది తండ్రిని పెనవేసుకుపోతూ.

"పోనీ లేమ్మా. అన్నీ సర్దుకున్నాయి, ఇకనైనా మంచీ చెడూ తెలిసి ప్రవర్తించు "

"సుందరీ నిన్నుకూడా నేను చాలా నొప్పించాను. మనసులో పెట్టుకోకు." చెల్లెలిని అర్థించింది ఉమ.

"ఛ, లేదక్కా, అందరం కలసి వారిని నొప్పించాం ఇన్నాళ్ళుగా, అదే నా బాధ."

"అప్పుడే 'వారు!" హాస్యంగా నవ్వేస్తూ అన్నాడు పరబ్రహ్మం. "చూచావా శివరావు నీ కూతుర్ని! కొంచెంసేపు వాళ్ళని ఒంటరిగా వదిలేయకూడదూ?"

సుందరీ సత్యంలు ఎవరికివారే సిగ్గుపడిపోయారు.

43

"సుందరీ!"

"ఊఁ." మల్లెల పాన్పుపై మత్తుగా పవళించివున్న సుందరి 'ఏమి' టన్నట్లు చూచింది.

"పరిస్థితులు ఇలా తిరగకపోతే—ఏం చేసేదానవు?"

"జన్మాంతం కన్యగానే వుండిపోయేదాన్ని. అయినా ..నాకెందుకో అన్పించేది దైవం మనకు సాయం చేస్తాడనీ, ఎప్పటికైనా మీరు నా వారౌతారనీ."

"దొంగా, అయితే పట్టు విడవకుండా భగవంతుని ప్రార్థిస్తూనే వున్నావన్న మాట?"

"ఔను, సత్యానికీ నీతికీ నిలబడే మీవంటి సత్యమూర్తులకే ఈ ప్రపంచంలో సుఖ సంతోషాలూ శాంతీ కరవైతే ఇక 'సత్యం, శివం, సుందరం' అనే పదాలకు అర్థమెక్కడ? భగవంతుడెక్కడ? అని సవాలు చేశాను."

"అందుకే భగవంతుడు భయపడిపోయాడన్నమాట?"

"భయపడ్డాడో, కరుణించాడో తెలియదు. మూర్తిత్రయ నిలయమైన హృదయంగల ఈ ప్రేమమూర్తిని నాకు ప్రసాదించాడు." మైమఱపులో అవనత నేత్రాలతో అన్నది అతడి హస్తద్వయాన్ని కన్నుల కద్దుకుంటూ.

"సత్యం,శివం సుందరం ..."

మధుర మంజుల గానం వినవస్తోంది ఎక్కడినుండో—

[సమాప్తి]

అంకితం

త్రైమూర్తుల ఏకమూర్తి శ్రీ కళ్యాణచక్రవర్తి
చరణారవిందాలకు

—రచయిత్రి

గమనిక:—ఈ నవలయందలి పాత్రలూ, సంఘటనలూ, పూర్తిగా కల్పితం. జీవించివున్న వారినిగానీ, మరణించిన వారిని గానీ, ఎవ్వరినీ ఉద్దేశించి వ్రాయబడలేదు.

— రచయిత్రి

హార్ట్ పేషెంట్

పి. ఎస్. నారాయణ

సూర్యనారాయణకు లాటరీలో థర్డ్ ప్రయిజ్ వచ్చింది. యాభై వేలు. ఆ విషయం ముందుగా చూచింది పక్కింటి రామ్మూర్తి. రామ్మూర్తి, సూర్యనారాయణ మంచి స్నేహితులు. మొగవాళ్ళకు, ఆడవాళ్ళకు కూడా మంచి స్నేహమున్నది. రోజూ పేపరు యిద్దరూ కలిపి తెప్పించుకుంటారు. ముందు రామ్మూర్తి ఇంట్లో పేపరు పడేస్తే అతడు చదివి సాయంత్రానికి సూర్యనారాయణ ఇంటికి పంపిస్తాడు.

సూర్యనారాయణ రోజూ చెబుతున్న విషయమే అది — తనకు లాటరీలో డబ్బు వస్తుందని—తన జాతకంలో అలా రాసి వుందనీ. అందుకనే కనబడ్డ లాటరీ టిక్కెట్టల్లా కొని పడేస్తుంటాడు. పొద్దున్నే ముందు రామ్మూర్తి పేపరు చూస్తాడు కాబట్టి రామ్మూర్తికి నెంబర్లన్నీ ఇస్తుంటాడు.

సూర్యనారాయణ రోజూ చెప్పేది నిజమే అయి కూర్చున్నది ఆ రోజు పేపర్లో. క్రితంరోజు సూర్యనారాయణ చెప్పిన నెంబరు వస్తయి అనుకుంటున్న రిజల్ట్సులో కనబడింది రామ్మూర్తి తన మిత్రుడికి వచ్చిన సంపదకు సంతోషించాడు

బనీనుమీదే సూర్యనారాయణదగ్గరకు బయల్దేరాడు. బయటకు చేతిలో పేపరు తోనే రాబోతూ భార్య చెవిలోగూడా ఒక మాట వేద్దాం అన్నట్లుగా పిలిచి—అసలు విషయం చెప్పి—"ఆయనతో చెప్పేసి వస్తాను" అన్నాడు.

భార్య గబుక్కున ముందుకు వచ్చింది. "మీకేమైనా పిచ్చా... ఆగండి ముందు....ఆయనకు అసలే గుండె జబ్బని తెలుసుగదా మీకు — చిన్నగా ఆలోచించి చెప్పండి!" అన్నది.

"నిజమే!" అన్నాడు తన పొరపాటుకు తడబడుతూ "ఇప్పుడెలా మరి అయితే!"

భార్యే సలహా యిచ్చింది. "డాక్టరు గారిని పిలవండి ..పక్కింటి వెంకట్రావుగారిని పిలవండి. ..అటు జగన్నాధంగారిని గూడా పిలిచి సలహా అడగండి....తరువాత ఏమైనా అయిందంటే నీకేమైనా బుద్ధుందా లేదా....హార్ట్ పేషెంట్‌కు చెప్పే తీరు అదేనా అని మిమ్మల్ని తిట్టిపోస్తారు!"

"నిజమే!"

రామ్మూర్తి ముందు పక్కింటి జగన్నాధంతో సంప్రదించాడు. ఆపైన వెంకట్రావును కేకేశాడు. ఆ తరువాత బి.ఎ. చదువుతున్న జగన్నాధంకొడుకుకు సైకిలిచ్చి డాక్టరుకు అసలు సంగతి చెప్పి మందులసంచీ తెమ్మనమని ఖబురు పంపించాడు.

డాక్టరుగూడా వచ్చిం తరువాత అంతా కలపి సూర్యనారాయణగారింటికి బయల్దేరారు.

అప్పటికే ఎనిమిదయింది. ఎండాకాలమేమో ఎండగూడా బాగా వచ్చేసింది.

అందరూ రామ్మూర్తి ఇంట్లోనే— ఏమేం చేయాలో—ఎవరెవరు ఏ పోజిషన్లలో

నిలబడాలో గూడా నిర్ణయం చేసు కున్నారు.

ముందు రామ్మూర్తి, వెనగ్గా డాక్టరు, ఆయన వెనగ్గా జగన్నాధం, వెంకట్రావు, సూర్యనారాయణ ఇంట్లో కాలుపెట్టారు

వీళ్ళంతా వెళ్ళేటప్పటికల్లా కాఫీ త్రాగుతూ ఉయ్యాలబల్లమీద కూర్చొని వున్నాడు సూర్యనారాయణ. దూరంగా గడపక్రిందగా భార్య కూర్చొనివున్నది

ఒక్కసారిగా గుంపుగా వస్తున్న అందరినీ చూస్తూనే సూర్యనారాయణ— ఉయ్యాలబల్లమీద ఒక్క ఊగు ఊగి— "రండి రండి ఏదో విశేషం ఉండి ఉండాలి'" అంటూ ఆహ్వానించాడు నవ్వుతూ. "కాఫీ కలపవే!" అంటూ భార్యకు పురమాయించాడు గూడా.

"చూచారు సూర్యనారాయణగారూ! మనం మనుష్యులం వయస్సు వచ్చిన వాళ్ళం సంతోష మొచ్చినా, దుఃఖ మొచ్చినా ఏదో చాలా మామూలు విష యంలా సర్ది చెప్పుకొని తేలిగ్గా తీసు కోవాలి ఏమీ జరగనట్లుగానే!" అన్నాడు రామ్మూర్తి.

అప్పటికే డాక్టరుగారు మందులసంచీ ఉయ్యాల బల్లమీద పెట్టి కన్ను మూసి తెరిచేలోగా తీసేందుకు వీలుగా దానిమీద చేయివేసి నిలబడ్డారు వెనగ్గా వెంకట్రావు వెళ్లాడు కుడివైపు జగన్నాధం నిల్చు న్నాడు.

"ఇంతకీ ఏమైంది?" అన్నాడు సూర్య నారాయణ ఆత్రంగా ముందుకువంగుతూ.

"ఏముంది వడ్లగింజలో బియ్యపు గింజ మా నోళ్ళు తియ్యబరచాలి మీరు కాఫీ త్రాగుదామని మీ ఇంటికి వచ్చేశాం! అంతే!" దీర్ఘం తీశాడు రామ్మూర్తి. "ముందు పంచదార డబ్బా యిటు తెప్పించండి!"

డాక్టరుగారు మూత తెరిచేశాడు కిట్ ది!

జగన్నాధం సూర్యనారాయణనే పట్టు కున్నట్లుగా ఉయ్యాలబల్ల గొలుసు పట్టు కున్నాడు.

"చెప్పండి బాబూ! . నాకు లాటరీ ఏమైనా తగిలిందా నా జాతకరీత్యా ఈ నెల్లో వచ్చి తీరాలి మరి!" అన్నాడు హుషారుగా ఆయన

'ఫరవాలేదు గురుడు లైనుకో పడు తున్నాడు!' అనుకుంటూ రామ్మూర్తి ఒక అడుగు ముందుకు వేశాడు ఆయన్ను పడిపోనివ్వగూడదు అన్నట్లుగా ఆయన భుజంమీద చేతులు వేశాడు.

వెనకాల వున్న యిద్దరూ గూడా ముందుకు వంగారు.

రామ్మూర్తి నోరు తెరిచి, "అనవస రంగా ఎక్సయిట్ అవబోకండి సూర్య నారాయణగారూ! మీకు లాటరీలో థర్డ్ ప్రయిజు యాభై వేలు వచ్చింది హార్టీ కంగ్రాట్స్! " అన్నాడు.

సూర్యనారాయణ రామ్మూర్తిని తీక్షణంగా చూచాడు. మొఖం చిట్లిం చాడు "థర్డ్ ప్రయిజా! యాభై వేలా? ఫస్ట్ ప్రయిజ్ కాదన్నమాట ఒకలక్షా యాభై వేలు నష్టమన్నమాట!" వటు క్కున పక్కకు పడిపోయాడు.

డాక్టరుగారు యింజక్షన్ సిరంజ్ బయటకు తీసేలోగానే లక్షాయాభై వేలు ఘోరంగా నష్టపోయిన సూర్యనారాయణ 'హరీ' అన్నాడు! □



ఈ తరం అమ్మాయి

పి.వి.యస్. అచ్యుతవల్లి

"ఇది నిజమా?" లత చెప్పినదాన్ని నమ్మలేనట్లు అడిగాడు నన్ని.

లత 'నన్ని' ముఖంలోకి గుచ్చి చూసింది. "నన్ని" విద్యార్థికాదు. నాలుగు వందలు జీతం తెచ్చుకుంటున్న ఉద్యోగి. బ్రహ్మచారి. లత యం. బి. ఫైనలియర్‌లోకి వచ్చిన విద్యార్థిని. 'నన్ని' పూర్తి పేరు నరసింహశాస్త్రి. లత ముద్దుగా "నన్ని" అంటుంది. లత "నన్ని" తను చెప్పిన విషయానికి చూపుతున్న గాభరా చూసి తనలో తను పళ్ళు కొరుక్కుంది. తల కసిగా పంకించింది.

జ్యోతి కథకార్టూన్ జాలి ఖరీదు

నీ స్థితి తెలిసి జాలిపడి నిన్ను పెళ్లాడాను! పెళ్లయిన కొత్తలో ఐతే భరించేవాడిని!! ఇప్పుడు



మెంటల్‌గా షాక్ తిన్నట్లయి ఓరకంగా పిచ్చిగా తయారైంది ఆపాప ఎవరన్నా మాట్లాడితే చాలు ఇక అమ్మా అంటూ వాళ్ళని వదలదు. పోనిలెండి ఆ సొదంతా ఎందుకు. సరోజిని ఊరినుండి వచ్చాక రమ్మని చెప్ప మందమ్మా. " అంటూ మాట మార్చింది కాని నామనసు మాత్రం యింకా పాప చుట్టూనే తిరుగుతుంది. పరధ్యానగా ఏదో మాట్లాడేసి వెళ్ళి పోతా నని లేచాను

"ఎవరైనా ప్రేమగా చూస్తే ఆ పిల్ల బాగవుతుందేమో అయినా వాళ్ళుపెంచుకో లేకపోతే ఎవరికన్నా పెంపకానికో లేక పోతే ఏ శరణాలయాల్లోనో చేర్పించ కూడదూ" ఎవరో ఆ పక్క మాట్లాడు కుంటున్నారు

నా మనసులో ఓ ఆలోచన తళుక్కు మంది. ఆ పిల్లను తీసుకెళ్ళి పెంచు కుంటేనో? కాని అంతలోనే మరో ప్రశ్న మెదిలింది ద్వైధీ భావంతో మనసు ఊగిసలాడింది ఆవిడకి వెళ్ళొస్తానని. చెప్పేసి గబ గబా అవతలకి నడిచాను.

ప్రక్కింటి దగ్గరికి వచ్చేసరికి శైలు ఏడుపు వినిపిస్తోంది. మనసు క్షణం విల విల్లాడింది.

ఒంటరి కన్నపిల్లలకి రక్షణ లేని సంఘపు ఇనుప పంజరంలో చిక్కుకొని ఉన్న నేను జాలిగా ఆ యింట్లోకి చూపు మాత్రం విసిరి అక్కడే ఉన్న రిక్షా ఎక్కి బయలుదేరాను.

పెద్దయ్యాక ఆ వెర్రి పిల్లని. ఆ పిల్ల మనసుతో సంబంధం లేకుండా పెరిగిన వయసు తెచ్చే వంపుల కారణంగా పతనం చేసి, వీధుల్లో రాళ్ళు రువ్వి అల్లరి పాలు చేసే సమాజంలో నేనూ ఒక వ్యక్తిని అయినందుకు, నా చేతకాని తనానికి నా మీద నాకే భరించలేనంత అసహ్యం ఆ క్షణంలో కలిగింది. □□

మానవ నిర్మిత మహాసాగరం–
మన నాగార్జునసాగర్

ప్రపంచంలోకెల్లా పొడువైన రాతి ఆనకట్ట ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణానదిపై నిర్మించబడుతున్న మానవ నిర్మిత మహాసాగరం బ్రహ్మాండమైన యీ నాగార్జునసాగర్ డామ్ భారతదేశ చరిత్రలో అపూర్వమైనది నవభారత నిర్మాత జవహర్లాల్ నెహ్రూ 1955 డిసంబరులో యీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తూ యీ నాగార్జునసాగర్‌కు శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని పవిత్ర ఉత్సవంగా భావిస్తున్నాను. ఇది భారతదేశంలో మానవతా ప్రగతి దేవాలయం భారతదేశ మంతటా వెలుస్తున్న ఆధునిక దేవాలయాలకు యిది ప్రతీక అన్నారు. ఆ మహానాయకుని ఆశీర్వాదం వర్తమాన ఆంధ్రప్రదేశ్ ప్రగతి చరిత్రను పునీతం చేసింది

నాగార్జునసాగర్ సమృద్ధిశకానికి నాంది. నాలుగవ ప్రణాళిక ఆఖరు నాటికి ఆరు భారీ ప్రాజెక్టులు నలభైతొమ్మిది మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులపై రు. 99.08 కోట్లు ఖర్చు చేశారు. తద్వారా అదనంగా 4.33 లక్షల హెక్టార్లకు నీటిపారుదల సౌకర్యం కల్పించారు. ఐదవ ప్రణాళికలో నాగార్జున సాగర్, పోచంపాడు, గోదావరి బ్యారేజి మినహా మిగతా భారీ, మధ్యతరహా నీటిపారుదల పథకాలకు రు. 112.00 కోట్లు ప్రతిపాదించారు.

ప్రపంచ బ్యాంకు సహాయం లభించే పోచంపాడు ప్రాజెక్టు మరొక భారీ నీటిపారుదల ప్రాజెక్టుగా పేర్కొనవచ్చు. మొదటి దశ పూర్తి అయిన తర్వాత తెలంగాణా ప్రాంతంలో దాదాపు 2.5 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం లభిస్తుందనీ ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టు క్రింద 1975 జూన్ నాటికి 1.45లక్షల ఎకరాలకు నీటిపారుదల వసతులు కల్పించారు.

బృహత్తరమైన వంశధార ప్రాజెక్టు, శ్రీకాకుళం జిల్లాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చేపట్టిన బ్రహ్మాండమైన కార్యక్రమం. 1.48 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించడానికి యిక్కడ బ్యారేజి, ప్రధాన కాలువ నిర్మిస్తున్నారు. 1972 మార్చిలో చేపట్టిన యీ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం యిప్పుడు ముమ్మరంగా కొనసాగుతున్నది. ఐదవ ప్రణాళికలో యీ ప్రాజెక్టుకు రు. 1504 లక్షలు కేటాయించారు.

డైరెక్టర్, సమాచార, పౌరసంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.



వయసు

రుద్రాభట్ల నరసింగరావు

ప్రభాకరశాస్త్రి ఒక దినపత్రిక దొరకని వూళ్ళో వుద్యోగం చేస్తున్నాడు వారపత్రిక సరిగా దొరకని దగ్గిరలో ఉన్న ఒక చిన్న పట్నంలో వారాంతాలు గడిపి వొస్తుంటాడు వారాంతాలు అంటే అక్షరాలా వారాంతాలు కాదు శని ఆది వారాలలో ఏదో ఒక పూట. అయినా గొప్ప కోసం వీటిని వారాంతలనే అందాం.

అతను అక్కడినుండి తెచ్చుకునే నిధి నిక్షేపాలలో 'బ్లిట్జ్' ఒకటి అదీ వెళ్ళినప్పుడల్లాకాదు .ఎంచేతంటే అది రావలసిన రోజు అయిన శనివారం వెళితే ఒక్కొక్కప్పుడది రాకపోవచ్చు ఆదివారం వెళితే ఉండకపోవొచ్చు పోనీ అని తనకొక ప్రతి తప్పకుండా ఉంచమందామా అంటే ఏ వారం వెళ్ళేదీ ఏ వారం వెళ్ళనిదీ తనకే తెలియదు

విలాసవొస్తువులని కొనుక్కునే సరదాతో తనకి అవసరమయే వొస్తువులనే కొనుక్కోవడం, చల్లారని ఫలహారం, చక్కని వాసనవొచ్చే కాఫీ, ఒకటి రెండు రికార్డులు, నలుగురైదుగురు తనని చూడకపోయినా తనకి కనిపించే హైస్కూలు అమ్మాయిలూ ఇలాంటివేవో ఈ వారాంతపు

అనంత ఆనందాలలో భాగం అవుతాయి.

నాలుగు గోడలమధ్య జీవితానికి కొంత సేపు స్వస్తి చెప్పేంకదా అన్న హాయి ఒకటి తోడవుతుంది వీటికి.

అంచేత 20 మైళ్ళ సైకిలు ప్రయాణాన్ని ఎంత కష్టమైనా చేసి తీరుతాడు. తారురోడ్డు, గతుకులరోడ్డూగాక చిన్న పిమెంటు రోడ్డుముక్క కూడా తగులుతుంది అతని ఈ ప్రయాణంలో.

ఒకసారి—

పోను పదిమైళ్ళూ రాను ఆరుమైళ్లూ ప్రయాణంచేసి తిరిగి తన వూరికి తిన్నగా వెళ్ళే గొప్ప తారురోడ్డుని ఎక్కి, మార్గాయాసాన్ని పోగొట్టుకోవడానికి ఏ చెట్టు కిందో ఆగే పూర్వకాలపు యాత్రికులని అనుకరిస్తూ సైకిలు ఆపి స్టేండువేసి తూముమీద చతికిలబడ్డాడు ప్రభాకరశాస్త్రి.

కలుసుకుందా మనుకున్న మిత్రుడు కనబడకపోవడం, కలుసుకోవడం ఇష్టం లేని పరిచయస్థులు తారసపడి ఒకంతట ఒదలకపోవడం బ్రిడ్జ్ లేకపోవటం, డబ్బు చాలకపోవటం, లాటివి అతన్ని చాలా క్రుంగదీసేయి

ఇంకా పొద్దు వాటారలేదు. చుట్టూ విశాలమైన పొలాలు. కాస్త దూరంగా కొండలు ఇక్కడే ఇలాగే గడిపేద్దా మన్నంత అలసటగానూ వుంది, అక్కడ హాయిగా వుంది.

దగ్గరలో మేకల్ని మేపుకుంటున్న ఒక ముసలతను వొచ్చేడు "అగ్గుందా బాబూ" అనడిగేడు.

"లేదు" అన్నాడు శాస్త్రి.

సిగరెట్లు కాల్చడీ అబ్బాయి అని తెలిసి సద్భావం కలిగికాబోలు అతను మెల్లిగా వొచ్చి తూముమీద కొంచెం దూరంలో కూర్చున్నాడు.

మాట్లాడే మనిషి దొరకని వాడిలా వున్నాడు

శాస్త్రి జీవితానికీ అతని జీవితానికీఉన్న తేడా అల్లా శాస్త్రితో పుస్తకాలయినా మాట్లాడతాయి.

ఏ వూ రె ళ్ళా లి? ఏంపని? ఎంత వొస్తుంది? పెళ్ళయిందా?—ప్రశ్నావళికి జవాబు లిచ్చేడు శాస్త్రి.

రోడ్డుకి మైలుదూరంలో ఉన్న ఊరు అతనిది

"మా వూళ్ళో మీ కులపొయనే ఒక మోతుబరి ఉన్నాడు " అంటూ సంభాషణ సాగించేడు ముసలతను

ఇన్నెరకాలున్నాయి, ఇన్ని పశువులున్నాయి అంటూ చెప్పసాగేడు

ఎన్ని పశువులుంటే-ఈ ప్రాంతంలో ఎన్నిఎకరాలుంటే ఎంతధనవంతుడో తెలియదు శాస్త్రికి కాబట్టి అదోకలావిన్నాడు

" ఇల్లూ, బోలెడు బంగారం "

ఆయనకి ఆడపిల్లగాని వుందని చెబుతాడేమో అనుకున్నాడు శాస్త్రి.

"ఓ ముండ వుంది." అన్నాడు ముసలతను బూడిదరంగు కళ్ళతో శాస్త్రివైపు ఆసక్తిగా చూస్తూ

నవ్వేసి వూరుకున్నాడు శాస్త్రి.


"ఇప్పటికీ మంచి పొగరుంది."

జవసత్వాలున్నాయని అతని అభిప్రాయం ఈ కాస్త సైకిలు ప్రయాణం చెయ్యలేక విశ్రాంతి తీసుకుంటున్న తన మీద జాలిపడి చెబుతున్నది ఆ ఆసామీ ఉదంతం అని శాస్త్రికి తెలుసు.

సుభాషితాలు

ఇతరుల దుఃఖాలను చూసి బాధపడే వ్యక్తికంటే, నా దృష్టిలో గొప్పవాడు ఎవడూ లేడు.

—ప్రేమ్‌చంద్



మాటల మధ్యలో తన వయస్సెంత ఉంటుందని అడిగేడు ముసలతను.

దేవతలకి వయస్సు పెరగదన్న విషయం, స్త్రీల వయస్సుమీద ఉన్న హాస్యోక్తులూ- సినీమా తారలకీ వయస్సుకీఉన్న అవినాభావ సంబంధం, లోక వ్యవహారంలో వయస్సు కాస్త తగ్గించనిదే కుదరని సందర్భాలూ, మీ వయస్సు తగ్గించి చెబితే మీరు సంతోషిస్తారనే మనస్తత్వశాస్త్ర విషయంలాటివి ఎన్నో తెలిపిన శాస్త్రి "ఎభయ్యయిదో అరో వుండొచ్చు" అన్నాడు.

"అంతే?" అనడిగేడు ముసలతను.

"అంతే, అంతకన్న ఎక్కువ వున్నట్టు ఎక్కడా కనిపించవు." అన్నాడు శాస్త్రి ధైర్యం చెబుతున్నట్టు

"జాగ్రత్తగా చూసి నిజం చెప్పు బాబూ!"

అతని ఆశ ఏమిటో శాస్త్రికి బోధపడలేదు కాస్త ఎక్కువఏళ్ళు ఉంటాయేమో చూడమన్నది అతని ఉద్దేశం అన్నట్టు గ్రహించేడు శాస్త్రి

ఇతను చెప్పలేకపోవడం చూసి ఒక ఆధారం ఇస్తున్నట్టు అన్నాడు ముసలతను.

"కాగితం ఎరగను నేను"

కరువువల్ల కాగితం ఎరగకపోవడం శాస్త్రి పుట్టేక చాలాసార్లే జరిగింది. అది కాదు మరి, కాగితం ఎరగకపోవడం అంటే అసలు ఎరగక పోవడమే

కాగితం, అచ్చుయంత్రం మొదలయిన వాటి పుట్టు పూర్వోత్తరాలు శాస్త్రి బాగానే

ఎరుగును. కాని ఈ ప్రాంతపు పల్లె ప్రజలు ఎంతకాలం కిందటిదాకా కాగితం ఎరగరో అతనికి తెలియదు

"చాలా వుంటుంది నా వయస్సు ఏం?" అన్నాడు ముసలతను కొంత సేపటికి

"అవును " అన్నాడు శాస్త్రి.

"ఇంత వయస్సు వొచ్చినా ఇంకా నేను పనిచెయ్యాలి." అన్నాడతను

అతని బాధ ఇప్పటికి అర్ధమైంది శాస్త్రికి.

"చేతికందిన కొడుకులు లేరూ?"

"ఉన్నారు. కాని బూకరిగాళ్ళు బాబూ!"

నోరున్న వాళ్ళని.

"సరిగా చూడరన్నమాటం?"

"ఉఁహూఁ " అంటూ తన వాళ్ళని అసహ్యించుకున్నట్టు అడ్డంగ ఆడించేడు ముసలతను

శాస్త్రి సానుభూతితో కొంతసేపు ఏదో మాట్లాడేడు

సైకిలుమీద తనని శాస్త్రి వూరు తీసుకు వెడతాడా అనడిగేడు ముసలతను. శక్తిలేకపోయినా "తీసుకు వెడతాను." అన్నాడు శాస్త్రి "వొస్తావా?" అని నవ్వుతూ స్నేహపూర్వకంగా అడిగేడు.

"వొద్దుబాబూ. నవ్వులాటకన్నాను " అన్నాడు ముసలతను నవ్వుతూ. ఇందాక తీసుకువెడతావా అని అడిగినప్పుడూ నవ్వు దాచుకుంటూనే అడిగేడని ఇప్పుడు తెలిసింది

ఇంకా ఆ ముసలతనిలో ఎదటివాడిలో మంచి అనేది ఉందో లేదో పరీక్షిద్దామన్న ఆసక్తైనా మిగిలివుంది అనుకుని సంతోషించేడు శాస్త్రి.

ఒక పావలా ఇవ్వబోయేడు

"వొద్దు బాబూ?" అన్నాడు ముసలతను డబ్బుని అసహ్యించుకుంటున్నట్టు మొహంపెట్టి తల తిప్పేసి

"నా కొడుకులు అలా వున్నారని నీ కెందుకు నా గురించి బాధ?" అనికాబోలు.

లేచి సైకిలు తీసేడు శాస్త్రి.

"పొద్దుపోతుంది కాస్త జోరుగా లాగించు" అని హెచ్చరించేడు ముసలతను

కర్రను నేలమీద కొడుతూ మేకల వెంట పడ్డాడు

వయస్సు ఎక్కువ చెప్పమని ఆశించిన వ్యక్తి కనబడడం ఆనాడు శాస్త్రికి ఒక అనుభవం

పట్నంలో పొందిన ఆశాభంగాల కిది కొంత కూడి రావడంగా పనికొచ్చింది

ఇన్ని పుస్తకాలు చదివేడుగదా, ఇలా టివి ఎక్కడా చూడలేదు తను. అనుకుంటూ సైకిలు తొక్కుతున్నాడు శాస్త్రి.

ఆఁ చిన్న పిల్లల్ని రెండో పెళ్ళి వాళ్ళకి కట్టబెట్టే సందర్భాలలో బెంగాలులోని ప్రజలు ఆడపిల్లల వయిస్సు చాలా ఎక్కువ చెబుతారు అని శరత్‌బాబు రాసేడుగదా అంతేకాదు శరత్‌బాబు నిర్భాగ్య నాయికలందరూ తమ వయస్సు ఎక్కువనే చెప్పుకుంటారు

ఇతని కారణం వేరు కావొచ్చు

సూర్యాస్తమయం అవుతూండగా వూరు చేరాడు శాస్త్రి.

కిళ్ళీకొట్టుదగ్గర సైకిలు అప్పగించి సోడాతాగి కొంచెం కాళ్ళు తేలిపోతూంటే గదికి బయలుదేరేడు తన విశేషాల సంచీతో. □□

రైలు కదిలింది

కె.లవిశాచలం



ప్లాటుఫారంమీద రైలాగింది. రైలు కదలక ముందే సామాన్లతోపాటు రైలు ఎక్కాలని తాపత్రయపడుతున్నారు జనం. తోసుకు తోసుకు ఎక్కుతున్నారు.

ఎవరిమటుకు వాళ్ళకి తామే ముందు ఎక్కి చోటుచేసుకోవాలని తాపత్రయ పడుతున్నారు.

"శాంతా!" అని దూరంగా ఒక

తియ్యటి కంఠంవినిపించింది ప్లాటుఫారం మీద నుంచి ఆదరాబాదరా సామాన్లు రైల్లో ఎక్కిస్తున్న శాంత తలెత్తి చూసింది ఎవరూ కనిపించలేదు. మళ్ళీ అదే పిలుపు. ఈసారి దూరంగా కాదు దగ్గరగా. మళ్ళీ తలెత్తి చూసింది ఆశ్చర్యపోయింది. "ఎవరబ్బా! నన్ను పేరెట్టి పిలుస్తున్నారు?" అనుకుంది శాంత

ఇంతలో శాంతముందు ఓ స్త్రీ ఆకారం దూకింది పైనుంచి మళ్ళీ అదే పిలుపు. అదే చనువు. ఈ మారు భుజం మీద చెయ్యివేసింది ఆ స్త్రీ ఆకారం అతి చనువుగా

శాంత ఉలికిపడింది. ఎదురుగా నవ్వుతూ నిలబడిన రాధను చూసి ఆశ్చర్యపోయింది చదువుకునే రోజుల్లో పీలగా ఉండే రాధ ఇప్పుడు గుమ్మడి పండులాగా బొద్దుగా ఉంది మనిషి గుర్తుపట్ట లేనంతగా మారిపోయింది,

రాధ అతి సామాన్యమైన కుటుంబంలో పుట్టింది కాని శ్రీమంతుని భార్య అయినట్లుగా ఆమె ఒంటిమీదున్న నగలు, పట్టుచీర కొట్టొచ్చినట్లు చెపుతున్నాయి. రైలు కదిలింది

"ఏమిటే' శాంతా! నన్ను గుర్తుపట్ట లేదా? నేను రాధని" అంది రాధ తనను తానుగా పరిచయం చేసుకుంటూ

శాంతకి రాధకు మధ్య "ఏమే!" అనేంత చనువు ఎప్పుడూలేదు, కాని ఇప్పుడు డామె "ఏమేశాంతా!"అంటుంటే కాస్త ఎబ్బెట్టుగా అనిపించింది శాంతకు. ఆయినా పైకి తొణకకుండా "బాగున్నావా?" అంది పలకరింపుగా చిరునవ్వు నవ్వుతూ.

"ఎందాకా?" అంది రాధ రాళ్ళనెక్లెస్ సవరించుకుంటూ

"హైదరాబాద్" ముక్తసరిగా జవాబిచ్చింది శాంత

"అలాగా! నేనూ హైదరాబాదే! ఏమిటో వెధవది ప్లైన్ టికట్టు దొరక లేదు ఈ వెధవ ఫస్టుక్లాసులో ప్రయాణం చెయ్యాలంటే నాకు చెడ్డ చిరాకు." అంది రాధ చిరాగ్గా ముఖంపెట్టి.

రాధ మాటలు వింటోంది శాంత. మళ్ళీ రాధే మొదలుపెట్టింది.

"ఒక్కదానివే ప్రయాణం చేస్తున్నట్లున్నావ్ భయం వెయ్యదూ!" అని శాంతని ఎగాదిగా చూసింది రాధ.


శాంత అతి సింపుల్‌గా ఉంది. సాదా ప్రింటెడ్ శారీ, మెళ్లో మంగళసూత్రం గొలుసు, నల్లపూసల గొలుసు, ఒక చేతికి రెండుజతల బంగారు గాజులు, మరొకచేతికి వాచీ.

తన తాహతుముందు శాంత అతి సామాన్యంగా అనిపించింది రాధకు. గర్వం తలెత్తింది ఫస్టుక్లాసు కంపార్టుమెంటు కావడంతో జనం అట్టే లేరు. పిచ్చాపాటీ రాధే మాట్లాడింది. శాంత అతి క్లుప్తంగా జవాబులు చెప్పింది

"ఈ రవ్వల దుద్దులు మావారు నాబర్తుడేకి ప్రజంటు చేశారు ఎలా ఉన్నాయ్ శాంతా!" అంది రాధ తన దుద్దులు చూపిస్తూ.

"చాలా బాగున్నాయ్" అంది శాంత వాటిని చూసీ చూడకుండా.

శాంత తననిచూసి అసూయపడు



తున్నట్లుగా అనుకుంది రాధ. "శాంతకి ఇంత ఖరీదుగల వస్తువులు చూపించటం నాదే పొరపాటు"అనుకుంది కూడా. ఆమె లేమికి రాధ కొంచెం జాలిపడ్డది మాట మారుస్తూ"అన్నట్లు హైదరాబాద్ లోఎక్కడుంటున్నావ్? పిల్లలా? స్టేషనుకు మీవారొస్తారా? ఒకవేళ మీ వారు స్టేషనుకు రాకపోయినా నేను మా కారులో నిన్ను దింపుతాలే " అంది రాధ అభయహస్తమిస్తూ.

"థాంక్స్ ఫరవాలేదు. మావారూ పిల్లలూ స్టేషనుకు రాకపోయినా నేను వెళ్ళగలను అలవాటైన ఊరేగా!" అంది శాంత.

"ఏమిటే శాంతా? మరీ అంత బిడియపడిపోతావ్ స్నేహితులం. నాకుకారుంటే నీకూ ఉన్నట్లే. మరీ అంత మొహమాటమైతే ఎలా చెప్పు? అన్నట్లు మీరుండేదెక్కడ? అయినా మా డ్రైవరుకు ఊరంతా కొట్టిన పిండేలే" అంది రాధ గుక్కతిప్పుకోకుండా "స్టేషనుకు దగ్గిరే" అంది శాంత సామాన్లు దింపుతూ

స్టేషన్లో దిగి రాధ ఆత్రుతగా అటూ యిటూ చూసింది భర్తకోసం. స్టేషనుకు రాధ భర్త రాలేదు. శాంత భర్తకూడా రాలేదు.

రాధ చాలా చిరాకుపడిపోయింది. మరి భర్త స్టేషనుకు రానందుకో! కనీసం డ్రైవర్ని పంపనందుకో

"నేను వెళ్ళొస్తా రాధా. ఇదుగో మా యింటి ఎడ్రస్ తప్పండా రా!" అంటూ కూలివాడి వెనకాల వెళ్ళిపోయింది శాంత.

రాధ అవమానంతో క్రుంగిపోయింది. చిన్నబోయింది.

నాల్లురోజుల తరువాత పిల్లల్ని స్కూలుకు పంపించి, తీరుబడిగా శాంత యింటికి వెళ్ళింది రాధ.

యిల్లు చిన్నదైనా యింటిముందున్న కాస్త స్థలంలో ఏవేవో పూలమొక్కలు పెట్టింది శాంత అవి బరువుగా విరబూపి ఉన్న చిరుగాలిగా ఊగులాడుతున్నాయి హాయిగా వాకిట్లో లక్షణంగా ముగ్గుపెట్టి ఉంది. పచ్చగా పసుపుపూసి ఎర్రబొట్లు పెట్టి పండుముత్తైదువులా ఉంది గుమ్మం గడపకు మామిడాకుల తోరణాలు కట్టి ఉన్నాయి రాధ తన కళ్ళు చక్రాల్లా గిర గిరా తిప్పి చూపించి ఆ యింటిని

ఆశ్చర్యపోయింది. కాలింగ్ బెల్ నొక్కింది.

శాంత తలుపు తెరిచింది తలంటి పోసుకుని వదులుగా జడవేసుకుంది. పసుపు పూసుకున్నట్లుంది ముఖాన పచ్చటి ముఖాన కానీ అంతబొట్టు ఎర్రగా అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడులాగా ఉంది శాంత ముఖం తెలుగుదనమంతా ఈమే సంత రించుకుందా! అనిపించేట్లుంది శాంత, శాంత యిల్లు.

చిరునవ్వుతో అతిధిని లోపలికి ఆహ్వానించింది శాంత. పొంకంగా తీర్చిదిద్ది నట్లుంది లోపల అనవసరపు ఆడం బరంగా ఖరీదైనసామానులు లేకపోయినా ఇల్లు శుభ్రంగా ఉంది.

"మంచినీళ్ళు కావాలా?"అంది శాంత ఆదరంగా

మంచినీళ్ళడిగినందుకు ఛీదరింపుగా ముఖం పెట్టింది రాధ.


"ఒద్దులే! ఇప్పుడే ఫ్రిజ్‌లో కోక్ తాగి వస్తున్నా. నేవచ్చేటప్పటికి ఏం చేస్తున్నావ్? పడుకున్నావా? ఏమైనా ఇంగ్లీషు మ్యూజిక్ రికార్డ్సు వింటూ ఎంజాయ్ చేస్తున్నావా?" అంది రాధ విలాసంగా అటూ ఇటూ పరికించిచూస్తూ.

"అబ్బే! అంత తీరుబడికూడానా? పిల్లలొచ్చే వేళైందిగా! వడలువేద్దామని పప్పు రుబ్బుతున్నా" అంటూ చెయ్యి కొంగుకు తుడుచుకుంది శాంత నవ్వుతూ.

"ఏం! గ్రైండరు కొనలేదా? ఓవంట మనిషిని పెట్టుకోలేక పొయ్యావా? నేనైతే వెధవ పని చెయ్యలేనబ్బా! పిల్లలపన్లు చెయ్యడానికి ఆయా ఉంది, వంటపనికి వంటవాడున్నాడు పాచిపనికి పనిమనిషి తప్పదుగా! తోటపనికి మాలి ఎట్లాగూ ఉండాల్సిందే! మనిషై పుట్టాక అన్నీ అనుభవించాలి. ఆనందించాలి అదే నా పాలసీ. మనం దాచి ఎవరికి పెట్టాలి? పిల్లలంటావా? వాళ్ళు పెద్దవాళ్ళై వాళ్ళే సంపాదించుకోవాల్సిందే!" అంది రాధ తన హోదాని ఆకాశానికి ఎత్తిపడుతూ

తనను చిన్నబుచ్చి. గుచ్చిగుచ్చి మాట్లాడుతూ, ఎత్తి పొడుస్తున్న రాధను చూస్తే శాంతకు కోపానికి బదులు జాలేసింది "మనదేశంలో చాలామంది స్త్రీలు లేనిపోని ఫోషులకు ఎందుకుపోతారో," అని నిట్టూర్చుకుంది శాంత తనలో తానే.

"పిచ్చిమనిషి, నౌకర్లు చాకర్లుఉంటేనే హోదా అనుకుంటోంది. అది గొప్పకు గీటురాయనుకుంటోందే కాని, ఈ పిచ్చి పిచ్చి ఆడంబరాలవల్ల తను ఆప్యాయత, అనురాగాలకు దూరమౌతున్నానన్న నగ్న సత్యం గ్రహించటంలేదు తనపిల్లల్ని .



యింటిని తన చేతుల్తో తీర్చిదిద్దుకుంటే ఉండే తృప్తి ఎప్పుడూ రుచి చూపినట్లు లేదు" రాధ అమాయకత్వానికి జాలి పడింది శాంత రాధనే నిశితంగా చూస్తూ కూచుంది. రాధ ప్రతిమాటలోనూ తన హోదాని, ఇంటిని, నగల్ని వివరించి చెప్పింది తను కూచున్న కాసేపట్లో.

"సారీ! రాధ! పిల్లలు ఆయనా వచ్చే వేళైంది క్షణంలో టిఫినుచేసి పెట్టొస్తా. అందాకా ఈ ఆల్బం చూస్తూండు" అంటూ లోపలకు వెళ్ళి, పది నిమిషాల్లో కాఫీ టిఫిను పట్టుకుని వచ్చింది.

"ఏమే! మీ వారు పెద్దపులా ఏమిటి? గడగడలాడి పోతున్నావ్? ఆయనంటే అంత భయమా?"

"లేదు. భక్తి గౌరవం" అంది చిరు నవ్వుతో శాంత.

శాంత ఉత్తపాత చింతకాయ పచ్చట్లా కనిపించింది రాధకు. తనకంటే రాధ ఎంతో కిందగా, తను ఎంతో ఉన్నతంగా అనిపించింది రాధకు కొత్తగర్వం కూడా కలిగింది, తృప్తిగా ఫీలయింది రాధ శాంత అందించిన కాఫీ తాగుతూ "మీ వారెక్కడ పని చేస్తారే!" అంది రాధ.

"B H E.L,"

"అలాగా! మావారు అక్కడే! బహుశః మా వారిని తెలిసే ఉండొచ్చు మీ వారికి. పెద్ద ఉద్యోగికదూ! మా వారు ఒక్కరోజు వెళ్ళకపోతే ఆఫీసువర్కంతా ఆగిపోవాల్సిందేట. ఏ పని కావాల్సొచ్చినా మా వారి వెంటబడి బ్రతిమలాడుతారుట" శాంత అడక్కపోయినా రాధ తన భర్తయొక్క గొప్పతనం చెప్పుకు

మన రైతులకు ఏకైక ఆశాకిరణం

దేశానికి వెన్నెముక అయిన రైతులోకానికి వరప్రసాదం వంటివి సహకార సంఘాలు, సహకార రంగ ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ ఘనమైన విజయాలు సాధించి, రైతుబిడ్డలకు పరపతి లభింపజేయడానికి గత రెండు దశాబ్దాలలో అనేక చర్యలు తీసుకున్నారు.


ఈ యిరవై సంవత్సరాలలో స్వల్పకాలిక, మధ్యకాలిక రుణాలు పెరుగుతూ వచ్చాయి. **1955-56, 1964-65** మధ్యకాలంలోని దశాబ్దంలో సహకార రుణాల మొత్తం రు **189 98** కోట్లు కాగా, **1965-66, 1974-75** మధ్య దశాబ్దంలో యీ రుణాల మొత్తం రు **412 40** కోట్లకు పెరిగింది.

రుణాలు యిచ్చే విషయంలో ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులు ఉదార విధానాలను అమలు చేస్తున్నాయి దీని ఫలితంగా ప్రాదమిక వ్యవసాయ అబివృద్ధి బ్యాంకులద్వారా రైతులకు అందజేసిన రుణాలు మొదటి మూడు ప్రణాళికలలో ఎన్నో రెట్లు అధికం అయ్యాయి. మొదటి ప్రణాళిక కాలంలో రు. **256 02** కోట్లు వున్న యీ మొత్తం, రెండవ ప్రణాళిక కాలంలో రు. **477 85** కోట్లకు, మూడవ ప్రణాళిక కాలంలో రు.**3746-18** కోట్లకు పెరిగింది ఐదవ ప్రణాళిక రెండవ సంవత్సరం **1975-76** లోనే యీ మొత్తం రు **2723-60** కోట్లకు పెరిగింది. **1974-75** లో యీ మొత్తం రు. **1886-16** కోట్లు మాత్రమే వుండెది

మన రాష్ట్రం వ్యావసాయక ఆర్థిక వ్యవస్థలో మార్కెట్ సంఘాలు కీలకపాత్ర వహిస్తున్నాయి **1956** జూన్ నెలలో మన రాష్ట్రంలో **148** ప్రాథమిక మార్కెట్ సంఘాలు పనిచేస్తూ వుండేవి. వాటి వాటా దనం రు **26 61** లక్షలు వుండేది **1976** జూన్ నాటికి యీ సంఘాల సంఖ్య **265** కు పెరిగింది. వీటి వాటా ధనంకూడా రు. **269 22** లక్షలకు పెరిగింది. ఇదీ గత **20** సంవత్సరాలలో యీ రంగంలో జరిగిన గణనీయమైన అభివృద్ధి.

21/76-77

డైరెక్టర్, సమాచార, పౌరసంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్.



చేతిని ఆప్యాయంగా నొక్కాను. పాప కూడా ఆర్తితో మెడచుట్టూ చేతులు వేసింది. మరుక్షణం తెలివి వచ్చింది. ఎవరి పిల్లో! ఏదో తెలియని తనంతో యథాలాపంగా పిలిచిన పిలుపుకు పెళ్ళి పెటాకులు లేని నేను బంధం పెంచుకుంటున్నా నేమిటి?

ఒక్క నిమిషమన్నా ఊరుకోకుండా ఏవేవో ప్రశ్నలు వేస్తోంది పాప. నా గాజులు, వాచీ, ఉంగరం అన్నింటినీ పరిశీలించి అన్నిటి గురించీ అడుగుతోంది. నవ్వుతూ ఆపిల్ల ప్రశ్నలన్నింటికి ఓర్పుగా సమాధానాలు చెప్పసాగేను. అంత ఓర్పుగా చెప్పగలుగు తున్నందుకు నాకే ఆశ్చర్యం అనిపించింది.

"ఇదేమిటి?" మేము కూర్చున్న దుప్పటి గళ్ళని చూపించి అడిగింది. ఏం చెప్పాలో తోచక "నువ్వు చెప్పగలవా?" అన్నాను.

"ఓ" అంది.

"మరి చెప్పు" ప్రోత్సాహంగా చూసాను.

"మరేమో అదేమిటంటే కిటికీ.. కదూ. మరేమో నాకు కిటికీ అంటే భయం. ఎందు కంటే కిటికీలోంచి బయటికి వెళ్ళలేం కదా."

ఉత్సాహంతో చెప్పటానికి మొదలు పెట్టిన పాప తీరా చెప్పాక ఓగులుగా ముఖం పెట్టింది. చాలాసేపు ఏంమాట్లాడ లేదు.

నేను పెళ్ళి సందడిలో మునిగి పోయాను. పెళ్ళికూతురు, పెళ్ళి కొడుకు తలంబ్రాలు పోసుకుంటున్నారు. అందరూ వాళ్ళకి ప్రోత్సాహం యిస్తున్నారు. చూడటానికి సరదాగానే ఉన్నా అన్ని బియ్యం

పరదాలు, సంప్రదాయాల పేరిట దండగ చేసుకొంటున్నామే అనిపిస్తుంది.

కొద్ది సేపటికి పాపగుర్తొచ్చి చూస్తే నా తొడమీద తలపెట్టి నిద్రపోతుంది. నిద్రలో ఏడ్చిందో ఏమో కన్నీటి చారికలు కనిపించుతున్నాయి.

ఈలోగా పెళ్ళి అయిపోయినట్లుంది. చదివింపులు అవుతున్నాయి. ఒక్కొక్కరే వెళ్ళిపోతున్నారు.

పాప ఎవరిదో నా దగ్గర ఉండి పోయింది. వాళ్ళ వాళ్ళు వెతుక్కుంటూ రేమోనని గాభరా పడ్డాను. ఒక్కొక్కరినే పరిశీలించాను. ఎవరూ పాపగురించి వెతుక్కుంటున్నట్లు కనిపించలేదు. సరోజినీ వాళ్ళ అమ్మఅయినా కనిపిస్తే బాగుండును అని ఆమెకోసమని పందిరంతా కళ్ళతోనే గాలించాను. అనుకోకుండా ఆవిడే నా వైపు వస్తూ కనిపించింది.

"ఏమీ అనుకోకమ్మా! ఈ హడావుడిలో పనంతా నామీదే పడింది. సరోజినికి మాట్లాడటానికి కుదరదు. తర్వాతెప్పుడైనా వస్తే కబుర్లు చెప్పుకోవచ్చు-సరోజిని కొన్నాళ్ళు ఇక్కడే ఉంటుంది." అంటూ దగ్గరకొచ్చారు. నా ఒడిలోని పాపని చూసి "ఇదేమిటి శైలులావుంది? నీ దగ్గరకెల్లా చేరింది!" అని గాభరా పడినట్లయి ఓ రెండడుగులు అటూ యిటూ తిరిగి "ఒరేయ్ రవణా! వీడెక్కడికి పోయాడో! ఒసేవ్ సావిత్రీ? ప్రక్కింటి తులసత్తయ్యని ఎక్కడుందో పిల్చుకురా. వసారాలోగానీ వుందేమో కేకెయ్యి. వాళ్ళ శైలు యిక్కడికి వచ్చేసిందని చెప్పు" అంది. ఆవిడ హడావుడి చూస్తే నాకు ఆశ్చర్యం కలిగింది.

ఇంకా ఆశ్చర్యంలోంచి తేరుకోక ముందే బైటనుండి తుఫాన్లా ఒకావిడ వచ్చి "ముదనష్టపు పిల్లా ..ముదనష్టపు పిల్లాని....ఎన్ని కళ్ళతోచూసినా తప్పించుకు పోతుంది. ఈ వెధ్రిగుంటతో బాధపడలేక పోతున్నా నమ్మా" అంటూ నిద్రపోతున్న పిల్లనే రెక్కపట్టుకు లాక్కుపోయింది. నిద్రలో ఉలికిపడి కెవ్వున కేక పెట్టి నావైపు చెయ్యిచాచి గింజుకుంటూ ఏడ్వసాగింది. రెండోచేత్తో వీపు మీద మరో రెండు వడ్డించి తిడ్తూ లాక్కుపోయింది. ఆవిడ నోటి ధాటికి, విసురుకి అక్కడి వాళ్ళంతా అలవాటుపడిపోయారో ఏమో ఎవరూ నోరెత్తకుండా గమ్మున కళ్ళప్పచెప్పి ఉండిపోయారు.

నాకు మాత్రం కడుపులో దేవి నట్లయింది. "నువ్వు కూడా తినవూ" అన్న ఆ పాప కళ్ళముందు కదిలింది. అంత వరకూ సందడిగావున్న ఆ పెళ్ళి పందిట్లో ఓ నిమిషం భయంకర నిశ్శబ్దంఅల్లుకుంది.

సరోజిని వాళ్ళమ్మ అలవాటైన ధోరణిలో అటువైపు చూసి "ప్చ్! పాపం" అంది. ప్రశ్నార్థకంగా ఆమె ముఖంలోకి చూశాను. నా ముఖంలోని కూతూహలం గమనించి చెప్పింది——

"శైలూ వాళ్ళమ్మ శైలు తర్వాత పురిట్లో చనిపోయింది. పసిపిల్ల కూడా దక్కలేదు. శైలుకి తల్లి దగ్గర విపరీతమైన చేరిక. క్షణం వదిలేదికాదు. అన్నం నీళ్ళు అన్నీ వాళ్ళమ్మే యివ్వాలి దాంతో బాగా బెంగపడిపోయింది. ఇంకా ఆపిల్లకి బెంగతీరకుండానే, భార్యపోయినాక ఏడాది తిరక్కుండానే మరో పెళ్ళి చేసుకున్నాడు. తల్లీదండ్రీ కూడా దూరం కావటంతో

పోయింది.

శాంత పిల్లలు స్కూలునుంచి వచ్చారు. బూట్లు విప్పి ఒకపక్కగాపెట్టి లోపలికి వచ్చారు.

"ఇది బేబీ. వీడు బాబు" అని రాధకు పరిచయం చేసింది శాంత. పిల్లల్నిద్దర్నీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంటూ. వాళ్ళిద్దరూ కడిగిన ముత్యాల్లా, ఆరోగ్యంగా ఉన్నారు.

"నమస్తే ఆంటీ" అన్నారు ఎంతో నమ్రతగా.

రాధ కళ్ళముందు తన ఐదుగురు సంతానం మెదిలింది. మాసిపోయిన బట్టల్తో. దుమ్ముకొట్టుకున్న బూట్లతో. స్కూలునుంచి రాగానే బట్టలైనా మార్చుకోకుండా. తన్నుకుంటూ, గుద్దుకుంటారు. ఇల్లంతా నానా కచడా చేస్తారు తన పిల్లలు శాంత పిల్లలు పక్క పక్కగా నిలచారు. రాధ ముఖం చిన్నబోయింది."వెళ్ళొస్తానే శాంతా!" అంటూ లేచింది రాధ.

శాంత ఎంతో ఆప్యాయంగా. "ఉండు రాధా! మా వారొచ్చే వేళైంది పరిచయం చేస్తా" అని అంటూండగానే రంగనాథం వొచ్చాడు! అతని ముఖం ప్రశాంతంగా ఉంది. పొద్దుటినుంచీ పనిచేసి అలసినట్లే లేదు అతనిముఖం. చిరునవ్వు నవ్వుతూ వచ్చిన భర్తకు, ఎంతో ఆనందంతో ఎదురెళ్ళింది శాంత. బ్రీఫ్ అందుకుంది. కళ్ళతోనే పలకరించుకుని పులకరించారు ఆ దంపతులు.

తన భర్తకూడా అలాగే నవ్వులు చిందిస్తాడేమో? కాని తను ఎప్పుడూ ఇలా ఎదురు వెళ్ళలేదు. ఆయన ఆఫీసుకు వెళ్లేటప్పటికి తను నిద్రలేవదు. ఆయన వచ్చే వేళకు తను ఎక్కడికో ఒకచోటికి వెడుతుంది. తన తప్పులు తనకు తెలియకుండానే ముళ్ళలాగా గుచ్చుకుని రాధని బాధించాయి.

"ఈమే నా స్నేహితురాలు రాధ. ఈ ఊళ్ళోనే ఉంటున్నారట." భర్తకు పరిచయం చేసింది శాంత.

రాధ ఉలికిపడింది. ఈ లోకంలోకొచ్చి ప్రతినమస్కారం చేసింది.

"నేను వెడతానే శాంతా" అంటూ లేచింది రాధ.

"ఉండండి రాధగారూ!" అంటూ గుమస్తాని పిలిచి, "వీరిని వాళ్ళింటిదగ్గిర దింపి మీరుకూడా ఇంటికెళ్ళొచ్చు. రేపు త్వరగా రండి." అన్నాడు రంగనాథం.

"యస్ సార్" అన్నాడు గుమాస్తా.

ఆ పరిచయమైన గొంతు వినగానే తలెత్తి చూసింది రాధ.

రాధ ముఖాన కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు.

అయితే నా భర్త శాంత భర్తదగ్గిర గుమాస్తానా? కాళ్ళకింద భూమి దిగిపోతున్నట్లుగా, ఎంతో ఎత్తుగాఉన్న తను అమాంతం కిందపడి తునాతునకలైపోతున్నట్లుగా అనిపించింది రాధకు.

అతి కష్టంమీద ఎండిపోతున్న పెదాలు తడుపుకుంటూ పళ్ళు బిగబట్టుకుని"వెళ్ళొస్తానమ్మా! వెళ్ళొస్తాసార్" అంటూ చకచకా బైటికి పరుగుతీసింది రాధ.

శాంతకి రంగనాథానికి రాధ అలా అమాంతం ఎందుకు పరుగుతీసిందో, రాధ తనని "ఏమే!" అనకుండా, అమ్మా అని ఎందుకు సంబోధించిందో అర్ధంకాక అలా చిత్తరువుల్లాగానుంచుండి పోయారు శాంత రంగనాథం. □

రియల్



మనిషికి ఏం కావాలి?

— కొమ్మూరి వేణుగోపాలరావు

10

అదో చిన్న పెంకుటిల్లు. యింటిచుట్టూ చిన్న ప్రహరీ. లోపల యిరువైపులా చిందర వందరగా మొలిచిన మొక్కలు గోడలకు సున్నాలు కొట్టి ఎన్నాళ్ళయిందో అన్నట్లు మసిబారిపోయి వున్నాయి. చూడగా యీ యింట్లో వున్న మనుషులకు వేటి మీదా శ్రద్ధాసక్తులున్నట్లు లేవు

"రా" అన్నాడు శ్రీకాంత్ లోపలకు నడుస్తూ.

అతని వెంటనే చెయ్యి కట్టుకుని నడిచాను. గుమ్మందాకా వెళ్ళాక నెమ్మదిగా నా చేతినుండి చేతిని తప్పించుకుని, జాగ్రత్తగా తలుపు తట్టాడు.

జరిగిన కథ :

సునీతికి చిన్నతనం నుంచీ సాహసకృత్యాలంటే ఇష్టం. హఠాత్తుగా యాక్సిడెంట్‌లో సునీతి తండ్రి చనిపోయాడు. తల్లితోసహా పెదనాన్న పంచన చేరింది సునీతి. సునీతి తల్లి ఆ ఇంట్లో పనిమనిషిలా చూడబడుతోంది. సునీతి తల్లి తనను బలవంతం చేయబోయిన బావ బారినుండి తప్పించుకొనే ప్రయత్నంలో అతని ప్రాణం పోయింది. జైల్లోనే జబ్బుచేసి మరణించిందామె. సునీతిని నారాయణమ్మ ఆదరించింది. పొరుగింటి కృష్ణమూర్తి దంపతులు సునీతిని సర్కస్ చూపిస్తామని తీసి కెళ్ళారు. దారిలో కాఫీ త్రాగిన తర్వాత సునీతికి కళ్ళు తిరిగినట్లనిపించింది సునీతిని మోసంచేసి తీసుకుపోయి, ఆమెను అనుభవించ ప్రయత్నించాడు కృష్ణమూర్తి. కృష్ణమూర్తి బారినుంచి తప్పించుకుని పారిపోతున్న సునీతిని ఆదుకొన్నారు రాజారావు గారు. పిల్లల్లేని రాజారావుగారు సునీతిని దగ్గరుంచుకొని చదివిస్తున్నారు. సునీతి కాలేజి చదువులో ప్రవేశించింది. రాజారావుగారికి వేరే మరో భార్యా, సంసారం ఉన్న దన్న విషయం తెలిసి ఆయనంటే అసహ్యం కలిగింది సునీతికి. కాని రాజారావు ఏ పరిస్థితులలో తాను అలా చేయవలసి వచ్చిందో చెప్పినప్పుడు ఆయనలోని మంచితనం తెలిసొచ్చింది సునీతికి. మద్రాసులో క్రికెట్ మాచ్ చూడటానికి వెళ్ళినప్పుడు శ్రీకాంత్‌తో పరిచయమయింది సునీతికి. వీరిద్దరిమధ్య చనువేర్పడింది నారీద్వేషి అయిన తన ప్రాణస్నేహితుడు విశ్వందగ్గరకు సునీతిని తీసి కెళ్ళాడు.

"ఎవరు?" లోపలనుండి కటువుగా ఓ కంఠస్వరం వినిపించింది.

ఒక్కసారిగా శరీరం గగుర్పొడిచినట్లయింది.

శ్రీకాంత్ చెప్పిన భయంకర స్వరూపం కళ్ళముందు మెదిలినట్లయింది.

"ఏయ్ మిస్టర్" అన్నాను యిహ కోపం ఆపుకోలేక. "మనిషిలా మాట్లాడు. ఏమిటా ప్రేలాపన?"

నావంక కసిగా, అసహ్యంగా చూశాడు. అతని వాలకం చూస్తే అప్పటికే బాగా తాగినట్లు తెలుస్తోంది.

"శ్రీకాంత్ నా వారు. అతని జీవితాన్ని అన్నివిధాలా శాసించే హక్కు నాకుంది "

నాలో పంతం చెలరేగింది. "శ్రీకాంత్‌ని నీలాంటి రాక్షసుల బారినుండి రక్షించి తీరతాను" అన్నాను రోషంగా.

అతను నవ్వాడు. ఆ ఏమినవ్వు అది? అతన్నెంత అసహ్యించుకుంటున్నా, ఆ నవ్వులోని ధ్వనితరంగాలు మనిషిని కుదిపేటట్లు చేస్తున్నాయి.

"నువ్వా? శ్రీకాంత్‌నా? నానుంచా? నీలాంటి వందమంది కలసినా ఆ పని చెయ్యలేరు."

"కాని నేను సునీతిని "

"నేను విశ్వాన్ని."

"అలాగా?" అంటూ శ్రీకాంత్ వైపు తిరిగాను. "రా శ్రీకాంత్. పోదాం" అన్నాను.

"శ్రీకాంత్! వెళ్ళకు "

"శ్రీకాంత్! వస్తావా? రావా?"

అతనేం మాట్లాడలేదు. అతని ముఖంలో ఏ భావముందో చెప్పటం కష్టం. నిరుత్తరుడై చూస్తున్నాడు.

నా కర్థమయింది. నా అహం నిర్దాక్షిణ్యంగా తునాతునకలై పోయినట్లయింది. ఇహ అక్కడ ఒక్క క్షణం వుండలేకపోయాను. గిరుక్కున వెనక్కు తిరిగి బయటకు వచ్చేశాను.

బయటంతా చీకటిగా వుంది. ఈ పేటలూ, ఈ వీధి నాకు కొత్త. మునుపెన్నడు రాలేదు అయినా లెక్కచెయ్యకుండా గబగబ నడుస్తున్నాను. కొంతదూరం పోయాక మెయిన్ రోడ్ వచ్చింది. అటూ యిటూ చూస్తున్నంతలో ఓ ఆటో ఖాళీగా వస్తూ కనిపించింది. దాన్ని ఆపి, కూర్చుని యిల్లు చేరాను.

శరీరమంతా ఉద్రేకం పొంగుతూ వేడెక్కిపోయింది. మనస్సు కుతకుతలాడిపోతోంది.

అమ్మ వచ్చి భోజనానికి పిలిచింది.

"ఆకలి లేదమ్మా."


"కొంచెం తిందువుగాని రామ్మా."

"వద్దమ్మా! ప్లీజ్!"

అమ్మ నా వంక జాలిగా చూసి వెళ్ళిపోయింది.

సుభాషితాలు

నువ్వు ఎక్కదలచుకొన్న రైలు ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు—ఆరుద్ర.



"రహస్యమేంలేదు. పబ్లిగ్గానే కలుసుకుంటున్నాం. తిరుగుతున్నాం. ఎటొచ్చీ మీ గొడవలో మీ రుండటంవల్ల మీకు తెలియటంలేదు."

"ఓహ్! నన్నే దెప్పి పొడుస్తున్నావా! కావియి "

"ఎంతవరకూ వచ్చింది మీ వ్యవహారం?"

"ముద్దులు పెట్టుకోటంవరకూ వచ్చింది?"

"హాయ్! వెరీ స్వీట్ శ్రీకాంత్ చాలా ఛార్మింగ్ పర్సనాలిటీ గోఎహెడ్."

"మీ పటౌడీ కూడా ఛార్మింగేలే. కంగ్రాట్స్."

"థ్యాంక్యూ "

ఈ కాలం పిల్లల సంభాషణలన్నీ యిలాగే వుంటాయేమో. డ్యాషింగ్ నేచర్, హఠాత్తు నిర్ణయాలు, విచ్చలవిడి వ్యాఖ్యానాలు. అతిధోరణులూ—యీ యుగధర్మ మనుకుంటాను.

సాయంత్రం గేటుదగ్గర శ్రీకాంత్ తారట్లాడుతూ కనిపించాడు.

"సునీతీ!" అంటూ వెంట పడ్డాడు.

"ఏయ్! మిస్టర్! నన్ను ఫాలో అవటం మానెయ్యి."

"మానను. మానలేనని రాత్రంతా ఆలోచించి తెలుసుకున్నాను."

హఠాత్తుగా ఆగాను. అతని కళ్ళలోకి చూశాను.

"చూడూ! నీకేం కావాలి?"

తడుముకోకుండా జవాబు చెప్పాడు. "నువ్వు! అతన్తో తెగతెంపులు చేసుకో."

"వద్దు సునీతీ! అంతమాటనకు. అతను నా ప్రాణస్నేహితుడు, గురువు, అన్న, దైవం "

"ఎందుకని? ఎందుకని అవన్నీ నీకయినాయి?"

"చెప్పమంటావా?" అన్నాడు. "ఈ రోడ్డుమీద కాదు. ఎక్కడికైనా వెళ్ళి కూర్చుందాం రా "

సరే అని ఒప్పుకున్నాను. అతను కారెక్కడ వొదిలిపెట్టి వొచ్చాడో తెలీదు. నేను సైకిలు పట్టుకుని నడుస్తూండగా నాకూడా వచ్చాడు. ఇద్దరం పబ్లిక్ గార్డెన్స్‌కి వచ్చాం.

ఓ మూలకువెళ్ళి లాన్స్‌లో కూర్చున్నాం.

"విశ్వం నాకంటే రెండు మూడేళ్ళు పెద్ద. వాళ్ళ కుటుంబానికీ మా కుటుంబానికీ, మొదట్నుంచీ ఎంతో సన్నిహితత్వం వుండేది. విశ్వానికి ఓ తమ్ముడు రవి అని వుండేవాడు. రవీ, నేనూ ఒక యీడువాళ్ళం. అయినా విశ్వం మాతో ఎంతో కలగలుపుగా, ఆప్యాయంగా వుండేవాడు.

"ఓరోజు మేము ముగ్గురం కాలవగట్టుకు ఆటలకు వెళ్ళాం విశ్వం వద్దని ఎంత వారిస్తున్నా రవీ, నేనూ ఆకతాయి తనానికి నీళ్ళలో దిగాం. ఏంజరిగిందో తెలుసుకునేటంతలో యిద్దరం ఒకేసారి కాలుజారి ప్రవాహవేగానికి కొట్టుకుపోతూ మునిగిపోసాగాం. విశ్వానికి యీతవచ్చు. అతను కాలవలోకి దూకటం నాకు కనిపించింది. కాని యిద్దర్ని రక్షించటం అతనికి సాధ్యమా? నాకంటే రవి అతనికి అందుబాటులో వున్నాడు. సొంత తమ్ముడు. అందుకోమన్నట్లు అన్నకేసి చేతులు చాస్తున్నాడు. రవి అతనికి చిక్కాడు. ఏమాలోచించుకున్నాడో చేతుల్లోకి వచ్చిన తమ్ముడ్ని వొదిలేసి నావైపుగా వచ్చాడు. నన్ను రెండుచేతుల్లో దొరక పుచ్చుకుని వగరుస్తూ ఒడ్డుకు తీసుకొచ్చాడు.

"తర్వాత అతను చెప్పిన కారణం ఏమిటంటే విశ్వం తలిదండ్రులకు యిద్దరు కొడుకులున్నారు. కాని నేను ఒక్కడ్నే కొడుకుని. అందులో చిన్నతనాన్నే తల్లిని పోగొట్టుకున్నవాడ్ని. నేను లేకపోతే నా తండ్రి బ్రతుకు శూన్య మయిపోతుంది లిప్తపాటులో యివన్నీ ఆలోచించి రవిని త్యాగంచేసి నన్ను రక్షించానని చెప్పాడు.

"అతని నిజాయితీకి త్యాగబుద్ధికీ ఆశ్చర్యపోయాను. అప్పట్నుంచీ అతనంటే నాకు ఆరాధన, గౌరవం మొదలయినాయి. చిత్రమేమంటే అతని తల్లి ప్రవర్తనలో మాత్రం విపరీతంగా మార్పువచ్చింది. ఆమె అతన్ని విపరీతంగా ద్వేషించసాగింది. కొన్నాళ్ళ కతని తండ్రిపోయాడు ఆ తర్వాత ఆమె అతన్ని అనేక చిత్రహింసల పాలుచేసింది.

"మేమిద్దరం పెరిగి పెద్దవాళ్ళమయినాము. అతని తల్లికూడ పోయాక అతను సర్వ స్వతంత్రుడయాడు.

సుభాషితాలు సాహిత్యం ద్వారా సంస్కారానికి పూనుకున్న రచయితమొదట తన్నుతాను పరీక్షించుకొని తన నిజాయితీ, శీలం, వ్యక్తిత్వం పట్ల నమ్మకం కల్గిన తరువాత అందుకు అర్హుడు. —గోపీచంద్.



"మా నాన్నగారు అతన్ని విపరీతంగా అభిమానించేవారు. ఓసారి వ్యాపారంలో మా నాన్నగారు విపరీతంగా నష్టపోయి, యించుమించు దివాలా తీసేస్థితిలో వున్నప్పుడు, యీ సంఘంలో ఆయన నమ్మిన మనుషులూ, బంధువులూ అందరూ ఆయన్ని వొదిలేసి వొంటరివాడై పోయినప్పుడు తన ఆస్తంతా తాకట్టుపెట్టి అడ్డునిలిచాడు. ఆ సంఘటనవల్ల మా నాన్నగారైతే ఒడ్డున పడ్డారుగాని, అతను ఎంత పోగొట్టుకున్నాడో ఎవరికీ తెలియదు.

"అతని పట్ల నాకు వ్యక్తిపూజ పెరిగిపోయింది. ఒక్కొక్కసారి ఒక వ్యక్తి పట్ల ఆరాధన పెంచుకోవటానికి కారణాలే అక్కర్లేదు. అతని ప్రవర్తనలోని అనేక ఆకర్షణలు, అనేక కోణాల్నుంచి ఆకట్టుకుంటూ వుంటాయి.

"విశ్వం మాట జవదాటలేకపోవటం, అతనికి ఎదురు నిలబడలేకపోవటం నా కలవాటయిపోయింది.

"మా నాన్నగారు పోయాక అతను నాకు మరీ ఆప్తుడైపోయాడు.

"ఈ మధ్యలో చాలా సంఘటనలు జరిగాయి. అతను పెళ్ళి చేసుకోవటం, కొన్నాళ్ళకు పెళ్ళాం చనిపోవటం వాటిల్లో కొన్ని. అతను జీవితంనుంచి ఏంపొందాడో,

రైతు రాజులకు జేజేలు!

ఆహారధాన్యాలను అపారంగా పండించే ఆంధ్రప్రదేశ్ దక్షిణాది ధాన్యాగారంగా ప్రసిద్ధిచెందింది. చెఱకు, పొగాకు, నూనెగింజలు, మిరపవంటి పంటల ఉత్పత్తిలో మనది మిగులు రాష్ట్రం. ఇక ధాన్యం ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశం అంతటికీ అగ్రభాగాన నిలిచింది. అనేక సంవత్సరాలుగా ఆహారోత్పత్తికి అధికతరం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో అపారంగా కృషి జరుగుతున్నది. 20 సూత్రాల కార్యక్రమంలో 50 లక్షల హెక్టార్ల అదనపు సాగు లక్ష్యంగా నిర్ణయించారు. దీనికి మనవంతు చేయడానికి అవిరళంగా కృషి జరుగుతున్నది.

1965 లో అధిక దిగుబడినిచ్చే వరివంగడాలను చేపట్టడంద్వారా దేశం అంతటికి మన రాష్ట్రం మార్గదర్శకమయింది. మేలురకం విత్తనాలను వినియోగించేటట్లు చూడడానికి నిరంతర నిర్విరామకృషి జరిగింది. 'జయ', 'సోనా', రత్న', 'జగన్నాథ్', 'ఆర్. పి. 193' వంటి వరి రకాల పేర్లు ఇటీవల కాలంలో ఇంటింటా బహుళ ప్రచారంలోకి వచ్చాయి.

1950-51 లో 40.30 లక్షల టన్నులు ఉన్న ఆహారధాన్యాల ఉత్పత్తి 1964-65 నాటికి 77.04 లక్షల టన్నులకు, 74-75 సంవత్సరంలో 90.86 లక్షలకు చేరుకుంది. 1976-77 లో కోటి టన్నులవరకు వుంటుందని అంచనా. అదే విధంగా సేద్యపు భూమి విస్తీర్ణం 1951 నుంచి 1974-75 వరకు రమారమి 12.4 శాతం పెరిగింది.

కార్యదీక్షతో కర్తవ్య పరాయణతతో ఆహార రంగంలో దిగుబడులను ద్విగుణీకృతం, త్రిగుణీకృతం చేస్తున్న రైతురాజులకు జేజేలు! భారతజాతి వీరికి ఎంతో ఋణపడివుంది.

21/76-77

డైరెక్టర్, సమాచార, పౌరసంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ఏం పోగొట్టుకున్నాడో నాకు తెలీదు త్రాగుబోతూ, నారీద్వేషిగా మాత్రం మారటం నాకు తెలుసు."

ఇవన్నీ విన్నా నాకు విశ్వం అంటే సానుభూతి ఏర్పడలేదు అతనిపట్ల ఏహ్యతా తగ్గలేదు

"అతను రోజుకో ఆడపిల్లని మారుస్తూ వుంటాడా?" అనడిగాను.

"అతను ఆడవాళ్ళపట్ల అలాంటి భావం వ్యక్తపరుస్తాడు గాని, అలా ఆచరించటం ఎప్పుడూ చూడలేదు "

"ఏమయినా అతనిపట్ల నా అభిప్రాయానికి ఎదురులేదు. నువ్వు అతన్నుంచి విడిపోతేనే నేను నీకు దగ్గరవటం జరిగేది."

"జరగని విషయాలపట్ల నీకంత పట్టుదల దేనికి?"

"నువ్వేం చెయ్యగలవు అతను నాపట్ల సుముఖంగా లేనప్పుడు నా సామీప్యాన్ని ఎలా కోరుకొనగలవు? అతనిమాట జవదాటలేనివాడివి నన్నెట్లా పొందగలవు?"

"అతన్ని ప్రసన్నంచేసుకుని నిన్ను సాధించుకుంటాను."

నేను తల అడ్డంగా త్రిప్పాను. "అతని దయాభిక్ష నీ కవసరమేమోగానీ, నేనా హీనస్థితికి దిగజారలేదు నువ్వతని స్నేహాన్ని త్రెంచుకోలేనప్పుడు నీకూ నాకూ గుడ్ బై" అంటూ లేచినిలబడి వెళ్ళిపోసాగాను.

అతను వెనకనుంచి "సునీతీ! సునీతీ." అని పిలుస్తున్నాడు వినిపించుకోకుండా వచ్చేశాను.

11

తర్వాత శ్రీకాంత్ నన్ను కలుసుకునేందుకు చాలాసార్లు ప్రయత్నించాడు. ఎక్కడా అవకాశం యిచ్చేదాన్నికాదు. ఇహ అతన్ని మరచిపోవటం ఉత్తమమను కున్నాను. జీవితంలో యిదివరలో ఎన్ని కష్టాలుపడినా, చిన్నతనంలోనే నాఅన్న వాళ్ళందర్ని పోగొట్టుకున్నా యింత వంటరితన మెప్పుడూ అనుభవించలేదు గుండె అంతా బరువెక్కిపోయినట్లు, దిగులుతో నిండిపోయినట్లు, నిద్రనుంచి ఉలికిపడి లేచి నట్లు ఎలాగో వుండేది. ఒక్కోసారి భోరుమని ఏడ్చేయ్యాలని వుండేది

ఈ వ్యాపకాలన్నీ మరిచిపోయి మనసు చదువుమీద నిమగ్నం చెయ్యటానికి ప్రయత్నించాను. నావల్ల కాలేదు పుస్తకం చేతిలో పట్టుకుని పేజీలు తిరగేస్తే ఏమాత్రం ఏకాగ్రత కుదిరేదికాదు.

ఓ సాయంత్రం కాలేజినుంచి వచ్చి ఏమితోచక అలా సైకిలేసుకుని బయల్దేరాను

ఏవేవో ఆలోచనలు ముసురుకుంటూంటే ఎంతదూర మొచ్చానో నాకే తెలియ లేదు. వెనకనుంచి ఏవో నవ్వులు వినిపించేసరికి యీ లోకంలోకి వచ్చి బ్రేక్ వేశాను. ఊరికి ఎంత దూరమున్నానో తెలియదు. ఇరువైపులా చిన్న చిన్న గుట్టల్లా, ఎగుడు దిగుడు కొండలతోవుంది తల వెనక్కి త్రిప్పేసరికి నలుగురు యువకులు సైకిళ్ళ మీద కూర్చుని కనిపించారు. అంతకుమించి కనుచూపుమేరలో ఎక్కడా మనుష్య సంచారం కనబడలేదు.

వాళ్ళని చూస్తేనే పచ్చి రౌడీలని బోధపడిపోయింది.

అక్కడనుంచి వెనక్కి మళ్ళుదామని సైకిలు త్రిప్పబోయాను.

వాళ్ళకి లీడర్‌లా కనిపించే ఒకడు గబుక్కున సైకిలు ముందుకు దూకించి నా సైకిలు కడ్డంగా పెట్టాడు

అతని వెనకనే మిగతావాళ్ళు చుట్టూ వలయంలా సైకిళ్ళు పేర్చారు.

"ఏయ్ పిల్లా! ఎక్కడ్నుంచి?" మొదటివాడు యీలవేసి పొగరుగా అడిగాడు.

"నీ నెత్తిమీదనుంచి. అడ్డులే"

"అబ్బో! కూత చాలా వుందే. పట్టండిరా ఓ పట్టు. దీని అంతు చూద్దాం."

వాళ్ళలో ఒకడు సైకిలుదిగి నా దగ్గరకువచ్చి "ఏదీ! నీచెంప లెంత మెత్తగా వున్నాయో చూడనీ" అంటూ నా బుగ్గలమీద చెయ్యివేసి నిమరబోయాడు.

మరుక్షణంలో అతని చెంప ఛెళ్ళుమంది.

"అబ్బో, యిదెవరో కరాటే ఫైటరులా వుందిరోయి" అంటూ ఇంకొకడు నామీదకు వచ్చాడు.

అతన్ని ఎదుర్కొనటం ఎలాగా అని ఆలోచిస్తున్నంతలో ప్రక్కనుంచి యింకొకడు నా సైకిలుని ఓ తన్ను తన్నాడు ఎంత నిలద్రొక్కుకుందామన్నా లాభం లేకపోయింది సైకిలుతో సహా క్రింద పడిపోయాను.

కళ్ళు చీకట్లు క్రమ్మినట్లయింది. నలుగురూ వికటాట్టహాసం చేస్తూ ముందు కొస్తున్నారు.

ఇంతలో ఎక్కడినుంచో "ఏమిటది?" అన్న కటువైన స్వరం వినిపించింది. తల త్రిప్పి చూసేసరికి ఈ గలాభా విని, ఆ రాళ్ళ చాటునుంచి ఎప్పుడొచ్చాడో ఓ ఆజానుబాహుడైన వ్యక్తి కనిపించాడు ఆ వ్యక్తి విశ్వం

"ఏమిటి? ఆ అమ్మాయిమీద దౌర్జన్యం చేస్తున్నారా?"

"మా యిష్టం. నువ్వెవడివిరా అడగటానికి?"

"నేనెవర్నో చూపిస్తా నుండు" రీవిగా ముందుకొచ్చి ఆ మాట అన్నవాడిని, గింజుకుంటున్నా లెక్కచెయ్యకుండా రెండు చేతుల్తో దొరకపుచ్చుకుని అవలీలగా క్రిందకు గిరాటేశాడు.

ఆ మనిషి "బాబోయ్!" అని మూలిగి, నడుము విరిగిపోయినట్లు క్రిందపడి చాపచుట్టలా కదలక మెదలక వుండిపోయాడు



"వరేయ్! వీడ్నో పట్టు పడదాం రండిరా!" అంటూ మిగతా ముగ్గురూ ఒక్కుమ్మడిగా అతనిమీద పడ్డారు.

"ఛట్ ఛట్ ఛట్ " ఏం జరిగిందో తెలుసుకునేలోపలే ముగ్గురూ తల ఓ దిక్కునా క్రిందపడి దొర్లసాగారు.

వాళ్ళవంక చూడనుకూడా చూడకుండా అతను నావైపుకి నడిచివచ్చాడు

"సైకిలు తీసుకో. ఊరు వచ్చేవరకూ దిగబెడతాను."

"నాకేం అక్కర్లేదు నీ దార్న నువ్వు వెళ్ళు" అని అరవాలనిపించింది. కాని యిందాకటి సంఘటన గుర్తుకొచ్చి ధైర్యం లేకపోయింది

మారు మాట్లాడకుండా సైకిలు తీసుకుని నడవసాగాను మనసు అవమానంతో కుతకుతలాడిపోతున్నా, చేసేదేముంది?

కొంతదూరం పోయేసరికి బాగా చీకటి పడిపోయింది. ఆకాశం మేఘావృతమై రివ్వున గాలికూడా విసరసాగింది

"గాలివాన వచ్చేలా వుంది. ఊరింకా చాలాదూరంవుంది ఈ లెక్కన చేరుకోలేం. నేను సైకిలు త్రొక్కుతాను నువ్వు వెనక కూర్చో "

చిన్ననాడు నేను సైకిలు నేర్చుకున్న మొదటిరోజు సంఘటన మనసులో మెదుల్తోంది.

ఆలోచిస్తూ నిలబడ్డాను.

"కూర్చో" అతని కంఠం గర్జనలా వినిపించింది.

నా అంగీకారంకోసం చూడకుండానే సైకిలు చేతుల్లోకి తీసుకున్నాడు చేసేదేముంది? మెదలకుండా వెనక ఎక్కి కూర్చున్నాను.

అతను సైకిలుమీద కూర్చుంటే ఎలకను వాహనంగా చేసుకుని వినాయకుడు విశ్వమంతా చుట్టివచ్చినట్లు వుంది.

కొంతసేపటికి పెద్దపెట్టున గాలివాన వచ్చేసింది.

ఆ గాలికి నే నెగిరిపోతానేమో నన్నట్లు సీటుని గట్టిగా పట్టుకు కూర్చున్నాను.

వానకి యిద్దరం తడిసిపోతున్నాం.

వెన్నులోంచి చలి పుట్టుకు వస్తున్నది. చలికి గజగజమని వణికిపోతున్నాను. చెవుల్లోంచి వెచ్చగా ఆవిరి. కళ్ళు మసకలు క్రమ్ముతున్నాయి.

అతను వాయువేగంతో సైకిలు త్రొక్కుకు పోతున్నాడు.

పడిపోతానన్న భయంతో నా రెండుచేతులూ అతని నడుంచుట్టూవేసి గట్టిగా పట్టుకున్నాను. (సశేషం)



ఆకాశం మొహాన్ని చాటేసింది. నల్లని మబ్బులు ఆక్రమించడంచేత ఆకాశం కాటుక ముద్దలా వుంది. మెల్లగా చెలరేగిన చల్లగాలి తీవ్రరూపాన్ని ధరించింది అంచేత చెట్లు, ఆకూ రెమ్మా ఒకపై దిక్కులేక అల్లాడిపోయే మనిషిలా వూగిపోతున్నాయి.

ఫెళఫెళమని ఎక్కడో ఉరుము గుండెలు పగిలేలా ఉరిమింది దాని వెనకే కత్తిలాంటి మెరుపొకటి క్షణకాలం కళ్ళు పోయేలానూ మెరిపింది.

ఆ వాతావరణాన్ని చూసి వెంకటేశం

దిగులు పడ్డాడు "ప్రయాణం సరిగా సాగుతుందో లేదో!" నని.

లారీ లోడు చేసుకొని వచ్చింది.

పండగరోజులు కావడంచేత బస్సులకీ, రైళ్ళకీ ఎక్కడా ఖాళీలేదు. ముందే అనుకుంటే ఏ బస్సుకో టిక్కట్టు రిజర్వు చేసుకొనేవాడు వెంకటేశం.

అనుకోకుండా అన్నయ్య దగ్గరనుంచి ఉత్తరం రావడంతో బయలుదేరాల్సి వచ్చింది

"అమ్మకి ఆరోగ్యం సరిగాలేదు. నిన్ను చూడాలని ఆరాటపడుతోంది కనక వెంటనే బయల్దేరి వస్తావని ఆశిస్తాను" ఉత్తరంలోని సారాంశం అది.

జేబులోంచి ఉత్తరాన్ని తీసి మళ్ళీ ఓ సారి చదువుకొని తిరిగి జేబులో పెట్టుకొన్నాడు వెంకటేశం.

వెంకటేశం సిగరెట్టు ముట్టించాడు. డ్రైవరు లారీకంపెనీ బ్రోకరుదగ్గర రసీదులు, డబ్బు తీసుకుంటున్నాడు.

వాన మొదలైంది. మొదలుపెట్టడమే పెద్ద చినుకులతో ప్రారంభం అయింది వాన.

వెంకటేశం చిరాకుపడ్డాడు. వేరే శలవులేని కారణంగా పండగ కొచ్చిన సెలవుల్ని ఆసరా చేసుకొని బయల్దేరాడు. లేకపోతే ఈ దిక్కుమాలిన వాతావరణంలో బయల్దేరేవాడు కాదు. అద్దెగదిలో ఓ పెగ్గు పుచ్చుకొని ముసుగుతన్ని పడుకొనేవాడు.

"ఎక్కండి బాబూ," క్లీనరు చెప్పాడు. పరుగెత్తుకెళ్ళి ఎక్కేశాడు. లారీ ఆఫీసులోంచి బండి ఎక్కేసరికే తడిసిపోయాడు వెంకటేశం. కర్చీఫ్‌తో మొహాన్ని తుడుచుకొన్నాడు.

"జాగ్రత్తగా పోరా కృష్ణా," చెప్పాడు లారీకంపెనీ బ్రోకరు.

డ్రైవరు నవ్వేసి—"నా సర్వీసులో ఇదో లెక్కటరా సీతయ్యా." అని బండెక్కి అగరొత్తులు వెలిగించి దేవుడికి దణ్ణం పెట్టుకొని బండి స్టార్టుచేశాడు. లేలెండు లారీ పెనుగాలితో కూడిన వర్షంలో భూతంలా అరుస్తూ కదిలింది.

ఓ పక్క క్లీనరు, రెండోవైపున డ్రైవరు మధ్యగా కూర్చున్నాడు వెంకటేశం.

వర్షం జల్లు లోపలికి కొట్టకుండా అటు ఇటు పట్టాలు దింపేశాడు క్లీనరు. టక్ టక్‌మని శబ్దంచేస్తూ విండోస్క్రీన్ పైన వైపర్స్ అటూ ఇటూ కదులుతున్నాయి. రోడ్డుపైన పారుతోన్న నీళ్ళని సర్రున కోసుకొంటూ లారీ రోడ్డుపైన జారుతోంది.


కరెంట్ ఆఫ్ అయినట్టుంది. రోడ్డు కూడా చీకటిగా వుంది లారీ హెడ్‌లైట్ల కాంతి రోడ్డుపైన పారుతోన్న నీళ్ళపైన పడుతోంది.

వెంకటేశానికిలా లారీలో ప్రయాణం కొత్తేమీ కాదు ఒకసారిలాగే ప్రయాణం చేసినందుకు అతన్ని తండ్రి చాలామందలించాడు.

తండ్రి గుర్తురాగానే అతనికి ఏడుపొచ్చింది

ఈ లోకంలో ఒంటరిగా విసిరేయబడిన ఓ అనామకుడిగా అనిపించి మనసు విలవిల్లాడిపోయిందతనికి.

వెంకటేశం అంటే అతనికి తండ్రికి



వల్లమాలిన ఇష్టం. ఆయన వున్నాడన్న ఓ మొండి ధైర్యం అతనికుండేది. వెంకటేశం మధ్య తరగతికి చెందిన వాడే అయినా, అతనికి ఏవిధమైన లోటునీ తెలీనీలేదు అతని తండ్రి చౌదరి.

వెంకటేశాన్ని లాయర్ని చెయ్యాలని చౌదరి కోరిక. ఆ కోరికతో అనేకమైన కలలు కన్నాడాయన తండ్రి కోరిక తెలిపిన చిన్నన్నయ్య నారాయణ నవ్వి అనేవాడు.

"నువ్వెప్పుడో జడ్జివై పోతావురా. అప్పుడు నీ చేతికింద పని చెయ్యాల్సి వస్తుంది," అని

నారాయణ కోర్టులో బెంచిగుమస్తాగా పని చేసేవాడు. చిన్నన్నయ్య ఆ కారణంగా ధనుర్వాతానికి గురై చచ్చిపోయాడు. వెంకటేశం అంటే నారాయణకి చాలా ఇష్టం. కాలేజీ శలవుల్లో వచ్చి వెంట తీసుకెళ్ళి బట్టలవీ కొనిచ్చేవాడు చిన్నన్నయ్య పనిచేసిన నందిగామ నూజివీడు వెంకటేశం రెండు సార్లు వెళ్ళాడు. చేసింది చిన్న ఉద్యోగమే అయినా చాలా పలుకుబడిని పెంచుకొన్న మనిషి నారాయణ.

వెంకటేశం తండ్రి కలల్ని నిజం చేయబోయిన తరుణంలో ఆయన వెంకటేశాన్ని మోసంచేసి, ఈ ప్రపంచంలో వున్న అన్ని బంధాల్నుంచి విముక్తిపొంది పారిపోయాడు. దాంతో అతన్ని ఎవరూ సరిగా గైడ్ చేయని కారణంగా హైదరాబాదులో వుంటున్నాడు పత్రికారచయితగా స్థిరపడ్డాడు.

లారీ కీచుమని శబ్దంచేస్తూ ఆగింది. వెంకటేశం ఈ లోకంలో పడ్డాడు.

వర్షం కురుస్తూనే వుంది. క్లీనరు ఏదో

రశీదు పుస్తకం తీసుకొని లారీలోంచి దూకి పాకలావున్న ఏదో ఆఫీసులోకి వెళ్ళాడు. అది చెక్‌పోస్టు. డ్రైవరు సిగరెట్ వెలిగించి వెంకటేశంకేసి చూశాడు. సరిగా అదే సమయంలో డ్రైవర్ని పలకరించారు. వెంకటేశం కూడా తలతిప్పి చూశాడు.

"పది గంపలు, నలుగురు మనుషులున్నారు. తీసుకెళతావా?"

"వర్షం కురుస్తుంటే ఎక్కడెక్కతారు?" డ్రైవర్ అడిగాడు

"లేటరే. వాళ్ళు వానలో తడుస్తూ కూర్చోగలరు "

"ఎంతిస్తారేమిటి?"

"మనిషికైదు రూపాయలు నంది గామ దిగుతారు."

"మనిషికి పదిమ్మను."

"అన్యాయం గురూ!"

"నీకేరా సన్నాసి, చెప్పడంకాదు. ఎవడన్నా పట్టుకుంటే నా లైసెన్సు ఊడుతుంది."

క్లీనరొచ్చేశాడు.

లారీ తిరిగి కదిలింది.

వెంకటేశం మాట్లాడకుండా రోడ్డుకేసి చూస్తున్నాడు.

నల్లని రోడ్డుపైన వర్షం కురుస్తోంది.

"బండి సరిగా పోద్దంటావురా నర్సిగా?"

"నీ కిదో లెక్కా గురూ, స్పీడెక్కించు."

"వర్షం ఎక్కువగా వుంది. మెల్లగా వెళితేనే మంచిది," అన్నాడు వెంకటేశం.

క్లీనరు నవ్వి—

"మా గురువు డ్రైవింగ్ ఇలాటప్పుడే సూడాలసలు," అన్నాడు.

వెంకటేశం మరో సిగరెట్ తీసి వెలిగించాడు.

లారీ కిటికీలకి పట్టాలు దింపినా సందుల్లోంచి వాన జల్లుతోపాటుగా చలిగాలి కొడుతోంది.

జర్రున జారుతూ, మెలికలు తిరుగుతూ వెళుతోంది లారీ

ఏదో లారీ ఎదురుగా వచ్చి దూసుకుపోయింది

"ఎవడ్రాఆడు బొత్తిగా నూకలున్నట్టులేదు "

"ఎ డి టి 45467 గురు. కోటీశ్వర్రావు బండి "

"నాయాల్ది అడనితెలిస్తే ఓ గుసాయం పిచ్చేవోడ్ని."

"గురూ, నీకు తెలుసా—ఆడి పెళ్లాం లేచిపోయింది."

"కోటిగాడి పెళ్లావేనా?"

"అవును! కోటీశ్వర్రావు బండి మీదుండేవాడే రాములుగాడు. ఆడితో చెక్కేసిందిట."

"ఓనర్నొదిలి లారీ తోలేవాడ్ని పట్టందన్నమాట" డ్రైవరు నవ్వాడు

"డబ్బుంటే సరేటి గురూ, ఎప్పుడూ తాగి తొంగుంటాడు. పిల్లాపాపా లేరు. దానికీ యిసుగెత్తి పోయుంటది."

వర్షం తగ్గలేదు. మెరుపు జిగేలుమని కళ్ళుపోయేలా మెరిసింది అటుపైన గంటన్నరపైగా ప్రయాణం సాగింది. చాట

ప్పల్ దగ్గర ఓ పాకముందు లారీ ఆపేడు డ్రైవర్ కృష్ణ

"భోజనం చేశారా?" అడిగేడు వెంక టేశాన్ని.

"లేదు." అన్నాడు

"పదండయితే?"

అక్కడింకా చాలా లారీలున్నాయి. డ్రైవర్లు, క్లీనర్లు కూర్చున్నారు

అలాంటి చోటులో ఈ లారీలోళ్ళ కోసమే ఈ హోటళ్ళు ప్రత్యేకంగా పెట్టారు.

చెక్క బల్లపైన కూర్చున్నాడు వెంక టేశం.

"ఏముంది?" అడుగుతున్నాడు కృష్ణ.

"మటన్ కుర్మా, చపాతీ, రైస్ "

"నాకు చపాతీ కుర్మా చాలు" చెప్పాడు వెంకటేశం.

"ఏంగురూ!"

కొత్త గొంతు తలెత్తి చూశాడు వెంకటేశం కృష్ణని భుజం తడుతున్నాడు ఎవడో అతనూ డ్రైవర్లానే వున్నాడు?

"ఏవూరేటి లోడు "

"ఏలూరు "

"ఇబ్రహీం పట్నందగ్గర ఏరుపొంగేలా వుంది. జాగ్రత్తగా ఎల్లు "

కృష్ణ మాట్లాడేడు

ఇంకెవడో అంటున్నాడు.

"కార్లు మేడలు వున్నాయని విర్ర ఏగుతారు కానీ, ఆఖరికి అర్ధంతరంగా నస్తార్రా. కంచికర్ల దగ్గర ఫియట్ కారొకటి పచ్చడి పచ్చడయింది."

"ఏక్సిడెంట్ లా అయింది."

'ఎవరో డాక్టరుదట బండి. పెళ్ళి కెళ్ళి వస్తున్నాడన్నారు. నిద్ర కునుకొచ్చి చెట్టుకి గుద్దేశాడు. అంతే! హరీ మన్నాడు."

"పాపం."

"అదే వాడొచ్చి ఏలారీకో గుద్దే దనుకో. జనం ఏమంటార్రా? లారీ డ్రైవర్లు తాగుబోతు వెధవలు, వళ్ళు తెలీదు వెధవలకి అంటారు."

మాటలన్నీ వింటూ నవ్వుతున్నాడు వెంకటేశం.

భోజనం అయింది పక్కనే వున్న చిన్న పాన్ షాపులో పాన్ కొనుక్కుని వేసుకున్నాడు వెంకటేశం. ముగ్గురికి ఏడున్నరయింది? వెంకటేశమే డబ్బు లిచ్చేశాడు.

లారీ తిరిగి కదిలింది. టైం చూశాడు వెంకటేశం

పన్నెండు దాటుతోంది.

"బెజవాడకి చేరేసరికి ఆరవుద్దా?" అడిగాడు

"వాతావరణం సరిగ్గుంటే మూడు గంటల్లో తీసుకెళ్ళేవోడు కృష్ణ." క్లీన రన్నాడు.

"నేనడిగింది ఆరుగంటలకి చేరు తుందా అని "

"ఆ చేరుద్ది "

వెంకటేశాని కసలు ప్రయాణాలంటే తలనొప్పి. సిటీలో కూడా ఎక్కువగా రిక్షాలు, ఆటోలేగానీ, జనంలోపడి బస్సు లెక్కడు. అతనికి చిరాకు.

వెంకటేశానికి జయ గుర్తుకొచ్చింది.

జయ ఏంజిల్లా వుంటుంది, సన్నగా తీగలా నాజుగ్గా, కోమలంగా అదోలా

ఇంకేదోలా, మతిపోయేలా వుంటుంది. బొడ్డుకి కిందగా కట్టిన పల్చని సిల్కు చీర, స్లీవ్‌లెస్ బ్లౌజు, కాళ్ళకి హీల్స్. జడ అల్లకుండా వదిలేసిన అందమైన పొడుగాటి కురులు. కోలమొహం, లేత చెక్కిళ్ళు. గడ్డానికి కుడివైపు చిన్న పుట్టుమచ్చ. ఎత్తైన గుండెలు, తెల్లని భుజాలు. చీర కుచ్చెళ్ళకీ, జాకెట్ కీ మధ్య అందంగా తెల్లగా మెరిసిపోతూ కనిపించే పొట్ట. జయ అనగానే వెంకటేశానికి గుర్తు కొచ్చే రూపం అది.

ఊరొచ్చే ముందు అడిగింది జయ

"మళ్ళా ఎప్పుడొస్తావ్?"

"వారం లోపల."

"అదేం కుదరు. మూడు రోజుల్లో తిరిగిరాకపోతే నేనసలు నీతో మాట్లాడను." అంది.

"నువ్వు మాట్లాడకిపోయినా నేను మాట్లాడతాను."

"నువ్విలాగే అంటూవుండు. నే నెప్పుడో నిన్నొదిలి పారిపోతాను."

"నువ్వు పారిపోలేవు "

"ఏమిటి నమ్మకం."

"నా మనసులో నిన్నెప్పుడో బంధించాను "

"డోన్టాక్ రబ్బిష్."

"రెడ్డి ఏమంటున్నాడు!" అడిగాడు వెంకటేశం.

"నన్ను ప్రేమిస్తున్నాడట "

"నువ్వేమన్నావ్."

"యు ఆర్ ఎ ఫూల్, అన్నాను."

"గుడ్ నాతోనూ చెప్పాడు నీగురించీ తనగురించీ కలిపి ఓకథ రాయమన్నాడు."

"నువ్వేమన్నావ్?"

"అలాగే అన్నాను."

"రాస్తావన్నమాట?"

"నీగురించి కథ తప్పకుండా రాస్తాను. మాటల్లోకంటే కాగితంపైన నా మనసుని పూర్తిగా నీముందు వుంచగలను కనక."

"ఏమని రాస్తావ్?"

"నువ్వే నా ప్రాణమని "

"నేను నీ ప్రాణాన్నికాదు. నువ్వే నా ప్రాణానివి," అంది అతని చుట్టూ చేతులు వేస్తూ తిరిగి అడిగింది

"కథ పేరేం పెడ్తావ్?"

"జయా, మై డార్లింగ్," అన్నాడు. అంటూనే "నేనంటే నీ కెందుకంత యిష్టం," అడిగాడు.

"నీ దగ్గర నాక్కావల్సింది దొరుకుతుందన్న ఆశ" అంది.

"అంతేనా?" అంటూ వెంకటేశం జయ పెదవుల్ని అందుకున్నాడు

"ఇది మొదటి ముద్దు జయా " అన్నాడు వెంకటేశం

"చాలా తియ్యగావుంది ఇదెప్పుడూ మర్చిపోను." అంది జయ, వెంకటేశం కళ్ళల్లోకి చూస్తూ.

"ఇంకెంతకాలం ఆగాలి!" అడిగేడు.

"దేనికి?"

"పూర్తిగా నిన్ను స్వాధీనం చేసుకోడానికి ''

"ఇప్పుడు మాత్రం నీకేం అడ్డు."

"అదికాదు నేనడిగింది. మన పెళ్ళెప్పుడని."

"నాన్సెన్స్? నాకు పెళ్ళిళ్ళపైన నమ్మకం లేదు "

"మరి?"

"మూఢాచారాల పైన నాకు నమ్మకం

లేదని



లేదు. నా కిష్టమైన వాడితో కలిసి జీవించడమే పెళ్ళికింద లెక్క. ముక్కూ మొహం తెలీని ఎవడ్నో తెచ్చి శాస్త్రోక్తంగా పెళ్ళి చేసుకోనేకంటే ఓ మనిషిని పూర్తిగా అర్థంచేసుకొని వాడితో కలిసి జీవించడమే పెళ్ళికింద లెక్క. నీకు నేను కావాలి నాకు నువ్వు కావాలి బస్ అంతే నలుగురు ఫ్రెండ్స్‌ని పిలిచి కొకాకోలా ఇచ్చి ఆ రోజునుంచి మనం కలిసి జీవిస్తున్నామని చెప్పేస్తాం," అంది

జయ భావాలకి వెంకటేశం అచ్చెరువందేడు నిజానికి వెంకటేశానిక్కూడా మూఢాచారాలపైన అంతగా నమ్మకం లేదు మనసులో లేంది కౌగలించుకొంటే వస్తుందా అన్న సిద్ధాంతం అతనిది

లారీ కీచుమని శబ్దంచేస్తూ ఆగింది

"ఏంటిరా?" అడిగాడు డ్రైవరు

"టైర్లో రాయి ఇరుక్కున్నట్టుంది గురూ!" అన్నాడు

"దిగిచూడు"

క్లీనరు నర్సియ టార్చి పుచ్చుకొని దిగాడు లారీ చుట్టూ తిరిగి చిన్న రాయి పట్టుకొచ్చాడు

"రాయే గురూ," అన్నాడు తర్వాత పాత గుడ్డతో విండ్ స్క్రీన్ తుడిచి లోపల కెక్కాడు

వెంకటేశానికి ఆశ్చర్యం కలిగింది వెళుతోన్న లారీలో కూర్చొన్న మనిషికి టైర్లో రాయి ముక్క దిగబడితే ఎలా తెలిసిందో? అదే అడిగితే క్లీనరు నవ్వి,

"రాయి ముక్క నసొదిలేస్తే టైరు బరస్టవుద్ది ఇదంతా అనుభవంతో తెలుస్తది."

సూర్యాపేటకి దగ్గర దగ్గర వెళుతోంది. వాన జోరు తగ్గింది కానీ గాలి వాటు తగ్గలేదు.

మధ్య మధ్య మెరుపులు కత్తుల్లా మెరుస్తున్నాయి. రోడ్డుపైన నీరు వరదలా గారుతోంది. లారీ వెళుతోంది నీళ్ళని తోసుకుంటూ. రోడ్డు పక్క గోతులోకి ఒరిగిపోయిన ఓ లారీని చూసి "ఎవడిదో బండి దిగడిందిరోయ్," అన్నాడు కృష్ణ.

వెంకటేశం ఆలోచిస్తున్నాడు.

"అమ్మ కెలావుందో? ఈ లోకంలో తల్లితండ్రుల్ని మించిన మనుషులెవ్వరూ వుండరు. సాధారణంగా వాళ్ళున్నప్పుడు వాళ్ల విలువతెలీదు. వెంకటేశానికి ప్రత్యక్షానుభవం అది. తండ్రిపోయిన తర్వాత గాని తెలిసిరాలేదు. ఇప్పుడు అమ్మే తనకి సర్వస్వం. ఆమెని దేవుడు కాపాడాలని మనసారా కోరుకొన్నాడు. తల్లికి ఏమన్నా జరిగితే అతను భరించలేడు.

వెంకటేశానికి పెద్ద అనుమానం. తన తండ్రి చనిపోలేదని. ఎక్కడో ఆయన వున్నాడని. తిరిగి తను ఆయన్ని చూడగలనని. జరిగిందంతా ఓ కలని అనుమానం అతనికి.

లారీ హారన్ గట్టిగా మోగింది. నిద్ర ముంచుకొస్తోంది. లేలెండు లారీలో చిన్న సుఖం వుంది. డ్రైవరు వెనకగా పొడుగు పాటి సీటు వుంటుంది. ఓ మనిషి పడుకోటానికి వీలుగా వుంటుంది.

వెంకటేశం మెల్లగా ఆ సీటులోకి మారి పడుకొన్నాడు. అతని కళ్ళ పైకి నిద్ర ముంచుకొచ్చింది.

* * *

వెంకటేశం ఆశ్చర్యపోయాడు. అతనికి ఇల్లు మూర్తీభవించిన శోకంలా కనబడింది. గుండె దడదడ లాడింది. అదురుతోన్న గుండెతో ఇంట్లో అడుగుపెట్టాడు వెంకటేశం.

అమ్మ ఏడ్చి ఏడ్చి నీరసంగా పడుకొనివుంది. అన్నయ్యతో ఎవరో చాలా మంది మాట్లాడుతున్నారు. అక్కయ్య మూల కూర్చుని ఏడుస్తోంది.

ఏమయింది?

వెంకటేశం పరుగెత్తికెళ్ళి తల్లి పక్కలో కూర్చుని కుదిపేస్తూ

"అమ్మా నే నొచ్చేశాను. నీ కెలా వుంది? చూడమ్మా." అన్నాడు. తల్లి కదల్లేదు. అతని మాటలు వినిపించుకోలేదు. తన్నెవరూ చూడ్డంలేదు.

అక్క దగ్గరికి నడిచి పిలిచాడు.

"అక్కా, ఏమిటే, మీరంతా ఎందుకిలా వున్నారు. నామీద కోపమా?"

అతని అక్క శూన్యంలోకి చూస్తోంది. కనీసం తలకూడ తిప్పిచూడలేదు.

అన్నగారు మాట్లాడుతోన్న వేపుకి వెళ్లాడు.

ప్లీడరుగారు, అన్నయ్య ఫ్రెండ్ సాంబయ్య, సూరిగాడు, కరణం. వీళ్ళెవరూ తనని పలకరించలేదు

"అన్నయ్యా." అని పిలిచాడు.

అన్నయ్య మాట్లాడలేదు.


వూర్నుంచి వచ్చినవాడ్ని కనీసం పరామర్శకి కూడ వీళ్ళు పలకరించడంలేదు. అదే నాన్నవుంటే వీళ్ళంతా ఇంత నిరాదరణ చూపేవారా?

బహుశ వీళ్ళకి జయ సంగతి తెలిసి వుండాలి. దాంతో కోపం వచ్చివుంటుంది.

జయ సంగతి వీళ్ళకేం తెలుసు?

స్వీట్ గర్ల్ జయ.

రమ్మని రాసినందుకు, కట్టుబడి వచ్చినందుకు తగిన మర్యాద చేశారు.



చాలు అనుకొన్నాడు వెంకటేశం. అక్కడో క్షణంకూడ వుండ బుద్ధికాలేదు

వెంకటేశం లేచి నించున్నాడు

అదేమిటి నాన్నగారు నాన్నగా రొచ్చారు చిరునవ్వుతో తనని పిలుస్తున్నారు నిజమే. తనను కొన్నదే నిజం. నాన్నగారు చనిపోలేదు అదంతా ఓ కల.

కానీ ఇంట్లో నాన్నగారి ఫొటోకి వాడిపోయిన పూలదండ వుంది

పోలీసు కానిస్టేబుల్ తన బ్రీఫ్ కేస్ తీసుకొస్తున్నాడు

వెంకటేశం అది లారీలో మర్చిపోయాడు కొంపతీసి దానిలో స్మగ్లింగ్ గూడ్స్ లేవుకదా!

పోలీసంటున్నాడు

"లారీ ఏక్సిడెంట్ అయిన చోట దొరికింది బాబు ఇది మీ తమ్ముడుగారిదట"

"లారీ ఏక్సిడెంటా? అయితే తనెలా వచ్చినట్టు!"

"శవాన్ని మధ్యాన్నం ఇచ్చేస్తారు!" చెప్పి వెళ్తున్నాడు పోలీసు బ్రీఫ్‌కేస్ లోంచి వెంకటేశం బట్టల్ని తీసి చూసి అక్కయ్య ఏడుస్తోంది వెంకటేశానికి అయోమయంగా వుంది తండ్రికేసి చూశాడు

తండ్రి చేతులు చాచాడు

"పదబాబూ పద, నువ్వు నా దగ్గర కొచ్చేశావు"

వెంకటేశానికి అర్థం అయింది తనం దరికీ దూరం అయిపోయాడు

"జయా! జయా! పిచ్చి జయ! నిన్ను మోసం చేసి వెళ్ళిపోతున్నాను నన్ను క్షమించు." తనకోసం ఎదురుచూస్తూ వుంటుంది జయ వెంకటేశానికి ఏడుపొచ్చింది. "గుడ్‌బై జయా!" అనుకున్నాడు

వెంకటేశం బావురుమంటూ తండ్రి గుండెలపైన వాలిపోయాడు □

ఆడదాన్ని ఉద్ధరించాలా!

ఎలా? ఎందుకు?

సమయం షికారెళ్ళిన మగవాళ్ళు గూళ్ళకి చేరేవేళ

స్థలం రైల్వేస్టేషను

సందర్భం స్నేహితులకి సెండాఫ్

అప్పుడే సర్కారొచ్చి వెళ్ళిపోయింది లగ్నం అయిపోయిన పెళ్ళిపందిరిలా వుంది ప్లాట్ఫారం ఓవర్ బ్రిడ్జి ఎక్కడం, ఎక్కితే దిగడం మహా ఎలర్జీ మా ఫ్రెండుకి మేము ఊళ్ళోకి వెళ్ళాలంటే మూడు ప్లాట్ఫారాలు దాటాలి మరంచేత అతన్తోపాటు నేనూ రైలు పట్టాలు క్రాస్ చేస్తూ నడవక తప్పలేదు ఆఖరి ప్లాట్ఫారం అవతల ఓ ఆగిన రైలుంది చుట్టూ చీకటి బహుశా అది మర్నాటి వరకు బైల్దేరదేమో' ఇంత చీకట్లో యీ రైలుకి ప్రదక్షిణం చెయ్యడం ఎందుకు? ఏదో ఓ పెట్టెలో యిట్నుంచి ఎక్కి అట్నుంచి దిగేద్దాం అన్నాడతను ప్లాట్ఫారం లేనిచోట రైలెక్కడం ఆడవాళ్ళకి కష్టం అయినా పరువుకోసం సరేనన్నాను

ముందుగా అతనే ఎక్కేడు

"పదిహేను రూపాయలు" అంది పెట్టెలోని ఆడగొంతుక

ఎక్కబోతున్న నా కాలు భయంతో బిగుసుకుపోయింది

రైల్లో కూడా దయ్యాలుంటాయా?

"పదండి ఓవర్ బ్రిడ్జ ఎక్కేద్దాం" అంటూ అతను గాభరాగా దిగేసేడు

దూరంగా ప్లాట్ఫారం మీదున్న లైట్ల వెల్తురు కిటికీలోంచి పడినందువల్ల ఆ పెట్టెలో ఏవో ఆకారాలు తిరుగుతూ దయ్యాల నీడల్లా కనిపించేయి

కొన్ని జతల గాజుల గలగల, వాటి వెనక నవ్వులు వినిపించేయి వా వెనక

నాకు సంగతి అర్థం అయింది అందులో నీరజ వుంది నిర్మల కూడా వుండే వుంటుంది సుందరీ, సుశీలా, మరకతం వగైరా

అది ఆగివున్న రైలుపెట్టె అయినా, పరిగెడుతున్న పాంటియాక్ కారైనా తాటాకు గుడిసైనా, తాజ్మహల్ హోటలైనా కథ ఒక్కటే

* * *

బీనాదేవి

స్త్రీ సమస్యలను విశ్లేషిస్తూ రాస్తున్న ప్రత్యేక రచన కొనసాగుతోంది.

మనిషిగా పుట్టడం ఒక్కటే ప్రేమించడానికి అర్హత అయితే నీరజ నిరంజనాన్ని ప్రేమించింది.

ప్రేమ పరమ పవిత్రమైనదనీ, దాన్ని కాదనే అధికారం ఎవరికీ లేదనీ హిందీ సినీమాలు చూసి, తెలుగు నవలలు చదివీ తెగ నమ్మేసింది. ఆ నమ్మకంతోనే అతన్ని పూర్తిగా నమ్మింది. నీరజకి 'నా' అన్నవాళ్ళెవరూ లేరు ఒక్క నాన్న తప్ప. ఆ నాన్నకి నాది అని చెప్పుకోవడానికి నీరజ కాక, నెలకి నూటాయాభై రూపాయల ఉద్యోగం వుంది.

నీరజ, నిరంజనాల ప్రేమ అన్ని ప్రేమ వ్యవహారాల్లాగే ఊరంతా తిరిగి ఆఖరికి నీరజ నాన్న దగ్గర ఆగింది. ఊరందర్నీ ఉగ్రూతలూగించిన విషయం అతనికేం ఆశ్చర్యం కలిగించలేదు. నిరంజనం చదువుకున్నవాడు, ఉద్యోగం చేసుకుంటున్నాడు, బుద్ధిమంతుడు. పైగా వాళ్ళిద్దరూ వయసులో వున్నారు. తప్పేవిఁటి? అనుకున్నాడు ఆ అమాయకపు తండ్రి.

ప్రతి తల్లి, తండ్రి తమ పిల్లల్ని అవసరమైనదానికంటే కూడా ఎక్కువే నమ్ముతారు.

ఎన్నాళ్ళిలా? పెళ్ళి చేసేసుకుందాం అంది నీరజ.

పెళ్ళిని ఆడది వీలైనంత వేగంగాను, మొగాడు వీలైనంత ఆలశ్యంగాను చేసుకోవాలనుకుంటారు.

దానికేం, మా అమ్మా, నాన్నలతో చెప్పివస్తా నన్నాడతను.

చెప్పేడు.

"నేను నీరజని పెళ్ళి చేసుకుంటున్నాను."

"తథాస్తు" అన్నారు అమ్మ, నాన్న.

నమ్మకం కలగలేదు నిరంజనానికి.

"మనకులంకాదు" అన్నాడుబెదుర్తూనే, యీసారి కాదంటారేమో అన్న నమ్మకంతో.


"మాకు కులం అక్కర్లేదు" అన్నారు.

నమ్మక తప్పలేదు అతనికి.

"నిన్ను చిన్నప్పటినుంచి పెంచి పెద్దచేసి చదువు చెప్పించి యింతవాడ్ని చేశావా" అన్నాడు నాన్న.

"మరి ఆ డబ్బు ఏ బేంకులోనో వేసుకుంటే వడ్డీతో బతకొచ్చు" అంది తల్లి.

"మరంచేత కనీసం పాతికవేలయినా యిమ్మను నీ మావఁగార్ని. మామూలుగా అయితే నీకు రేటు బాగానే పలుకుతుంది. నీక్కావల్సిన పిల్లకదా, అదీ చాల్లే" అన్నా


కొనుగోలుదారుల సంతృప్తియే
మా ఆశయం.
అశోక్
స్టోర్సు
* బీసెంటురోడ్
* విజయవాడ-2.
సరసమైన
ధరలు,
గ్యారంటీగల
వస్త్రములు,
సరికొత్తడిజైనులు
గల
పట్టుచీరెలకు
మాప్రత్యేకత!
V N MANI ARTS

రిద్దరూ.

వాళ్ళ కోరిక ఎందుకోగాని న్యాయంగా తోచింది అతనికి తన కోరిక వాళ్ళు ఒప్పుకున్నప్పుడు, వాళ్ళ కోరికని కాదనడం అధర్మం అనుకున్నాడు

'అధర్మం' అని గట్టిగా అరిచింది నీరజ అంతా విని అన్యాయం అక్రమం అని కూడా కలిపింది మా నాన్నమాత్రం నన్ను పెంచలేదా? చదివించలేదా? మరి అతనెవర్ని అడుగుతాడు ఆ డబ్బుని? అసలు ఎవరి పిల్లల్ని వాళ్ళు పెంచుకోవడం ఊరికి ఉపకారమా? పోనీ అన్నీ ఒప్పుకున్నా పాతికవేలు మా నాన్న ఎక్కడినుంచి తెస్తాడనుకున్నావ్? అని దులిపేసింది

నీకు పాతికవేలు కావాలో, నేను కావాలో నిర్ణయించుకోమంది

"నాకు నువ్వే కావాలి పాతికవేలు మా నాన్నకి" అన్నాడతను నీరసంగా

"అయితే నేను అంత డబ్బు తెచ్చే వరకు ఆగు దబ్బుతో నేనే వస్తాను" అంది, 'మా నాన్న వద్దు, డబ్బు వద్దు నిన్నిప్పుడే చేసుకుంటాను' అని అంటాడన్న ఆశతో

కాని నిరంజనం ఏవనకుండానే లేచి పోయేడు అంత డబ్బు ఎలా తేవాలీ అని ఆలోచించేలోగానే సినిమా కథని కాపీ కొట్టినట్టు నీరజ నాన్న, వాళ్ళ అమ్మ దగ్గరికి వెళిపోయేడు

ప్రస్తుతం దినం గడవడానికి ఏదైనా ఉద్యోగం చేస్తే బావుణ్ణనుకుంది కాని దిక్కులేనిదానికి ఉద్యోగం యిచ్చి ఆదుకునేటంత దీనజన బంధులు మనకి లేరు

ఆడపిల్ల ఒంటరిగా వుంది వయసులో వుంది

పైగా అవసరంలో వుంది

మరంచేత ఆ ఊళ్ళో మొగాళ్ళకి కళ్ళు జిగేల్మన్నాయి

ఒళ్ళు జలజల లాడింది

జుత్తు పండిన వాళ్ళుకూడా జత కలుపుదాం అనుకున్నారు

"నమ్మల్ని నమ్ముకో నీ యిల్లు, ఒళ్ళు బంగారంతో నింపేస్తాం" అన్నారు కొంతమంది దయామయులైన మగవాళ్లు

తిండిలేక చావనైనా ఛస్తానుగాని మీకు లొంగనంది నీరజ

కాని పాపం ఆ మొగాళ్ళు ఆవిడని తిండిలేక చావనియ్యలేదు

ఎప్పుడైనా ఆవిడకి నిరంజనం, పాతికవేలు జ్ఞాపకం వస్తే వెర్రినవ్వు నవ్వుతుంది

(ఈ కథలో అసందర్భాలు వెతక్కండి ఎంచేతంటారా? అసలు ఆడదాని జీవితమే ఒక పెద్ద అసందర్భం. నీరజని నిరంజనం మోసం చేసినా, లేక మరో అప్పలమ్మని అప్పారావు సినిమాలో చేర్పిస్తానని సిటీ తీసికెళ్ళి, కట్టుకున్న కోకతో సహా విప్పేసి నారాయణమ్మకంపెనీకి నలభై రూపాయలకి అమ్మేసినా, పెళ్ళి చేసుకుంటానని పరాయివూరు తీసుకెళ్ళి నాల్నెల్లు కాపరంచేసి మూణ్నెళ్ళ కడుపుతో కాకా హోటలు బెంచీమీద వదిలేసినా, యీ కథలన్నీ చేరేది మునిసిపల్ బండీలోకే అన్ని కథలు ప్రారంభాలు వేరైనా అంతం ఒకటే)

* * *

ఎరజలాంటివాళ్ళని 'పతిత అన్నారు ఆమె దగ్గరికెళ్ళేవాళ్ళతో సహా "పడుపు వృత్తి" అన్నారు కడుపునిండినవాళ్ళు

సృష్టిలో ముందు ఆకలి పుట్టి తర వాత ప్రాణి పుట్టింది ఈ దోపిడీలు హత్యలు కుట్రలు పోరాటాలు దొంగ తనాలు అన్నీ ఆకలి సృష్టించినవే

"కోటి విద్యలూ కూటికొరకే" అని కూడా మనవాళ్ళన్నారు మనిషి చేత ఎంతటి ఘోరం చేయించే శక్తి అయినా ఆకలికుంది ప్రతి మనిషి ఆడ మగ, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రోజుకి కనీసం ఓ పూటన్నా కడుపునిండా కాకపోయినా సగమైనా తినాలనుకోవడం కనీసపు కోరిక ఆడది తనదగ్గర అమ్ము కోవడానికేం లేనప్పుడు తీసే వజ్రా యుధం శరీరం అయితే కొంతమంది ఏ కారణం లేకుండా ఒళ్లు అమ్ముకోవడం లేదా అనొచ్చు అలాటివాళ్ళు తక్కువ వున్నా వాళ్ళ జోలికెవరూ పోలేనంత ఎత్తులో వుంటారు వాళ్ళు అంచేత వాళ్ళ ప్రసక్తి అనవసరం

ఆడది మగాడిదగ్గర కెళ్ళేది కేవలం 'కడుపు కోసం మగవాడు ఆడదానిదగ్గరి కెళ్ళేది కేవలం స్వంత శరీరసుఖంకోసం ఎంత కడుపు నిండితే అంత ఆడ ఆకలి మగాడికి

మోటుగా చెప్తున్నందుకు క్షమించాలి
ఆడదాన్ది కడుపు వృత్తి
మగాడిది పడుపు వృత్తి

ఘోర నిజం చెప్పాలంటే ఆడది యుగయుగాలనుంచి మొగాడికి కితకితలు పెట్టే కీ బొమ్మ ఆనాటి ఇంద్రసభలో కూడా రంభ ఊర్వశి వగైరా లుండే వారు "రాజు చేస్తే రసికత్వం చాక లాడు చేస్తే రంకుతనం అని అది స్వర్గం కాబట్టి వాళ్ళని అప్సర లన్నారు ఇది భూలోకం కాబట్టి వీళ్ళని పతిత లని వేశ్య లని అంటున్నారు

పూర్వం రాజుల కొలువులో రాజ నర్తకులనీ దేవాలయాల్లో దేవదాసీలనీ వుండేవారు వీళ్ళ వృత్తి కేవలం రాజు గార్ని దేవుడ్ని మనసు బాగులేనప్పుడు మరిపించడం రాజు దగ్గరకొచ్చే గొప్ప వాళ్ళనీ దేవుడి దగ్గరకొచ్చే భక్తులనీ మురిపించడం అయితే వీళ్ళు సామాన్య జనానికి అందుబాటులో వుండరు మరంచేత ఏ స్టేజికి వెళ్ళిపోయేరంటే వీళ్ళందర్నీ ఒక కులం అన్నారు వాళ్ళు పెళ్ళి చేసుకోవడానికి వీల్లేదు (పెళ్ళి చేసు కుంటే మగాళ్ళ గతేం కావాలి?) వాళ్ళ పిల్లలకి తండ్రి వుండడు వాళ్ళకి (ఎంత గొప్పవాళ్ళకి పుట్టినప్పటికీ) సంఘంలో గౌరవం పరువు వగైరా లుండవు— ఇక్కడ సంఘం అంటే వాళ్ళ నాన్నలే

అయ్యా మీకింకో విషయం తెలుసా? ఒక మొగాడ్ని మరొక మొగాడు ఏ విధం గాను ఓడించలేకపోయినప్పుడు సామ దాన భేద దండోపాయాలన్నీ విఫలమై నప్పుడు ఆఖరి అస్త్రంగా దేన్ని ఎను ల్తాడు? ఆఫ్ట్రాల్ ఒక ఆడదాన్ని మరింక యీ బ్రహ్మాస్త్రానికి తిరుగులేస్సార్ అల నాడు అమృతాన్ని రాక్షసులు ఎత్తుకొని పోతే దేవతలు వదిలింది ఒక ఆడదాన్ని

ఏ మునీశ్వరుడో కఠోర తపస్సుచేసి ఇంద్రపదవికి ఎసురుపెట్టినా లేక మరో

దేవుఁడికి ముప్పు రాబోయినా అంతటి దేవుడు వాడేది తన మందీ మార్బలాన్నీ కాదు, మారణాయుధాల్ని కాదు. కేవలం ఒక ఆడదాని అండతో.

ఇప్పటికీ మనవాళ్ళు పురాణాల అడుగు జాడల్ని అనుసరిస్తూ అన్ని లెవల్స్ లోనూ ఆడదాన్ని వాడుకుంటున్న దాఖలా లున్నాయి మరి!

పతిత-పతివ్రత.

రెంటికి తేడా ఒక్క అక్షరం.

ఏకాక్షర నిఘంటువు తిరగేస్తే బహుశా ఆ అక్షరం అర్థం 'మొగాడు' అని వుంటుందేమో!

ఆడదాన్ని పతితగా చేసినా, పతివ్రతగా చేసినా మొగాడే.

ఇద్దరి దగ్గరా మొగాడు తీసుకునేది ఒకటే.

ఇద్దరూ మగాడి మీద ఆధార పడినవాళ్ళే.

కాకపోతే ఒకరు టెంపరరీ,మరొకరు పెర్మనెంటు.

'పతివ్రత'లు లేకపోయినా ఫరవాలేదు కాని 'పతిత'లు లేకపోతే మగవాడు బతకలేడు మరి.

అంచేత అమ్మా! ఇది అనంతం!!

(అయిపోలేదు)

స్త్రీలు రాజకీయాలు

గార్ల సరస్వతి

మన దేశ చరిత్ర లోకవిదితం. సమాజంలో స్త్రీకి ఆదినుంచీ ఉన్న స్థానం అనల్పమయిన మాట నిజం. అప్పటి పరిస్థితులలో ప్రజాక్షేమాన్ని కోరి దేశ సేవకై స్త్రీలు రాజకీయాలలో అమితంగా ప్రవేశించారు. దేశం ఆంగ్లేయుల బానిసత్వపు సంకెళ్ళలో మ్రగ్గిపోతున్న రోజులలో భరతమాత దాస్యశృంఖలాలను ఛేదించేందుకు మహాత్ముని అడుగుజాడలలో నడిచి స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైళ్ళకు వెళ్ళి అష్టకష్టాలు అనుభవించిన స్త్రీలు అసంఖ్యాకులు. నేడు మనది సంపూర్ణ ప్రజాస్వామిక ప్రభుత్వం. ఈ దేశానికి సంబంధించిన బరువు బాధ్యతలు అందరి భుజస్కంధాలమీద మోపబడి వుంది. దేశాభ్యుదయానికి స్త్రీ పురుష విచక్షణలేకుండా అందరూ నడుంకట్టాలి. స్త్రీలు అబలలు కాదు. సబలలైనందుకే సైనిక శిక్షణకూడా పొందుతున్నారు. దేశ రక్షణలో భాగం పంచుకుంటున్నారు.


చరిత్రలో అధికారం చెలాయించ గలిగిన పదవులను ఆక్రమించిన స్త్రీల సంఖ్య ఎంత? అని వెనక్కి తిరిగి చూసు కుంటూపోతే ఝాన్సీరాణి, రుద్రమ్మ, చాంద్ బీబీ మున్నగువారు కొందరు కని పిస్తారు. నేడు ఇరవైయవ శతాబ్దంలో రోజు రోజుకీ స్త్రీ జనోద్ధరణ ఉద్యమం ముందుకు సాగుతున్న సమయంలో రాజకీయాలకు సంబంధించిన అనేకానేక పెద్ద, చిన్న పదవులను స్త్రీలు నిర్వహిస్తున్నారు. తల్లీ కూతుళ్లు గవర్నరులైన దేశం ఇదొక్కటే - సరోజినీనాయుడు, పద్మజా నాయుడు. ఐక్యరాజ్యసమితిలో తమ దేశ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించడమేగాక అధ్యక్షపీఠం అలంకరించిన

గౌరవం కూడా భారతనారివే-విజయలక్ష్మీ పండిట్. ఇందిరాగాంధీ. సుచేతాకృప లానీ, లక్ష్మీమీనన్, సుశీలానయ్యర్ మున్నగువారు కేంద్ర మంత్రివర్గంలో మంత్రిణులుగా సమర్థనీయంగా రాజ్య చక్రమును త్రిప్పారు. పురుషులకేమాత్రం తీసిపోకుండా దక్షతతో, చాకచక్యంతో పాలించి దేశాన్ని ప్రగతిపథంపైపు నడి పించారు. రాష్ట్ర ప్రభుత్వాలలో మంత్రి పదవులను అలంకరించిన స్త్రీలలో పద్మా లక్ష్మి, సుమిత్రాదేవి, ఇందుమతి చిమన్ లాల్, రాణి పద్మావతీదేవి, జ్యోతీ వెంక టాచలం, నిర్మాలా ఖోస్లే, యశోధరా దాసప్ప, గ్రేస్‌టక్కర్, సరస్వతీప్రధాన్, కమలా బెన్జవాల్, అభయ్‌మైత్రీ, లక్ష్మీదేవి మున్నగువారు ప్రముఖులు. రాజకీయ రంగంలోనే ఎన్నెన్నో పెద్ద ఉద్యోగా లను స్త్రీలు నిర్వహిస్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్ష పదవులలోను, పార్లమెంటరీ సెక్రటరీలుగాను, మెడికల్ సర్వీసెస్ డైరక్టర్లుగాను ఇలా చెపుతూ పోతే ఎన్నో ఉన్నాయి.

ఇకపోతే స్త్రీ పురుష సమానత్వం అంటే పురుషులు ఆక్రమించినన్ని పద వులు స్త్రీలు ఆక్రమించలేదే అని కొందరు విమర్శకులు అంటూ ఉంటారు. కాస్త ఓపికగా ఆలోచించి చూస్తే వారి విమర్శ లకు, ప్రశ్నలకు కారణాలు లభిస్తాయి. భారత స్త్రీస్థానం అనాదినుంచీ గృహమే కావటంవలన స్త్రీలు గృహపరిధిని దాటి ధైర్యంగా రాజకీయ రంగంలో అడుగు వెయ్యలేకపోతున్నారు. "రాజకీయాలు" అనగానే చాలామంది స్త్రీలకు అవేవో

మహిళా జ్యోతి

చాలా భయంకరమైన విషయాలనీ, అందులో తలదూర్చటం తమకు శ్రేయ స్కరం కాదనే అభిప్రాయం ఉంటూ వచ్చింది. ప్రజాసేవ, దేశసేవలకు మారు పేరే రాజకీయాలు. ఇప్పుడిప్పుడే స్త్రీలలో ఆ భయం తొలగిపోతున్నది. కానీ, నేటి రాజకీయాలు కలుషితమైనవి. అయితే నలుగురు పురుషులు కూడినచోట ఒక స్త్రీ 'చేరినట్లయితే వారి సంభాషణ సరళం గాను, మర్యాదగాను సాగినట్లుగానే నేడు కలుషితమనుకుంటున్న రాజకీయరంగంలో స్త్రీలు నిస్సంకోచంగా ప్రవేశించి అధిక పాత్ర వహించటం ప్రారంభించిననాడు రాజకీయాలు సహితం సంస్కారయుతం కాగలవనటంలో సందేహంలేదు. ఇది ఒక వలయాకార సత్యం. రాజకీయాల ప్రయో జనాన్ని, తమ శక్తి సామర్థ్యాలను అవ గాహన చేసుకోలేకపోవటంవలన, సనా తన సాంఘిక వాతావరణ ప్రభావానికి కట్టుబడి ఉండటంవలన మునుపటి స్త్రీలు రాజకీయ రంగంలో అధికపాత్ర వహించ లేకపోయారు. కాలప్రభావంచేత ప్రస్తుతం స్త్రీలకున్న నియమనిబంధనలు కొంచెం సడలినందున ఇకముందు ప్రముఖపాత్ర వహించగలరని చెప్పవచ్చును. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో కూడ స్త్రీలు ప్రము ఖంగా పాల్గొంటున్నారు. వీధులలో తిరగ టానికీ, నానావిధ ప్రయాసలకు ఓర్చి ఊరూరా తిరిగి బహిర్గంగోపన్యాసాలివ్వ టానికీ ముందుకు వచ్చే స్త్రీలు ఎక్కువై నారు; సమాజాభిప్రాయాన్ని లెక్కచేయక



అన్నిరకముల
సూటింగులకు,
షర్టింగులకు,
డ్రస్‌మెటీరియల్స్‌కు,
దయచేసివిచ్చేయండి
అసలైనసిల్కుచీరెలు
మాప్రత్యేకత
"మీ ఎన్నికకు సరైనచోటు"
శ్రీ హేమరాజ్
సిల్కు ప్యాలెస్
ఫోన్. 75182
విజయవాడ-1

తమ లక్ష్యసిద్ధికోసం ముందుకు వచ్చే సాహసం ప్రస్తుతానికి మనదేశపు వనితలలో ఎక్కువవుతున్నది. పెక్కు క్లిష్ట రంగాలలోకూడా దక్షతతో వ్యవహరించిన స్త్రీలను ఆదర్శంగా పెట్టుకుని రాజకీయ రంగంలో స్త్రీలు తమ పురోభివృద్ధికి పాటు పడగలరనీ తెలుస్తున్నది. ఆ ఆత్మవిశ్వాసాన్ని ఆదిలోనే ఖండించాలని పురుషులనేకులు ప్రయత్నిస్తున్నారు. స్త్రీలను అనవసరంగా తూలనాడి విమర్శలతోను, వితండవాదాలతోను స్త్రీలలోని ఆత్మవిశ్వాసాన్ని దహించి వేయాలని ప్రయత్నించే పురుష ప్రపంచాన్ని తీవ్రంగా హెచ్చరిస్తూంది నేటి నారీలోకం.

ఇటీవలి కాలంలో రాజకీయాలను గూర్చి తెలుసుకోవటానికి స్త్రీలు ఎక్కువగా ఆరాటపడుతున్నారు. అసలు ఓటు వేయడమంటే ఏమిటో, ఎందుకు వేయాలో, ఎవరికి వేయాలో ఏమీ తెలియని వెనుకబడిన స్త్రీలు సహితం విమర్శలు, తర్జనభర్జనలు చేయడం వింటే ఆశ్చర్యం వేసింది. ఆశ్చర్యమేకాదు సంతోషంకూడా కలిగింది. ప్రభుత్వ నిర్మాణంలో సగం బాధ్యతగల వనితాలోకం తమ కర్తవ్యాన్ని చక్కగా నిర్వహిస్తున్నారనిపిస్తూంది. వారపత్రికలు విధిగా చదివే స్త్రీలు వార్తాపత్రికలు కూడా తప్పక చదవాలి. ఆలోచించడం నేర్చుకోవాలి. వంటింటికే తనని తాను పరిమితం చేసుకోకూడదు. పూర్తిగా పరిస్థితులను ఆకళింపు చేసుకోవాలి. ముందుగా స్త్రీల భావాలలో పూర్తిగా విప్లవం రావాలి. ఎంతసేపూ నేనూ, నా భర్త, నా పిల్లలు అని కూపస్థమండూకాల్లా ఆలోచింపక, బయటి పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ఈ అణుయుగంలో భారతీయ స్త్రీలమైన మనం మన ఆలోచనా ధోరణిని పెంపొందించుకోవాలి. మూఢ విశ్వాసాలను విడనాడాలి. సహేతుకంగా విమర్శించగలగాలి. నిర్దుష్టమైన అభిప్రాయాలు, నిశితమైన విమర్శలు మగవారి సొత్తేంకాదు. ఆడవారే మిన్న అని నిరూపించుకోవాలి. కొందరి ఇళ్ళలో స్త్రీలు రాజకీయాలు మాట్లాడితే పెద్దలు కర్ర పుచ్చుకుంటారు. అట్టి తరంవారి దృక్పథంలో మార్పులు రావాలి. ఆత్మన్యూనత వదలిపెట్టి అందరినీ సమానంగా చూడగల విశాలభావాలు ఏర్పరచుకోవటం ముఖ్యం.

ఆలోచించి చూస్తే పదవులలోవుండి ప్రజాసేవ చేయాలని కాంక్షించే పురుషులకన్న స్త్రీలు చాలా తక్కువ. స్త్రీలు పదవులలో లేకున్నా స్వచ్ఛంద సంస్థల మూలంగా దీనజనోద్ధరణ విషయంలో పురుషులకన్న ప్రముఖపాత్ర వహించి నిస్వార్థ జీవితాన్ని గడుపుతున్నారని ఘంటాపథంగా చెప్పవచ్చును. అసలు గద్దెపై కూర్చుంటేనే ప్రజాసేవ చేయాలన్న చాందసతత్వం పురుషులలో ప్రబలిపోయినంతగా స్త్రీలలో ప్రబలలేదు. స్త్రీల సేవానిరతికి, నిస్వార్థతకు ఇంతకన్న నిదర్శనం ఏం కావాలి? అందరూ ఈ విధంగా దేశసేవ చేయటానికి వీలవుతుందా? అని ప్రశ్నిస్తే కస్తూరిబాయిలాంటి స్త్రీలను దృష్టిలో వుంచుకోవటం మంచిది. జీవితంలో భర్తనే అంటిపెట్టుకొని ఆయన తోడిదే లోకమని మహాత్మునంతటి వాడికి అతి క్లిష్ట పరిస్థితులలో సలహాలిచ్చిన

సతీమణి ఆమె కనీసం ఇలా వ్యవహరిస్తే సామాన్య స్త్రీ రాజకీయాలలో భాగం పంచుకున్నట్లే! దేశాభివృద్ధికి పాటుపడినట్లే!

ఈనాడు దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేసుకోవడమే మనకున్న సమస్య అందుకై పాటుపడటం రాజకీయాలలో ఒక భాగమేనని చెప్పాలి దీనికి స్త్రీల కృషి చాలా అవసరం అణగారిపోయివున్న దేశాభిమానాన్ని పైకితీయటం స్త్రీల అభివృద్ధికై పాటుపడి తిరిగి మన ప్రాచీన భారతీయ సంస్కృతిని ప్రజ్వలింప చేయటంకూడా స్త్రీలవలననే సులభ సాధ్యమవుతుంది మన దేశంలో చాలా గ్రామాలలో ప్రజలకు ఎలాంటిసౌకర్యాలూ లేవు చదువు ధనము అవకాశముగల స్త్రీ లెందరో మహిళా సంఘాలను స్థాపించి తద్వారా సాంఘికసేవ చేస్తున్నారు అవకాశాలున్న స్త్రీలు తోటివారిని ఉత్సాహపరిచి తమవెంట నడిపిస్తున్నారు గ్రామాలలోని అసౌకర్యాలను చర్చించి ప్రభుత్వానికి తెలియజేసి ఫలితం పొందుతున్నారు స్వచ్ఛంద సేవికలు మూఢాచారాలలో మగ్గిపోతున్నవారికి బోధపరిచి ప్రోత్సాహమిచ్చి ఆత్మవిశ్వాసాన్ని రేకెత్తిస్తున్నారు వారికి దేశకాల పరిస్థితులను బోధపరిచి వెలుగులోకి తీసుకువస్తున్నారు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌వలె దీనజనోద్ధరణకై పాటుపడి స్వచ్ఛంద సేవాతత్పరతకి అంకితం కాగల మాన్యచరితలు జన్మించిన దేశం మనది కేవలం పదవీ వ్యామోహానికి తలవొగ్గక లక్ష్యసాధనకు దేశసేవకు అర్పితమైపోతున్న స్త్రీలసంఖ్య పురుషుల సంఖ్యకన్న అధికం అంటే ఆశ్చర్యంలేదు

మహిళా జ్యోతి

మన చరిత్రలో ప్రజాసేవలో చిరస్మరణీయులుగా నిలిచిపోయిన స్త్రీలను చూస్తే వారి సేవనుబట్టి పేరు ప్రతిష్ఠలు పదవులు వచ్చాయని స్పష్టమవుతుంది స్త్రీలు భగవంతుడిచ్చిన నేర్పు ఓర్పులతో తమజాతి సమస్యలను పరిష్కరించడానికి నిర్విరామ కృషి సల్పుతున్నారు అది సాహిత్యరూపంలోనైనా మరో రూపంలోనైనా కావచ్చు ముందుముందు స్త్రీలు పదవులకు కూడా ఎక్కువగా పోటీచేసి తమ శక్తియుక్తులను ప్రదర్శించి పురుషులకేమాత్రం తీసిపోమని నిరూపించాలి కాబట్టి శ్రీమతి గాంధీ ఎన్నికల్లో ఓడిపోయారనీ క్రొత్త లోక్‌సభలో మహిళల సంఖ్య తగ్గిందనీ అందువలన రాజకీయాలలో మహిళల ప్రాధాన్యత ఇకపై ఏమీ ఉండదనీ అనుకోవటం విమర్శించటం కేవలం హాస్యాస్పదమే అవుతుంది రాజకీయ రంగంలో తమ ప్రాధాన్యతను పెంపొందించుకుని నేటి సామాజిక వ్యవస్థలో చక్కని మార్పును తేగలిగితే ఈనాటి స్త్రీలుకూడా వెనుకటివారివలెనే మున్ముందు నారీలోకానికే గర్వకారణం కాగల శాశ్వత కీర్తిని సంపాదించగలరు

మధురవాణి

వ్యాఖ్యాత కె వి నాగేశ్వరరావు

రూప యౌవన సంపన్నా
విశాలకుల సంభవాః
విద్యాహీనా నశోభన్తే
నిర్గంధా ఇవ కింశుకా 9

మంచి రూపము యౌవనము కలిగి గొప్ప వంశమున జనించినవారైనను విద్యరానివారు-సువాసనలేని మోదుగుపువ్వువలె ప్రకాశించరు

మూర్ఖోఽపి శోభతే తావత్
సభాయాం వస్త్రవేష్టితః
తావచ్చ శోభతే మూర్ఖో
యావత్ కించిన్న భాషతే 10

మూర్ఖుడుకూడ విలువైన వస్త్రములు ధరించి సభయందు శోభించును కాని అతడు నోరు విప్పి కొంచెము మాట్లాడునంతవరకు మాత్రమే రాణించును

కాచః కాంచన సంసర్గాత్
ధత్తే మారకతీంద్యుతిమ్
తథాసత్సం విధానేన
మూర్ఖో యాతి ప్రవీణతామ్ 11

గాజు బంగారముతో చేరి దానియొక్క కాంతిని పొందును అదే విధముగా మూర్ఖుడుకూడ పెద్దల సహవాసముచేత తెలివిని పొందుచున్నాడు

శోకస్థాన సహస్రాణి
భయస్థాన శతానిచ
దివసే దివసే మూఢ
మావిశన్తి నపణ్డితమ్ 12

మూర్ఖునికి వేలకొలది శోకకారణములు వందలకొలది భయకారణములును ప్రతి దినమును కలుగుచుండును వివేకవంతుడైన పండితునికి అవి కలుగవు

మాతృవత్పరదారేషు
పరద్రవ్యేషు లోష్టవత్

ఆత్మవ స్సర్వ భూతేషు
యఃపశ్యతి సపణ్డితః 13

ఇతరుల భార్యలను తన మాతవలెను ఇతరుల ధనములను మట్టిపెళ్ళల వలెను సకల ప్రాణులను తనవలెను ఏ వ్యక్తి చూచుకొనునో అతడే పండితుడు

ఈర్ష్యీ ఘృణీత్వ సంతుష్టః
క్రోదనో నిత్య శంకితః
పరభాగ్యోప జీవీచ
షడేతే దుఃఖ భాగినః 14

ఈర్ష్యగలవాడు రోతపడెడువాడు సంతృప్తిలేనివాడు కోపస్వభావము గల వాడు సదా అనుమానించువాడు పరధనముల నాశ్రయించి జీవించువారును ఈ ఆర్గురును దుఃఖమును పొందుచున్నారు

లోభాత్క్రోధః ప్రభవతి
లోభాత్కామః ప్రజాయతే
లోభాన్మోహశ్చ నాశశ్చ
లోభం పాపస్య కారణమ్ 15

లోభమువలన క్రోధము కల్గును లోభమువలన కామమును జనించును అద్దాని వలననే అజ్ఞానము వినాశము సంభవించుచున్నవి కనుక లోభము పాపమునకు హేతువగుచున్నది


విపది ధైర్య మథాభ్యుదయే క్షమా
సదసి వాక్పటుతా యుధి విక్రమః
యశసిచాభిరుచి ర్వ్యసనం శ్రుతౌ
ప్రకృతిసిద్ధ మిదంహి మహాత్మనామ్ 16

ఆపదలు సంభవించునపుడు ధైర్యమును మేలు జరిగినపుడు క్షమయును సభ యందు వాక్చాతుర్యమును యుద్ధమందు పరాక్రమమును యశమునందు అభిరుచి యును విద్యయందు ఆసక్తియును-యివి యన్నియును మహాత్ములకు స్వభావసిద్ధము లగుచున్నవి

షడ్దోషాః పురుషేణేహ
హాతవ్యా భూతి మిచ్ఛతా
నిద్రా తన్ద్రా భయంక్రోధ
ఆలస్యం దీర్ఘ సూత్రతా 17

నిద్ర కునికిపాటు భయము కోపము సోమరితనము ఒక కార్యమును చాల సేపటివరకు చేయకుండుటయును-ఐశ్వర్యమును కోరు పురుషుడు ఈ ఆరింటిని త్యజించవలెను

శ్రీశ్రీ నిర్వహించు పదబంధ ప్రహేళిక



ఆధారములు జూలై '77

అడ్డం

1 బాల్ పాల్ లాల్ త్రయంలో ప్రథముడు

2 గోముఖ వ్యాఘ్రంకూడా అందం గానే అరంభమౌతుంది

7 కట్టనూ విప్పనూ సమూహం

9 ఆత్రేయ నాన్న

10 భుజించి

11 అహం

12 తిరగేసి తీస్తే డొంకంతా కదుల్తుంది

13 వెళ్ళరు (యుద్ధానికా?)

14 తెనాలిరాముని వద్దన

15 ఒక వృత్త విశేషం

18 ఆఖరికి ప్రవహించునది

19 నూ × N

20 ఫాషన్

21 దూరం

22 రచులూ విరోధులూ

23. పత్రవనం. ధారావ్రతం దీనితోనే ప్రారంభం
24. ఒక జలచరం
25. రాయి, సాని దీనితోనే ప్రారంభం
27. ప్రబంధానికి ముఖ్య లక్షణం.

నిలువు

1. తృవ్వలు
2. ఒక పుణ్యతీర్థం
3. గ్రహం
4. బెంగాలీనవలలో కథానాయిక
5. ఒక రకం కవిత్వం. తెలుగువారి ప్రత్యేకత
8. తల కాచుకోవాలంటే దీనికి పెత్తనం ఇవ్వవద్దు
9. 12 అద్దుతో చహరా
10 అలిమేలు మంగాపురం
11. మొనగాడు (అల్లికలో కాటోలు)
12. —ప్రభువు ఒక కవి
13. పరక (ఎనిమిదోవంతు కాదు)
14. ఏడు రోజులు
15. పన్నీరు మెచ్చనిది
16. రెండవ (సమాసంలో)
17. ఇక్కడున్నవాటిలో ఇదొకటి
18. హసించు
20. ప్రసిద్ధి (తేడా కూడా)
21. ఇది చెయ్యడం, రావడం, పోవడం
22. ఇడుమ
23. పార్వతికి మరో పేరు
24. కార్యమా? వాలకమా?
25. 18 అడ్డు-దాటడానికి
26 8 నిలువుకు బహువచనం

జూన్ నెల పదబంధ ప్రహేళిక ఫలితాలు —

జూన్ నెల పదబంధ ప్రహేళికకు వచ్చిన ఆల్ కరెక్టు ఎంట్రీలలో పి విజయలక్ష్మి, కేరాఫ్ పి. వెంకటరామయ్య, పటమట, విజయవాడ నిఘంటువును గెల్చుకొన్నారు. ఆల్ కరెక్ట్ ఎంట్రీలు పంపిన ఇతర పాఠకులు. 1. వి. ఎస్. వాణి, కాకినాడ. 2. కె. అశ్వత్థ నారాయణ, హైద్రాబాద్. 3. ఆర్. ఎ. పి. స్వామి, ఖరగ్‌పూర్. 4. ఎ. జె. ఎమ్. గాంధీ, తిరుపతి. 5. ఎ. వి. సుబ్బారావు, నందివెలుగు. 6. ఎస్. రామకృష్ణ, శ్రీకాకుళం. 7. టి. కామేశ్వరరావు, సింహాచలం. 8. ఎన్. బాలకృష్ణ, రాయగడ. 9. జి. రంగనాయకమ్మ, జంగారెడ్డిగూడెం. 10. ఎమ్. ఓ. పి. ఎస్. మూర్తి, బెంగుళూరు. 11. హెచ్. కాంతమ్మ, మధుగిరి. 12. వి. సుబ్బారావు, హైద్రాబాద్. 13. డి. ఎన్. ప్రమోద్‌కుమార్, విజయవాడ1. 14. కె. జి. జయరామిరెడ్డి, కర్నూల్. 15. ఎ. వి. గిరిజాకుమార్, శ్రీకాకుళం. 16. చంద్ర, హైద్రాబాద్. 17. ఎన్. ఎల్. ఎస్. విద్యాసాగర్, కర్నూల్. 18. జి. రామకృష్ణ హైద్రాబాద్. 19. డా॥ ఎస్. జయదేవ్‌బాబు, మద్రాసు. 20. బి. వి. సత్యనారాయణ, తెనాలి. 21. శ్రీమతి శారదాశాస్త్రి, కలకత్తా. 22. ఎమ్. రాధాకృష్ణమూర్తి, అవనిగడ్డ. 23. భట్టారం ఉదయివి, కావలి. 24. ఎస్. కోటయ్య, బిట్రగుంట. 25. కె. అశ్వత్ కుమార్, 500762. 26. ఆర్. బి. శాస్త్రి, హైద్రాబాద్. 27. ఎమ్. సత్యనారాయణ, డెహ్రాడూన్. 28. జి. మురళీకృష్ణ, కల్యాకము. 29. ఎన్. ప్రసాద్

నిశ్శబ్ద సంగీతం

'పైడిపాల'

జ్ఞాపకాల్ని ఫోటో ఫ్రేముల్లో బంధించకు
—కాలం చెదల కందించకు
అభిమానాన్ని కాగితాలమీద నింపకు
—జీవితం పుస్తకంనుంచి చింపకు
అనురాగాన్ని విపంచిపై పలికించకు
—జీవనరాగంలో అపశ్రుతిని వినిపించకు
స్నేహాన్ని చుట్టరికాలతో మలపకు
—జీవితం సుడిగుండంలో కలపకు
అనుభూతుల్ని అక్షరాల కంకితం చెయ్యకు
—అల్పమైన కేన్వాసుమీద అనల్పచిత్రం గీయకు!

30. డి. వి. సుభద్రాదేవి, విశాఖపట్నం. 31. ఎన్. వి. శ్రీనివాసులు, శ్రీకాకుళం. 32. పి. ఎస్. నారాయణ, గుంటూరు. 33. పి. మల్లిక్, హైద్రాబాద్. 34. గుమ్మా రమాకుమారి, హైద్రాబాద్. 35. వై. మణి, బొంబాయి. 36. ఎమ్. హెచ్. వి. సుబ్బారావు, ఆలూర్. 37. కె. శేషాద్రి, ఉప్పూరివారిపాలెము. 38. వి. ఆర్. గణపతి, కోరట్ల. 39. పి. గోపాలకృష్ణారావు, హైద్రాబాద్. 40. ఎమ్. రామకృష్ణ, హైద్రాబాద్. 41. గునుపాటి భోగీశ్వరం, కోట. 42. యన్. వి. చలమారెడ్డి, పులివెందుల. 43. ఎమ్. శ్రీరాములు, శ్రీకాకుళం. 44. కె. గోపాలన్, మద్రాసు. 45. టి. వైష్ణవి, బెంగుళూర్. వీరిలో మొదటి పదిమందికి జూలై నెల 'జ్యోతి' పంపుతున్నాము.


జూన్ '77 'పదబంధ ప్రహేళికకు' సమాధానం.

అడ్డం : 1. చరం 3. అన 5. కృప 8. భట్టు 10. సరే 12. భిక్ష 14. పవి 16. కుహనా 18. జ్ఞాపకం 20. కదా 22. వాటి 23. కచటతప 26. శాపం 28. రాక 29. త్రిపుర 31. కుంపటి 33. విరి 35. కాయి 36. సాము 38. సదా 40. లంక 41. రాజా 42. జాలు.

నిలువు : 2. రంభ 4. నస 6. పలనాటి వీరయుద్ధం 7. అభిజ్ఞాన శాకుంతలం 9. ట్టుప 11. రేకు 13. క్షప 15. వికటకవి 17. హవా 19. కంక 21. దాత 24. చరా 25. పత్రి 27. పంప 30. పుకా 32. టిసా 34. రిస 37. ముఠా 39. దాజా. ★

పలు రంగాలలో ఆంధ్రప్రముఖులు

శ్రీ వి ఎంబ్రమనార్ చెట్టి తెలుగుదిగా అనిపించని పేరు గల తెలుగువాడు. పారిశ్రామికవేత్తయేగాక ఎన్నో సాంఘిక సంస్థలలోనూ, సాంస్కృతిక సంస్థలలోనూ సంబంధం వున్న వ్యక్తి. అనేక విద్యాసంస్థలలో గణనీయమైన పాత్ర వహించారీయన. ఎన్నో కళాశాలలు నిర్వహిస్తున్న పచ్చయప్ప ట్రస్ట్ లో కొంతకాలం సభ్యులుగా వున్నారీయన. తమ తండ్రి శ్రీ ఎతిరాజులు పేరిట ఒక స్కూలు స్థాపించారుకూడా. "ఏ కాలేజీలో కూడా, ఆ కాలేజీలోనే చదువు పూర్తి చేసిన ఏ విద్యార్థినీ వెనువెంటనే అధ్యాపకులుగా తీసుకోకూడదనీ, అందువల్ల అధ్యాపకునికీ - విద్యార్థికీ ఉండవలసిన సత్సంబంధాలు దెబ్బ తినవచ్చుననీ" అభిప్రాయపడతారు శ్రీ ఎంబ్రమనార్ చెట్టి.



ఎన్నో కంపెనీలకు డైరక్టరుగా వున్నారు శ్రీ చెట్టి. డైరీలకు ప్రఖ్యాతి గాంచిన హో అండ్ కో, స్టేషనరీ వస్తువులకు పేరు పొందిన వి. పెరుమాళ్ చెట్టి అండ్ సన్స్, మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీలలో భాగస్థులీయన. పారిశ్రామికవేత్తగా ఉన్నత స్థితిలో వున్నా తనదగ్గరి ఉద్యోగులను తన క్రిందివారుగా గాక తన తోటి వారుగా చూసే సహృదయులు శ్రీ చెట్టి. పేద ప్రజలకు సహాయకారులుగా వున్న ఎన్నో ట్రస్టులతో ఈయనకు సంబంధం ఉంది. "ఇండియన్ ఫైన్ ఆర్ట్స్" సాంస్కృతిక సంస్థకు అధ్యక్షులుగా సాంస్కృతిక కార్యకలాపాలలో భాగం పంచుకొంటున్నారు శ్రీ చెట్టి. మద్రాప్ షెరీఫ్‌గా (1959). రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (మద్రాస్) లోకల్ ఎడ్వైజరీ బోర్డు సభ్యుడిగా (1957-68), ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా (1958, 59 మరియు 60) పని చేసిన శ్రీ చెట్టి పలుసార్లు ట్రేడ్ డెలిగేషన్ సభ్యులుగా విదేశాలకు కూడా వెళ్ళి వచ్చారు. యువకులకు శ్రీ చెట్టి సందేశం "విద్యార్థిదశలో రాజకీయ పరిజ్ఞానం పొందండి. రాజకీయాలలో పాత్ర వహించకండి. నిరంతరం విజ్ఞాన సముపార్జనలో కాలం గడపండి. జీవిత కాలమంతా మంచివారుగా వుండి సాటివారికి మంచి చేస్తూ గడపండి" అని.

—పి. సరళాసూర్యారావు

సినిమా

సినీ ఛాయాచిత్ర చయనిక



'జీవన తీరాలు'లో వాణిశ్రీ



'తరం మారింది'లో రాజసులోచన, లక్ష్మీకాంత్



'మల్లెపూవు'లో శోభన్ బాబు, జయసుధ



'చరిత్రహీనులు'లో దీప



'ఆరాంగి' లో రమాప్రభ, రాజబాబు



'ఎదురులేని రాముడు' లో ఒక దృశ్యం



←— 'చిలకమ్మ చెప్పింది'లో శ్రీప్రియ



'ఎదురీత'లో ఎన్ టి రామారావు, వాణిశ్రీ



←— 'చిల్లరకొట్టు చిట్టెమ్మ'లో జయచిత్ర



'ఈనాటి బంధం ఏనాటిదో'లో కృష్ణ, జయలక్ష్మి, సుజాత




'రాజా రమేష్'లో అక్కినేని, జయమాలిని



'ఊరుమ్మడి బ్రతుకులు'లో మాధవి




ఇంద్రధనుస్సు'లో నాగేష్



బ్రాంచీలు: విజయవాడ-1, విజయవాడ-2, గుంటూరు, ఏలూరు, మచిలీపట్నం, భీమవరం, తణుకు, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం —

ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని ముఖ్యపట్టణములందు
మా డీలర్లు కలరు.

Edited & Published by V Leelavathy Raghavaiah at 5 III Cross Street Trustpuram Madras 600 024 & Printed by D Hanumantha Rao at Kranti Press 12 Francis Joseph Street Madras 600 001



వుంటున్న ఇంటికి వెళ్ళింది. బాతురూంలోకి వెళ్ళి ముఖం, కాళ్ళూ చేతులూ కడుక్కొని వచ్చి 'రూం'లో సీలింగ్ ఫాన్ ఆన్‌చేసి మంచంమీద చేరబడింది. లత ఆ ఇంటిలో నూటయాభయి రూపాయిలిచ్చి, ఒక పోర్షన్‌లో వుంటోంది. హాస్టల్లో వుంటే ఫైన్‌లియర్ చదువు బాగా సాగదని ఒక సంపన్నుల ఇంట్లో ప్రక్కవాటాలో వుంటోంది. రెండుగదులు వరండా, వెనక గదికి అటాచ్చి అయి బాత్‌రూం వున్నాయి. ఇంటివారు రిటయిర్డ్ దంపతులు. మెడిసిన్ చదువుతున్న లత అంటే మంచి ఎడ్మిరేషన్ వుంది. జానకమ్మ వచ్చింది.

"వచ్చావమ్మా లతా!" అంటూనూ.

"ఇప్పుడే వచ్చానండీ, పిన్నిగారూ!" అంది మంచంమీద లేచి కూర్చుంటూ. మంచంమీద జానకమ్మ ఒకవారగా కూర్చుంది.

"ఏమన్నాడు, అతడు." అంది.

"మనం వూహించినట్లే అన్నాడు, పిన్నిగారూ! ముందు ఎబార్షన్‌కి పర్మిషన్ ఇచ్చాడు, రోగ్! అల్లాంటి ఊహలుంటే వాడిసలహా కూడా ఎందుకు? నాకు నేను ఉపాయం ఆలోచించుకోలేనా?"

"మంచిమాటే అన్నావు. ఆ మాత్రం 'టెస్టు'కిని లబడలేకపోతే ఇంకేం మర్యాదస్థుడు!"

"అందుకనే డ్రాప్ చేసేసాను, అతని మాటర్!"

"మీ బాబయ్యగారు మళ్ళీ ఒకసారి అడగమన్నారు. నిన్ను! అతను మరీ భగ్నప్రేమికుడులా వీధులవెంట తిరగడు గదా! కొంచెం ఆలోచించు."

"బూచి వస్తోందని భయపెట్టానుగా! ఇంక మన జోలికిరాడు! ఈ కాలం మగ వాళ్ళకి అందినంత మటుకు అనుభవిద్దాం అనే యావ తప్ప, పాపం, పుణ్యం, నీతి అవినీతి అన్నవి అసలు కలలోకికూడా రావు. దయా, జాలి, సానుభూతి, విచక్షణ అన్న పదాలకి అర్ధమేలేదు. వాళ్ళ నిఘంటువులలో! ఇల్లాంటి నరవానరాలతో మనకి జీవిత పర్యంతం రక్షణ ఇచ్చే మంచి మనస్సుని వెతుక్కోవటం చాలా కష్టం." అంది లత.

"కష్ట నిష్టూరాలు భరించవలసినది ఆ కాలంలోకాని ఈ కాలంలోకాని ఆడదే అమ్మాయి! చదువుకుని ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కాని మనస్సుల్లో నిష్కారణ భయం, మర్యాద ముసుగుకోసం ప్రాకులాట తప్పటంలేదు. ఈ కాలం వనితలకు!"

"అదీ ఎన్నాళ్ళులెండి. కొంచెం కొంచెం ధైర్యవంతులవుతున్నారు."

"సరే మీ అమ్మా నాన్నగారు ఏమీ అభ్యంతరం చెప్పరుకదా? నీ నిర్ణయానికి?"

"పిన్నిగారూ చూడండి! మాది చాలా మధ్యతరగతి కుటుంబం. ఆరుగురు అక్కచెల్లెళ్ళల్లో నేను నాలుగవదాన్ని. మా పెద్దక్కకు పెళ్ళి అయింది. ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు. మాఅక్కలకి కొంచెం ధైర్యం తక్కువ. నాకు మెడిసిన్‌లో సీటు వచ్చింది. ఇద్దరు అక్కలూ తమకు తోచినంత సాయం చేసారు. పెద్దన్నకూడా నా చదువంటే మంచి శ్రద్ధతో తనకు వున్నదాంట్లో సాయం చేస్తున్నాడు. నాకు డాక్టరయిపోయి పేదలకు ఉచిత వైద్యం చేయటం, లేక పల్లెటూళ్ళకి వెళ్ళిసేవచేయటంలాంటి ఉన్నతాశయాలేవీ లేవు. బాగాశ్రద్ధగా చదవటంవించి మంచి మార్కులు వచ్చేయి. లేడీడాక్టరంటే బాగా గ్లామరుగావుంటుంది. అని కష్టమయినా ఈ కోర్సులో జేరాను. ఎల్లాగో "మెడికో" అన్న గ్లామరు మీద రోజులు హుందాగా దర్జాగా గడప కల్గాను. ఇంక చదువయి పోతుంది. మా వాళ్ళు వేలకివేలు కట్నాలు పోసి యం. యస్సు. లను, యం. డి. లనూ నా కోసం కొనటానికి సిద్ధంగా లేరు. అంచేత నా నిర్ణయం పట్ల మా వాళ్ళు వ్యతిరేకత చూపెట్టరు." అంది లత.

"నీ దృఢత్వం మాకు నచ్చింది. అమ్మాయి మీ బాబయ్యగారితో చెప్తాను. ఈ రోజే నిరంజనంకు వైర్ ఇస్తాము రమ్మనమని."

"అల్లాగే!" అంది లత.

'నిరంజనం' జానకమ్మగారి అన్నగారి కొడుకు. మద్రాసులో బ్యాంక్‌లో 'ఆఫీసర్'గా పని చేస్తున్నాడు. అతని మొదటి భార్య క్రైస్తవ యువతి. ఇద్దరు పిల్లలు కలిగాక ఆమె చనిపోయింది. క్రైస్తవ యువతి వల్ల కలిగిన పిల్లల్ని వదిలేస్తే, మళ్ళీ పిల్ల నిచ్చి పెళ్ళి చేయటానికి జానకమ్మగారి బంధువర్గం అంతా రెడీగా వున్నారు. కాని, నిరంజనం పిల్లల్ని వదలదలుచుకోలేదు. అందుకనే ఇబ్బంది పడుతూ మేనత్తకు జాబు వ్రాసేడు. జానకమ్మ, రావుగారు ఆలోచించి లతకి ఈ వివరాలు చెప్పారు. లత బాగా ఆలో



చించి, 'నన్ని' ప్రేమ- ఆరాధన ఎంత గట్టిగా నిలబడతాయో పరీక్ష పెట్టింది. పరీక్షలో 'నన్ని' చిత్తుగా ఓడిపోయేడు.

"మా అత్తయ్య, మీకు అన్నీ చెప్పా నంది" అన్నాడు నిరంజనం లతతో. నిరంజనం నల్లగా వున్నాడు. పొడుగ్గా వున్నాడు. ముఖం కూడా పెద్ద ఆకర్షణగా లేదు. లత సన్నగా నాజూగ్గా వుంటుంది. కోల ముఖం. పట్టుదలను సూచించే సన్నటి పొడుగాటి ముక్కు! చిన్న చిన్న పెదాలతో బుల్లి నోరు! లేత రంగులో నిగారింపుగా వుండే చెంపలు!

"నా గురించి కూడా పిన్నిగారు మీకు చెప్పారనుకుంటాను." అంది లత.

"ఓ! చాలా చెప్పింది. అన్ని విషయాలు కూడా మీ వ్యక్తిత్వానికి గీటు రాయిగానే వున్నట్లు చెప్పింది. నేను అదృష్టవంతు ణ్నని మరీ మరీ పొగిడింది."

"ఏమిటా అదృష్టం! నన్ను పెళ్ళి చేసుకునే లోగా మూడవ సారి తండ్రి కావటమా?"

"నేను మీ చేయి అందుకునే లోగా రెండు సార్లు తండ్రి కాలేదూ? దానికి మీ రేమన్నా చింత పడతారా?"

"ఛ ఛ. లేదు. అది కాదు."

"ఏది కాదు? వయస్సు ఉద్రేకంలో ఏదో కాస్త తొందర పడ్డారు. దానికి మీరు జన్మ అంతా శిక్ష అనుభవించాల్సిన పనిలేదు అనే నా అభిప్రాయం."

"దాని గురించి నేనేమీ బాధ పడటం లేదు. నేనేదో పతనమయి పోయినట్లు మీరేదో ఉద్ధరించినట్లు అతిశయం చూపుతే మటుకు నాకు గిట్టదు. ఏమంటే నేను వ్యభి చారినికాదు. 'నన్ని' ఉద్యోగస్థుడు. పెద్ద

నాడు. నాకు చదువు అయిపోతే ఉద్యోగస్థురాలిని అవుతాను. మా పెళ్ళి జరగటానికి నానించి పెద్ద ఆటంకాలు ఏవీ ఉండవు. అతనూ నన్ను ఎంతో అభిమానించినట్లేకనిపించేవాడు వ్యక్తిత్వంవున్న మనిషి అనుకున్నాను. కాని బాధ్యత విషయం వచ్చేసరికి భయపడి పోయేడు.

"అన్నీ అనుకున్నట్లు జరుగుతే వ్యక్తులు బాధలు, అవమానాలు పొందాల్సిన అవసరం వుండదు. మగాడికి 'స్త్రీ' అవసరం ఎల్లాగో, 'స్త్రీ'కి మగాడి అవసరం ఒక వయస్సులో వుండాలనిపిస్తుంది. అంచేత 'స్త్రీ'లు అవకాశాలను బట్టి, తమ తమ పరిధుల్లోకి వచ్చే పురుషులకి శరీరం ఇవ్వటం జరుగుతుంది. అది పెద్ద తప్పు క్రింద నేను అనుకోవటం లేదు. కాని స్త్రీకి సామాజికంగా ఒక 'భద్రత' మన హైందవ సమాజం ఊహించింది. ఎంత నాగరీకులమనుకున్నా, చదువుకుని ఉద్యోగాలు చేసుకుంటూ తమని తాము పోషించుకుంటూన్నా స్త్రీలు ఒక ఆలంబన కోసం తహ తహ లాడుతూంటం, మర్యాద ముసుగుకి ప్రాకు లాడటం జరుగుతోంది. ఇప్పటికీ, విడాకులు పొందిన స్త్రీని కాని, పెళ్ళి కాకుండా ముదిరి పోయిన వయస్సు గల కన్యలని కాని మన సంఘం విమర్శించకుండా వదిలి పెట్టటం లేదు. ఆ విమర్శల తాకిడికి ఎదురు నిలిచి తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోగల విద్యాధికులయిన స్త్రీలని మనం వేళ్ళమీద లెఖ్ఖపెట్టవచ్చును. నాకు నిన్ను ఉద్ధరించానన్న కీర్తి కాని, నీమీద జాలి కాని మనం ఒకటిగా జీవించటానికి కారణం కాదు. నాకు 'స్త్రీ' అవసరం వుంది. నీకూ, ఈ రోజు కాకపోయినా, మరి కొన్ని రోజులకైన 'మగాడి' అవసరం కావాల్సొంటుంది. అందుకని మనం ఒకటిగా జీవించటం లాభదాయకం." అన్నాడు నిరంజనం

ఒక 'ఆదివారం' ఖరీదైన హోటల్లో ఫ్రెండ్స్‌కి, క్లాసుమేట్స్‌కీ పార్టీ ఇచ్చింది లత. 'నన్ని'కూడా వచ్చేడు. నిరంజనాన్ని పరిచయం చేసింది అతని ఉద్యోగం, హోదా చెప్పేసరికి 'నన్ని'కి కళ్ళు తిరిగాయి. వళ్ళు మండింది కూడా, లత ధైర్యానికి.

"ఎల్లా పరిచయం అయ్యింది మీ ఇద్దరికీ?" అన్నాడు వెటకారం ధ్వనించకుండా, లతని దగ్గిరకు పిలిచి

"నీలా కాదు. ఎవరో దగ్గిర బంధువులు జాలి తలచి నా సంబంధం చెప్పారుట. నేను నచ్చాను పెళ్ళి చేసుకుంటానన్నాడు."


"పెళ్ళికి వప్పిస్తే కాని చనువు పెంచుకోకు!" అన్నాడు 'నన్ని' బుద్ధి చెప్పుతూన్నట్లుగా

"భయపడకు! అతను నీలా పిరికివాడు కాదు" అంది లత నిరంజనం లతలపెళ్ళి నిరాడంబరంగా జరిగి పోయింది లత హౌస్ సర్జన్ చేస్తూ ఇంకా వూరిలోనే వుంటోంది. నిరంజనం పిల్లలు అప్పుడప్పుడు వస్తూ పోతూ వుంటారు

"ఆంటీ! ఇంకా ఎన్నాళ్ళిక్కడ ఉంటావు? మనింటికి ఎప్పుడు వస్తావు?" అని అడుగుతూ వుంటారు పిల్లలు.

"వచ్చేస్తా, వచ్చేస్తా. తొందర పడ

జ్యోతి కథకార్టూన్ ఈ తరం అమ్మాయి!



కండి!" అంటుంది లత సంవత్సరం గడిచినా, లతకి పిల్ల జల్లా కలగలేదని తెలిసింది నన్నికి ఇంక వారం రోజుల్లో 'లత' నిరంజనం వూరు వెళ్ళిపోతుంది అనగా, ఒక షాపులో తారస పడింది నన్నికి.

"చాలా కాలానికి కనిపించావు." అన్నాడు నన్ని

"అవునవును" అంటూ ఏవో పిల్లల బొమ్మలు పాక్ చేయిస్తోంది

"ఏమిటి చాలా కొంటున్నావ్?"

"మావూరు వెళ్ళిపోతున్నాగా! పిల్లలకి బొమ్మలూ గౌనులూ కొంటున్నాను."

"పిల్లలు అంటున్నావ్. ఎంత మంది? ట్విన్స్‌ని కన్నావా ఏమిటి." అన్నాడు నవ్వుతూ పరిహాసంగా

"మా వారి పిల్లలు! మొదటి భార్యకి ఇద్దరు పిల్లలున్నారు" అంది.

"ఓస్! రెండో పెళ్ళి వాడ్నా! వెతికి వెతికి చేసుకున్నావ్! ఇంతకీ మన బాబు ఎక్కడ?"

"మన అంటున్నావేమిటి! నీగ్గాని మతి పోయిందా!"

"అప్పుడేదో గాభరాపడ్డావుగా! అయితే పాపని కాని బాబుని కాని రానివ్వలేదా! నేను చెప్పినట్లే చేసావా?" ఆతృతగా అన్నాడు.

"నువ్వు వట్టి వెర్రి పీరువు! ఇక్కడెందుకు కానీ బయటికి పోయి మాట్లాడుకుందాం." అంటూ షాపువాడికి 'బిల్లు' ఇచ్చేసి బయటికి వచ్చింది. వెనకాతల తోకలా వచ్చేడు 'నన్ని'.

"ఎక్కడికి వెళ్ళుదాం?" పార్కుకా? హోటల్ రూంకా? మా ఇంటికా? లేక ఏద

క్చరుకి తీసుకు వెళ్ళుతావా?" అంది త.

"పిక్చరులో నువ్వు లెక్చరు ఇవ్వటం మొదలు పెట్టావంటే మిగిలిన ప్రేక్షకులు మన్ని తన్ని తగిలేస్తారు. హాయిగా ప్రకృతి సౌందర్యం చూస్తూ చల్లని గాలి పీలుస్తూ మాట్లాడుకోవచ్చును పార్కుకే పోదాం" అన్నాడు 'నన్ని'. ఇద్దరూ బాగా గుబురుగా పెరిగిన క్రోటన్ మొక్కల మాటున కూర్చున్నారు.

"ఇప్పుడు చెప్పు?" అన్నాడు నన్ని. పెద్ద టేకు చెట్టుమానుకు జేరబడి కూర్చుంటూనూ.

"ఏమిటి చెప్పేది?"

"అదే. నిరంజనంకి ఏమి చెప్పావు! ఎల్లా ఒప్పించావు! అప్పుడేదో నెలా గిలా తప్పానన్నావ్! ఆ సంగతేం చేసావు!" అన్నాడు

"కొంచెం స్థిమిత పడు! నువ్వు పట్టి కుర్రనాగమ్మవి! యం. బి. స్టూడెంటువయి వుండీ, పినీ ప్రేమికురాలులా 'నన్ను నమ్మండి నా కడుపులో ప్రాణం పోసుకున్నది మీ బిడ్డే' అంటూ కాలూ కడుపూ పట్టుకుని బ్రతిమిలాడుతూ కూర్చుంటా ననుకున్నావా? వుట్టినే నీ ప్రేమ ఎంత ఘాటుగా నిలబడుతుందో చూద్దామనుకున్నాను. చవట వాజమ్మలా 'పెళ్ళి సంసారం' వుండీ, ఎంగిలి పనులుచేసే అర్భనాకారం మగాడిలా గడగడ లాడి పోయేవు. మనం నిజంగా పెళ్ళి చేసుకుందాం. ఒక సంసారం పెట్టుకుందాం నే అభిప్రాయముంటే నేను గర్భ ని తెలియగానే నీకా గుండె దడ ఎందుకు వస్తుంది? నీలాంటి పిరికిపందలకి ప్రియురాళ్ళు కావాలి కాని ఆదర్శమయిన భార్యలు పనికిరారు. పెళ్ళి అనే మంత్రం వేయక పోతే నా లాంటి చదువుకునే అమ్మాయిలు రూపాయికీ పదికీ కక్కుర్తి పడే కాల్ గరల్స్‌లా మీకూడా తిరగరు. మీకేం కావాలంటే ఒక సరదా కావాలి! ఆ సరదా మరీ ఛీప్‌గా ఏదో డబ్బు కోసం శరీరం ఇచ్చే వాళ్ళతోకాకుండా మాలాంటి చదువుకునే అమ్మాయిలతో స్నేహం అనీ ప్రేమ అనీ వెంట పడుతూంటారు కొంచెం క్లాసుగా వుంటుందని మీకూ. రంభల్లాంటి పెళ్లాలూ రత్నాల్లాంటి పిల్లలూ వున్నా పైగడ్డి కోసంకతికే మొగాళ్ళకూ పెద్ద తేడా ఏం లేదు. ఇంతమంది ఇన్ని రకాల మగవాళ్ళల్లో 'తన్ని' జీవితాంతం రక్షణ ఇచ్చి కాపాడగలిగే నిజమయిన మగవాడిని కనిపెట్టగలగటం చాలాకష్టం! అందువల్లే, తాత్కాలికో ద్రేకంలో వళ్ళు మరిచి పోయి వేలాదిమంది స్త్రీలు పెళ్ళిళ్ల చేసుకోకుండానే 'అనాధ'లు అవుతున్నారు. ఏ నాధుడిచేత మెళ్ళో తాళి కట్టించుకోకుండానే అనాధలు అయిపోతున్నారు వెర్రి వాడి భార్య వాడివదిన అన్నట్లు, కుటుంబ రక్షణ లేని స్త్రీ జీవితం కుక్కలు చింపిన విస్తరి అవుతుంది. ఇప్పుడిప్పుడే కొత్త చదువుకుని తనని తను పోషించుకోగలిగిన 'స్త్రీ' పురుషుడి విషయం వచ్చేసరికి చాలా వరకు పప్పులో కాలు వేస్తోంది. ఈ తరం అమ్మాయిలు ముందు ఎదుర్కొంటున్నది సెక్స్ సమస్య!"

"అయితే చదువుకొంటున్న అమ్మాయి

అందరికీ సెక్స్ సమస్య ఉంటా యంటావు! అన్నాడు నన్ను వెక్కిరింతగా నవ్వుతూ.

"జాగ్రత్తగా విను. కంగారుపడిపోకు! సహజంగా పద్దెనిమిదీ, పాతికఏళ్ళ మధ్య స్త్రీ మనస్సూ వయస్సూ సెక్స్ అనుభవం కోసంతహతహలాడుతుంటుంది. పూర్వ కాలంలో ఆ వయస్సు వచ్చేసరికి నలుగురేసి పిల్లల తల్లులు అయివుండేవారు. ఆడవారు. ఇప్పుడు చదువులు ఉద్యోగాలు చేసుకోవటంతో ఎక్కడపడితే అక్కడ పాతికేసిఏళ్ళ ఆడపిల్లలు కనపడుతున్నారు. వాళ్ళు సాంఘికంగా తీర్చుకోలేని కోరిక ఏదంటే, అది సెక్స్ అనుభవం! పెళ్ళిళ్ళు చేసుకోవాలంటే చాలా మటుకు కుల గోత్రాలూ, హోదాలూ, కట్నకానుకలూ, ఎన్నో ఎన్నెన్నో కావాలి! వయస్సుకి సహజమయిన ఈ అనుభవం ఎల్లా కలుగుతుంది! ఈ ఆడపిల్లలకి 'కోరిక' తీవ్రతలో విచక్షణా జ్ఞానం నశిస్తుంది. వయస్సు వరద వెల్లువలో కొట్టుకుపోయే ఆడపిల్లలు మగవాళ్ళల్లో తోడేళ్ళు ఎవరో, మేకపిల్లలు ఎవరో తెలుసుకోలేరు. దానితో ఇల్లాంటి అర్థాంతరపు ప్రేమ కథలు జరుగుతాయి నేను నాక్కావలసింది నేను ధైర్యంగా నలుగురి ముందు పొందాను. కొంచెం వయస్సు ఎక్కువ అయినా నిరంజనం నిజాయితీ అయిన మనిషి! ఈ తరం అమ్మాయిలు వేసినట్లు నేను పప్పులో కాలు వేయలేదు."

"అయితే నీకు నిజంగా. అంటే నువ్వు నిజంగా...."

కొండకోనల్లో కొత్తకొత్త వెలుగులు

"సంకుచిత భావాలూ, స్వార్థచింతనా లేని ప్రపంచంలోకి స్వేచ్ఛా స్వాతం
్త్ర్యాల స్వర్గధామంలోకి నాదేశాన్ని నడిపించ"మని విశ్వకవి రవీంద్రుడు మాతృ
ామిని గూర్చి కలలుగన్నారు. భారతదేశంలో చాలా కాలంగా గృహచ్ఛిద్రాలు,
ినిషికీ మనిషికీ మధ్య అడ్డుగోడలు ఏర్పడ్డాయి. అందువల్ల స్వాతంత్ర్యం లభించిన
ర్వాత వెనుకబడిన వర్గాలకు, గిరిజనులకు "కొత్త వెలుగులు" ప్రసాదించే అభివృద్ధి
ార్యక్రమాలు అమలుజరపడానికి అత్యధిక ప్రాధాన్యం యిచ్చారు.

గత 20 సంవత్సరాల కాలంలో గిరిజనుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి పంచవర్ష
ప్రణాళికలు ప్రత్యేక శ్రద్ధ వహించాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమ పంచవర్ష
ప్రణాళికలో రు. 183 77 లక్షలు కేటాయించటం ద్వారా గిరిజనుల సంక్షేమానికి
ిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి ప్రారంభించారు. ఉట్నూరు, అరకు, నరసంపేట,
ాడేరులలో నాలుగు బహూళార్థ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడంద్వారా రెండవ
ప్రణాళిక కాలంలో గిరిజనభివృద్ధికి సమీకృత దృక్పథాన్ని అనుసరించారు.

మూడవ ప్రణాళికా కాలంలో గిరిజన సంక్షేమ కార్యక్రమాలు కొత్తపుంతలు
ొక్కాయి. ఈ కాలంలో 24 గిరిజన అభివృద్ధి మండలాలను ఏర్పాటు చేశారు.
ాలుగవ ప్రణాళికా కాలంలో అభివృద్ధి గమనం శరవేగాన్ని అందుకున్నది. ఈ
ప్రణాళికలో రు. 734-03 లక్షలు కేటాయించారు ఐదవ ప్రణాళిక యింకా గమనార్హ
మైన అభివృద్ధి సాధించాలని ఉద్దేశిస్తున్నది.

గిరిజనులకు పరపతి సౌకర్యాలు కల్పించడంలోను, మార్కెటింగ్ సౌకర్యాలు
కల్పించడంలోను గిరిజన సహకార కార్పొరేషన్ యిన్ని సంవత్సరాలుగా అమోఘ
మైన, ఫలవంతమైన పాత్ర వహించింది. ఈ కార్పొరేషన్ కార్యక్రమాలు 17 జిల్లా
లకు విస్తరించాయి 402 గృహావసర వస్తువుల డిపోలద్వారాను, కార్పొరేషన్‌కు అను
బంధంగా ఉన్న 28 ప్రాథమిక సంఘాలద్వారాను తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది

ఎంపికచేసిన గిరిజన ప్రాంతాలలో సత్వరాభివృద్ధిని సాధించే దృష్టితో గిరిజన
అభివృద్ధి ఏజన్సీ అనే పేరుతో రు. 160-00 లక్షల పెట్టుబడితో వ్యవసాయ ప్రధానం
ైన సమిష్టి పథకాన్ని రూపొందించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో అమలు
జరుపుతున్న ఈ పథకం కార్యక్రమాలు శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ, పార్వతీ
పురం, సాలూరు, టెక్కలి, సోంపేట, పాతపట్నం తాలూకాలోని షెడ్యూల్డు ప్రాంతాలు,
షెడ్యూలేతర ప్రాంతాలకు వర్తిస్తున్నాయి ఈ ప్రయోగాత్మక పథకం అమలుకు
42,300 గిరిజన కుటుంబాలు నివసించే దాదాపు 1,170 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని
ఎంపిక చేశారు.

గిరిజనులు తమ బంగారు భవిష్యత్తుకోసం కన్నుల్లో కోటి కాంతులతో ఎదురు
చూస్తున్నారు.

ర్, సమాచార, పౌరసంబంధ శాఖ ఆంధ్రప్రదేశ్ - హైదరాబాద్

"అవును! అప్పుడు నేను గర్భవతిని కాను."

"ఎందుకలా నటించావు?"

"చెప్పాగా! నువ్వు దడుసుకుంటావో లేదో అని పరీక్షించాను" అంది లత.

"ఒకవేళ నిరంజనం నిన్ను పెళ్ళి చేసుకుందుకు ముందుకు రాకపోతే ఏంచేసే దానివి?"

"ఏమీ చేయను 'డాక్టరు' ఉద్యోగం వుంటుందికదా! ఇంక కాలక్షేపానికా! నీ లాంటి వాజమ్మలు ఎవరో ఒకరు దొరక్క-పోరు."

"బలే బురిడీ కొట్టించావు నిజంగా అప్పుడు మనం పెళ్ళి చేసుకుంటే నువ్వు చాలా ఇబ్బంది పడివుండేదానివి."


"ఏం?"

"నాకేం పెద్ద ఆఫీసరు వుద్యోగంలేదు. ఇంక పైకిపోయే అవకాశాలుకూడా లేవు. నీవా ఇప్పుడు కాకపోతే ఇంకో అప్పు డయినా పెద్దడాక్టరమ్మ వయిపోతావు. అప్పుడు నేను డాక్టరమ్మ మొగుడుగానే మిగిలిపోతాను. ఇప్పుడో నువ్వు ఫలానా ఆఫీసరుగారి భార్య అనిపించుకున్నావు. కొన్నాళ్లకుపెద్దడాక్టరమ్మకుఅయినాఫలానా ఆఫీసరుగారి భార్య అన్న పేరుపోదు ముందు ఏదో ప్రేమగా నన్ను చూపినా తర్వాత తర్వాత నీ ఆదాయం పెరిగాక ఎప్పుడో ఒకప్పుడు మనస్సులో తొందర పడ్డానా!అన్న భావం రాకమానదు. అప్పుడు మన సంసారంలో కలతలు రాకమానవు" అన్నాడు 'నన్ని'.

"బాగుంది! సందో రాజ భవిష్యతి!" అని ఇవి అన్ని ఆలోచిస్తామా! ఎప్పటి కెలా వుంటే అల్లానే సర్దుకుపోయి బ్రతికే స్తాము. పోనీలే ఏదయినా మనిద్దరి మంచి జరిగింది అనుకుందాము. భగ్నప్రేమికుల ముఖాలు మనకెందుకు! ఈపూట ఏదయిన ఖరీదయిన హోటల్‌లో భోజనం చేద్దాం. హాయిగా ఒకరూం తీసుకుని ఎంజాయ్ చేద్దాం!ఏమంటావ్!" అంటూ లేచింది లత.

"నిజమా లతా! ఇంకా నామీద నీకు అభిమానముందా!" అంటూ లేచాడు నన్ని. లత చేతులు పట్టుకుని ముఖానికి అద్దు కున్నాడు. "ఏమాళరా చిట్టితంత్రీ! ఎంత ముఖం చేసుకున్నావ్! నీలాంటివాడ్ని ఏం చేసినా పాపంలేదు! నాలాంటి వాళ్ళవెంట ఎందుకు పడతావు! నీ దగ్గిర డబ్బుంటే రోజుకో దానిదగ్గరకు వెళ్ళు! చివరికి రోగాలతో పుచ్చినప్పుడు నేను ఉచితంగా వైద్యంచేస్తానులే? ఇంకనైనా నీ ప్రేమాట కాలు కట్టిపెట్టి ఎవర్తో ఒక వెంకాయమ్మని పెళ్ళి ఆడి చక్కగా పిల్లా పాపలతో వర్థిల్లు వస్తా! బి విటీయూ! మై బాయ్!" అంటూ వెనక్కి తిరిగి చూడకుండా నడి చింది లత! లత. నన్ని పార్కులోకి రావటంచూసి వాళ్ళని వెంబడించింది చెట్టు చాటున నించుని వాళ్ళమాటలుఅన్ని విన్న నిరంజనం.

"యూ బ్రేవో లతా! ఛాలెంజ్ టు యంగ్ జనరేషన్" అనుకుంటూ మురిసి పోయేడు నిరంజనం!



జ్వరం

వి. ఆర్. శశిధరుడు

రంజీవికి మూడ్రోజులనుండీ జ్వరం. మూసిన కన్ను తెరవకుండా పడి న్నాడు డాక్టర్ వస్తూ, వెళ్తూనే న్నాడు. ఇంజక్షన్ బాటల్సనూ, ప్సల్సనూ, టాబ్లెట్సనూ కొని దిలో పడేశాను

చిరంజీవీ, నేనూ ఒకే ఆఫీసులో పన్చేస్తున్నాము. పెళ్ళి పెటాకులూ అవక పోవటంవల్ల ఒకేగదిని షేర్‌చేసుకొని వుంటున్నాము. మా మనస్తత్వాలూ, నడవడికా వేరైనా-ఒకేగదిలో వుంటున్నాము. అదే మాకు అర్థంకాని పజిల్!

ఉద్యోగంలోని ప్రమోషన్‌కోసం, పగలూ, రాత్రుళ్లూ డిపార్ట్‌మెంట్ పుస్తకాన్ని నేను ముందేసుకుని కూర్చుంటే, వాడువున్న ఉద్యోగాన్నే ఊడగొట్టుకునేలా-అర్ధరాత్రి దాటింతర్వాత గదికిచేరి, ఆలస్యంగా నిద్రలేచి, ఆలస్యంగా ఆఫీసుకు వచ్చేవాడు

వాడు వెలగబెట్టే ఘనకార్యాలు చాలా వున్నాయి

"రమ్మీ" అంటే పడిచస్తాడు. "సెవెన్ ట్వంటీస్ జాక్‌పాట్" అంటే మరీను! మూడ్రోజులకోసారి ఫుల్‌గా తాగి గదికి చేరతాడు. ఆరోజు, "డీల్‌షో" ఎలా మిస్సయ్యిందీ? నాలుగో రౌండ్‌లో జాక్‌పాట్ ఎలా "షో" చేసిందీ, ఆఖరుకు మూడొందల "గైన్"లో ఎలా లేచిందీ కళ్ళకు కనిపించేలా చెప్తాడు. డబ్బుగానీ కావాలంటే షర్ట్ పాకెట్‌లోంచి తీసుకోమని మరీ మరీ చెప్తాడు. డబ్బు లావాదేవీలు మామధ్య లేవు. అందువల్లనేమో, స్నేహం చెడకుండా మిగిలిపోతూవుంది.

వారం రోజుల్లో, ఏరోజునా రాత్రి పన్నెండు గంటలలోపు వాడు గదికిచేరిన సంఘటన నాకు గుర్తులేదు. ఇంటికి వెళ్తున్నట్లు శెలవుతీసుకొని, వూర్లోనేవుండి క్లబ్బులవెంట తెగతిరిగేవాడు.

—బైట వర్షం దంచేస్తోంది. డాక్టర్ వస్తాడో, లేదో తెలీకుండావుంది. పుస్తకాన్ని చదువుతూ కూర్చొనున్నాను.

చిరంజీవి పిల్చాడు జర్వం చూశాను. నూటరెండుంది. కేప్సల్‌నూ, నీళ్ళ గ్లాసునూ చేతికిచ్చాను. విండోకర్టెన్ తొలగించి రోడ్డువంక చూశాను. డాక్టర్ జాడ కనపడకుండా వుంది. చిరంజీవి మళ్ళీ నిద్రలోకి జారిపోయాడు.

* * *

డాక్టర్‌వచ్చి, ఇంజక్షన్ ఇచ్చివెళ్లాడు. రెండు రోజులలో తగ్గిపోతుందని చెప్పాడు. తర్వాత రెస్ట్ తీసుకోవటం ఎంతయినా అవసరం అన్నాడు. చిరంజీవి అంతా విన్నాడు.


"జ్వరం తగ్గి, నేను బ్రతుకుతానంటావా?"

అదిరిపడ్డాను. వాడికా అనుమానం

సుభాషితాలు

ఆడవాళ్ళ అస్త్రాలలో తిట్టడంకంటె పెద్ద బ్రహ్మాస్త్రము ఇతరుల మాటలు వినటం.

—శరత్ బా



ఎందుకొచ్చిందో అర్థంకాకుండా వుంది. మామూలు జ్వరం అని డాక్టర్ చెప్పి మరీ వెళ్ళాడు. వాడు విన్నాడు కూడా!

"రాత్రి నాకోకలవచ్చింది నేను చచ్చిపోయాను. బరియల్ గ్రౌండ్‌లో ఏడుస్తూ నుంచొనున్నావు నువ్వు. కొర్డ్స్ ఫ్రండ్స్ ఒక్కడూ రాలేదు బరియల్ గ్రౌండ్‌కు రావటం కూడా టైం వేస్టేమో "

అతి కష్టంమీద నవ్వును ఆపుకోగలిగాను ఫూల్‌లా మాట్లాడుతున్నాడు. నేను నవ్వితే. అపెండవుతాడు.

"నేను చావకుండా బ్రతికితే "

వాడి కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. దుఃఖాన్ని అతి కష్టంమీద ఆపుకున్నాడు.

"పేకాటా, తాగుడూ నన్ను తినేశాయి. జ్వరాన్ని చేతుల్తో ఆహ్వానించి నామీదకు కొని తెచ్చుకున్నాను." అన్నాడు.

చూస్తున్నాను వాడివంక.

"భవిష్యత్తులో బాగుపడాలన్నది యీ క్షణంలో నాలో కలిగింది. గుడ్‌బై టూ లిక్కర్స్. కార్డ్స్ "


వాడి భుజంమీద చెయ్యేసి. కళ్ళల్లోకి చూచి నవ్వేను. కళ్ళు మూసుకున్నాడు.

* * *

జ్వరం తగ్గి నాలుగురోజులయింది. పథ్యం తీసుకున్నాడు. నాతోపాటే ఆఫీసుకు వస్తూ, సాయంత్రం గదికి చేరుతున్నాడు వాడిలో మార్పును చూచి సంతోషించాను కానీ, నా సంతోషం చెదిరిపోవటానికి అట్టే కాలం పట్టలేదు

—సాయంత్రం ఆఫీసయింతర్వాత పనుందంటూ వెళ్ళిపోయాడు నిద్రచెదిరి రేడియండైల్ రిస్ట్‌వాచ్ వంక చూశాను చిన్నముల్లు రెండుమీదా, పెద్దముల్లు పన్నెండు మీద వున్నాయి.

వాడు ఇంకా గదికి చేరలేదు! [



శీలా సుభద్రాదేవి

"ఈ అడవిలో ఒంటరిగా చిక్కుకున్నానేమిటి బాబూ" అనుకుంటూ ఇబ్బందిగా కూచున్నచోటే అటూ ఇటూ కదిలాను.

అసలు నాకు ఇలాంటి పెళ్ళిళ్ళకి, పేరంటాలకీ వెళ్ళాలంటేనే చికాకు, పాతికేళ్ళు దాటినా యింకా పెళ్ళి కాలేదేమిటని బుగ్గలు నొక్కుకుంటూ పరామర్శించటం, సానుభూతి చూపటం చేస్తారు కొంత మంది అమ్మలక్కలు. అక్కడికి నేను పెళ్ళిచేసుకోనంత మాత్రాన వాళ్ళకొంపేదో మునిగిపోయినట్లు ప్రవర్తించే వాళ్ళని చూస్తే నాకు అరికాలిమంట నెత్తికెక్కుతాది. అందుకే ఎంతో తప్పనిసరి అయితేనే తప్ప ఇటువంటి వాటికి వెళ్ళటానికి యిష్టపడను.

సరోజినికి కోపం వస్తుందేమో నని రాక తప్పలేదు. అదీగాక సెలవురోజు కావటం మరీ తప్పించుకోవటానికి వీల్లేక పోయింది. రెండు నెలలక్రితం ఉద్యోగంలో చేరిన కొత్తలో అనుకుంటాను వీళ్ళింటికి మొదటిసారివచ్చాను. వీళ్ళింట్లో ఎవరితోనూ పరిచయంలేదు. సరోజినితోనైతే రోజంతా కలిసే ఉండటం వలన స్నేహం ఏర్పడింది. ఇప్పుడు ఆవిడ కాస్తా పెళ్ళికూతురాయె!

శ్రీ వెంకటరమణా పిక్చర్స్

జన్మజన్మల బంధం

ఈస్ట్‌మన్ కలర్

స్క్రీన్‌ప్లే దర్శకత్వం పి చంద్రశేఖరరెడ్డి B.A.

నిర్మాతలు యల్ భాస్కరరావు M.Com. యస్ కనక సుందరరావు

సంగీతం కె వి మహాదేవన్

త ప్ప క చూ డ ం డి!

శ్రీ ఎ ల ం స



VEEKAY

రు 50/—బహుమతులతో నూతన శీర్షిక!

మీ ప్రశ్నకు మా
మా ప్రశ్నకు మీ

జవాబు

నిర్వహణ: ధనికొండ హనుమంతరావు

ఇది జ్యోతి నూతనంగా ప్రారంభిస్తున్న శీర్షిక

ఈ శీర్షికకు పాఠకులు ప్రశ్నలు పంపవచ్చును.

ఎన్నో పుస్తకాలతో పాటు జీవితాన్ని కూడా క్షుణ్ణంగా చదివిన ప్రముఖ రచయిత ధనికొండ ఈ శీర్షిక నిర్వహిస్తున్నారు.

ఈ శీర్షికా నిర్వాహకుల గురించి చిన్నమాట: సీరియస్ ప్రశ్నలకు సీరియస్‌గానే బదులిచ్చే ఈయన చిలిపి ప్రశ్నలకు చురకలంటిస్తారు కూడా!

(నో అఫెన్స్ ప్లీజ్!)

శీర్షికా నిర్వాహకుడు నిర్ణయించిన

ఉత్తమ ప్రశ్నకు రు: 25/- బహుమతి వుంది!

అంతే కాదు—ప్రతినెలా పాఠకుల కోసం శీర్షికా నిర్వాహకుడు ఒక ప్రశ్న వేస్తారు. పాఠకుల నుండి వచ్చిన సమాధానాలలో శీ. ని. నిర్ణయించిన

ఉత్తమమైన జవాబుకు రు: 25/- బహుమతి వుంది!

మీ ప్రశ్నలూ, మీ జవాబులు ఒకే కవరులో పంపవచ్చు. అయితే రెండూ రెండు విడి కాగితాలపై వ్రాసిపంపండి. ప్రశ్నలూ, జవాబులూ పంపే కవరుపై 'జవాబు' శీర్షికకు అని స్పష్టంగా రాయగోరుచున్నాము.

ధనికొండ ప్రశ్న:

అత్యంత రుచికరమైనదేది?

ప్రతినెలా ఒకటో తేదీలోపు వచ్చే ఎంట్రీలు మాత్రమే పరిశీలిం


సీరియల్
భీనాదేవి

★ కొత్త సీరియల్ ప్రారంభం

అది దేవాలయంకాదు. చర్చికాదు.

మసీదు, మరిడమ్మగుడి అంతకంటెకాదు.

అక్కడ దేవుడూలేడు. పూజారీలేడు.

అయినా చాలామందికి మతంతో సంబంధంలేకుండా (వి)ముక్తి, మోక్షం దొరుకుతాయి, నాస్తికులతో సహా.

పోనీ కమ్యూనిస్టు కార్యాలయమా? ఛ! ఛ!! అయితేనేం! అక్కడ కుబేరుడి ఎక్కువ, కుచేలుడి తక్కువ లేదు (అనుకుంటారు).

మరైతే? ఏదైనా ఆశ్రమమా? అమ్మమ్మ. ఎంతమాట? అక్కడ బాబాలు, అమ్మలు మచ్చుకూడా లేరు. కాని అక్కడికొచ్చే చాలామంది ఆడవాళ్ళకి ప్రసూతివైరాగ్యం. ఆడ, మగ యిద్దరికీ స్మశానవైరాగ్యం వస్తాయి.

అది కోర్టూ, పోలీస్టేషనూ కాకపోయినా అక్కడికి పొలాలు కలిపేసుకున్న వాళ్ళూ, ఆడవాళ్ళని అమ్మేసినవాళ్లూ, ఖూనీచేసినవాళ్ళూ, అయిపోయినవాళ్ళూ, పన్నులు ఎగ్గొట్టినవాళ్లూ, పళ్ళూడగొట్టించుకున్నవాళ్ళూ, ఇలా నానా గోత్రధ్యః వస్తారు.

పాపం, ఇళ్ళల్లో సరదాలు తీరనివాళ్ళు తీర్చుకోవడానికి అక్కడికి వచ్చినంత మాత్రాన అది లాడ్జింగు అనుకోవడం పొరపాటు.

ఏదీ కాకపోతే మరేమిటది?

అది శ్రీ శ్రీ శ్రీ గవర్నమెంటువారి (ధర్మ) ఆసుపత్రి.

ఒకప్పుడది జెంగాలపాలెం జమీందారుగారి లోగిలి. జమీలు ప్రభుత్వం తీసుకున్నప్పుడు, యీ లోగిలికూడా ప్రభుత్వం తీసుకొని, అంతవరకు పశువుల పాకల్లో వున్న ఆసుపత్రిని యిక్కడికి మార్చి, దాన్ని ఆ జమీందారుగారిచేతే ప్రారంభోత్సవం చేయించింది. ఆ తరువాత కొన్నాళ్ళకి ఆ జమీందారుగారు జబ్బుచేసి యిదే ఆసుపత్రిలో కాలంచేశేరు. యీ ఆసుపత్రి పక్కనున్న ఏటిగట్టునే మట్టిలో కలిసిపోయింది వారి భౌతిక కాయం.

మహాత్ముల ఆత్మలైతే దేశాన్ని పట్టుకొని వేళ్ళాడుతాయి. ముష్టివెధవల

ఆత్మలైతే పట్టుకోవడానికేం వుండవు కనక పిశాచాలై తిరుగుతాయి. మధ్యతరగతి వాడి ఆత్మలైతే కోరికలు తీరక దయ్యాలౌతాయి. కలవారి ఆత్మలైతే ఆ స్తిని పట్టు కొని వేళ్ళాడుతాయి.

గవర్నమెంటు ఆ స్తినైతే లాక్కోగలిగింది కాని ఆత్మని లాక్కోలేక పోయింది.

చావు దేహానికేగాని ఆ స్తికి కాదుకదా!

అంచేత జమీందారుగారి ఆత్మ మాత్రం యిప్పటికీ ఆ ఆసుపత్రి వరండాల్లో తిరుగుతూ వుంటుందని ప్రతీతి.

ఆ ఆసుపత్రిలో—


గదులు అగ్గిపెట్టెల్లాగానూ, వరండాలు సిగరెట్టు పెట్టెల్లాగాను ఉంటాయి. గదుల్లోను, వరండాల్లోను కూడా ఓ పేరుమోసిన ఇనపకంపెనీవారిచే తయారుచేయ బడిన ఇనప మంచాలుంటాయి. ఆ కంపెనీ ఏపేరూ మొయ్యని ముఖ్యమంత్రిగారి మేనకోడలి మొగుడుగారిది. ఆ మంచాలమీద కోనసీమ కొబ్బరిపీచుతో తయారైన పరుపులున్నాయి—

హెల్త్ మినిష్టరుగారిది కోనసీమకాదు. పాపం. ఆయనది రాయలసీమలోని ఓ కుగ్రామం. ఆయన భార్యదీ రాయలసీమే. కోనసీమ ఆయన మాజీ ప్రేయసిది.

ఆ పరుపులపైన పేషెంట్లూ, కింద నల్లులూ కలిసే కాపరం చేస్తారు. ఆ ఆస్పత్రిలోని నల్లులకీ, దోమలకీ కూడా భూతదయ ఎక్కువ. పగలంతా జబ్బుతో బాధపడిన పేషెంట్లని రాత్రివేళ దోమల సంగీతంతో నల్లులు నాట్యంచేసి ఎంటర్టైన్ చేస్తాయి. పొద్దునే పలకరించే హెడ్ నర్సుకి 'గుడ్‌మార్నింగ్' చెప్పికాని వెళ్ళవు. రాత్రి నిద్ర పట్టలేదని ఏ పేషెంటు కంప్లైన్‌చేసినా, మరోసారి ఆలోచించకుండా ఓ దబ్బలంలాంటి సూదితో ఆవదంలాంటి మందు ఎక్కించేస్తాడు కాంపౌండరు. కారణాల్తో అతనికి నిమిత్తంలేదు. అంచేత అక్కడి పేషెంట్లు తెల్లవార్లూ కంటిమీద రెప్ప వెయ్యకపోయినా, పగలు మాత్రం కునికిపాట్లుపడరు.

ఏడ్చే పేషెంట్లని అప్పుడప్పుడు నవ్వించడానికి, నవ్వే డాక్టర్లని ఎప్పుడూ కవ్వించడానికి తెల్లగౌన్లలో నల్ల నర్సులు కొందరు అటూ యిటూ హడావిడిగా తిరుగుతూ వుంటారు. ఆ గౌన్లని గేర్‌లో పెట్టడానికే అన్నట్టు ఎప్పుడూ డీసెలింజన్లా అరుస్తూ వుంటుంది ఓ లేలండు లారీలాంటి హెడ్‌నర్సు. ఆవిడ కూర్చుంటే లేవ లేదు, లేస్తే నడవలేదు. అంచేత ఎప్పుడూ అలా మిరపకాయతిన్న కాకిలా అరుస్తూ వుంటుంది.

ఆ హాస్పటల్ కాంపౌండులో బాగా పెరిగిన అశోక వృక్షాలున్నాయి. జమీం దారు దగ్గర ఉద్యోగంచేసి మనిషి వంగినా, తీవి కుంగని ముసలి దివాన్లా దర్జాగానూ, దిట్టంగానూ వుంటాయి అవి. అవీ జమీందారుగారి కొలువులోనే మరి! ఆ ఆసుపత్రికి



నలుగురో, ఆరుగురో తోటీ లున్నారు.

వాళ్ళ కడుపునిండా సారా వుంటుంది.

కళ్ళనిండా దైన్యం వుంటుంది.

నోటినిండా బూతులుంటాయి.

వాళ్ళెప్పుడూ ఆ చెట్లకిందే వుంటారు.

మందులుంచే పెట్టుకోవడానికి ఒక స్టోర్ రూమునిండా ఖాళీ బీరువాలుంటాయి. ఆ బీరువాలలోపల, పైన కొన్ని సంవత్సరాల దుమ్ముంది. ఆ దుమ్ము, బీరువాలు ఎవరూ ఎత్తుకుపోకుండా కాపలాకి ఒక స్టోర్‌కీపరు వుంటాడు. ఇవికాక అయిదేళ్ళ నుంచి పనిచెయ్యని ఒక ఎక్స్‌రేప్లేంటు, దాన్నెవరూ ముట్టుకోకుండా చూడ్డానికి ఒక రేడియాలజిష్టు కూడా వున్నారు.

అల్లప్పుడెప్పుడో ఓసారి ఎవరో మంత్రిగారు ఆ వూరు కేంపుచేశారు. మంత్రులు కేంప్ చెయ్యడంలో వింత, విశేషం ఏంలేవు. వచ్చిన ఉపద్రవం అంతా ఆ మంత్రిగారి వేలుమీద వేపకాయంత కురుపు అయినప్పుడే. సాధారణంగా అన్ని కురుపులూ సలుపుతాయి. అందులోనూ మంత్రిగారి కురుపు మరీనూ. రాచరికం పోయిన యీ రోజుల్లో రాచకురుపు తరవాత అంతగొప్పది మరి మంత్రికురుపే! మరింక ఆ కురుపు సలుపుకి పుర పెద్దలంతా తుఫానుగాలికి గడ్డిపరకల్లా గజ గజ వణికిపోయేరు. కాని పురప్రముఖులు వణికినంత మాత్రాన కురుపులు సలుపు మానవు. అందువల్ల అప్పటికప్పుడు ఆ కురుపుకి ఎమర్జన్సీ సర్జరీ చేయించేరు. ఆపరేషనంతా కలిపి మొత్తం అయిదు విఘడియలు పట్టింది. అయితేనేం డాక్టరుకీ, మంత్రిగారికీ ఒక

జ్యోతి.

రికి భయంతోను, మరొకరికి బాధతోను చంపంటలు పట్టేశేయి. అఫ్‌కోర్స్. ఆ తరవాత మరో రెండ్రోజులు మంత్రిగారు యిన్‌పేషెంటుగా వుండి సుఖులై వెళిపోయేరు. ఎలక్షన్లకి ముందు ఋణశేషం, ఆ తరవాత శత్రుశేషం వుండనివ్వకూడదన్న పిద్ధాంతం ఆయనది. అంచేత ఆయన పోతూ పోతూ ఆయన ఆ ఆపరేషను థియేటరుకి రెండు ఎయిర్‌కూలర్లు సేంక్షనుచేసి మరీ పోయేరు.

అక్కడ ఆపరేషను చేసేటప్పుడు పేషెంటుకీ, డాక్టరుకీ కూడా చల్లగానే వుంటుంది. ఎటొచ్చీ అక్కడ కురుపులు కలగడం మినహా సర్జరీ జరగదు.

అందుక్కారణం అక్కడ సర్జను లేకా కాదు. పేషెంట్లు దొరక్కా కాదు.

నిజానికి జగన్నాధం ఒకప్పుడు మంచి సర్జను. ఇప్పుడతను మంచి సర్జనో, కాదో చెప్పడం కష్టం. ఎంచేతంటే యీ ఊరొచ్చేక గెడ్డం గీసుకున్నప్పుడు తప్ప బ్లేడుకూడా ముట్టుకోలేదు.

ఎంచేత??

అతని భాషలో చెప్పాలంటే కూరొండుకు తినడానికి కత్తిపీట, మూకుడు వుంటే చాలదు. తరగడానికో కాకరకాయో, బీరకాయో, నూనె, వగైరా యితర సరుకులు వుండాలి. సర్జరీకూడా అంతే. పేషెంటు, డాక్టరూ వుంటే సరిపోదు. మందులు, ఇంజెక్షన్లు, ఆక్సిజను, సెలైన్, బ్లడ్, కాటన్ వగైరా చాలా చాలా వుండాలి. సిరంజిలో మందు, సిలెండర్లో ఆక్సిజను, కళ్ళు తుడవడానికైనా కాటన్ యివేవీ మాదగ్గర వుండవు. జబ్బుతోపాటు పేషెంటు యివికూడా తెచ్చుకుంటే వైద్యం చెయ్యడానికి మాకేం అభ్యంతరం వుండదు. పైకి రాసి తెప్పించుకోకూడదా అంటారు మీలాంటి పెద్ద మనుషులు. 'పైకి'అనే పదార్థం ఎక్కడుందో. ఆ 'పై' వాడెవడో పరమాత్మకే తెలియాలి. అప్పటికే రీములకొద్దీ రిక్వెష్టులు రాస్తూనే వుంటాం. వినే నాధుడేడీ? ఆఖరికి అనాధాశ్రమం నయం మా హాస్పటల్సుకంటె. వాటికో మేనేజరంటూ తగలడతాడు. ఏ నాధుడూలేని అనాధాశ్రమం ప్రభుత్వ ఆసుపత్రి.

ఎప్పుడూ గ్రాంట్సు వుండవు. వున్నవి మావరకు రావు. అసలిలాంటి హాస్పటల్స్ నడపడానికి మేము ఆరేళ్ళు, ప్రభుత్వం అరవై వేలు ఖర్చుపెట్టనక్కర్లేదు. ఏ మందులషాపువాడో్నా, మళయాళ మాంత్రికుడో్నా... '' అని అరనిమిషం ఆగి మళ్ళీ ప్రారంభిస్తాడు.

"నాకసలు యీ హాస్పటల్స్, యీ వైద్యం, మా చదువులు తల్చుకుంటే రక్తం వుడికిపోతుంది. నేను యిక్కడికి వచ్చినకొత్తలో యీ హాస్పటల్ ఎడ్మినిస్ట్రేషన్ చూసి భయంవేసింది.

కాంపౌండర్లు స్వంతంగా, స్వతంత్రంగా వైద్యం చేసేస్తున్నారు.

ఆయాలే పురుళ్ళు పోసేస్తున్నారు.

జ్యోతి

డ్యూటీలో కూడా పీకలవరకు నాటు సారా పట్టేసిన తోటీలు పేషెంట్లని బైటకి బరబరా యీడ్చేసేవారు. పేషెంట్లు భయంతో ఊపిరి ఆపేసి గుడ్లు తేలేసేవారు. కొత్తలో స్టెత్ పెడితేగాని తెలిసేదికాదు వాళ్ళు యీడ్చేది శవాల్నికాదని. మా హాస్పటల్లో పేషెంట్లని ఎక్జామిన్ చెయ్యడానికన్నా, డెత్ సర్టిఫికెట్ కి స్టెత్ చాలా అవసరం.

వీళ్ళందర్నీ ఎలా కంట్రోల్ చెయ్యాలో అర్థంకాలేదు. వాళ్ళకి స్థానబలం వుంది. పైగా మా డి. యమ్. ఎస్. చిన్నప్పుడు అయిదో క్లాసువరకు ఆ వూరి స్టూడెంటుట. మరింక "అడవిలో అమ్మా అంటే ఎవరికి పుట్టేవురా కొడుకా" అని నామాట ఎవరు వింటారు? అంచేత పరిస్థితుల్తోను, మనుషుల్తోను రాజీపడ్డం నేర్చుకున్నాను.

మీకో చిన్న యిన్సిడెంటు చెప్పి ఆపేస్తాను.

ఆ వేళ—

అప్పటికి నేను ఛార్జీ తీసుకొని వారం అయిందేమో.

వరండాలో పేషెంట్లని లైనుగా నిల్చోపెట్టి యింజక్షన్లు పొడిచేస్తున్నాడు కాంపౌండరు ఒక్కసారే సిరంజి బోయల్ చెయ్యడం. నిండా మందెక్కించడం. వరసగా పొడిచేడం.

నాకు ఆశ్చర్యంవేసింది వీడికి యింతమందు ఎలా వచ్చిందీ అనీ. అక్కడసలు ఏమందూ పది డోసులు దాటి వుండదు.

"అందరికీ యింజెక్షన్లు యివ్వమని ఎవరు చెప్పేరు నీకు? అసలంత మందెక్కడిదీ?" అని నిలదీశేను మనిషంటే వాడే. తొణకలేదు బెణకలేదు మానవుడు. మీరు రూమ్ లో వుండండి సార్. ఇదిగో అయిపోయింది. పదినిమషాల్లో వచ్చేస్తాను" అన్నాడు చంటిపిల్లడ్ని "నువ్వుపోయి ఆడుకో" అన్నంత తేలిగ్గా.

ఏఁవిఁ బేహద్బీ! ఆశ్చర్యంతో బిక్క చచ్చిపోయేను.

పది నిమషాల్లో కాకుండా అయిదు నిమషాల్లోనే వచ్చేశేడు. నేనేం మాట్లాడలేదు. అసలేం మాట్లాడాలనిపించలేదు.

అతనే "టాబ్లెట్స్ యిస్తే ఏ పేషెంటూ వప్పుకోడు సార్. ప్రతివాడికీ సూదిమందే కావాలి. మనం టాబ్లెట్స్ యిచ్చినా అవి పారేసి, మరోచోట యింజక్షను తీసుకుంటారు ."

వీడి బతుక్కి సైకియాట్రీ కూడా మాట్లాడుతున్నాడు.

" ఇదివరకు డాక్టరుగారున్నప్పుడూ యిలాగే చేసేవాళ్ళం" అంటూ యిందాకటి ప్రశ్నకి సమాధానం చెప్పేడు.

ఏఁవిఁటి వీడి ఉద్దేశం? పాత డాక్టరు ఏంచేస్తే నేనూ అదే చెయ్యాలా? ఇలాంటి పన్లు చేయించబట్టే టెలిగ్రాంమీద ట్రాన్స్ఫరై పోయేడు.

సరే అదలావుంచు అంత మందెక్కడిది? ఎంత వద్దనుకున్నా నాకు తెలీకుండానే నా గొంతుక కఠినంగా వుంది

ఇలాంటివాటికి బెదిరే ఘటమా? నా అజ్ఞానానికి వాడికి నవ్వొచ్చినట్టుంది కాని పై ఆఫీసరుదగ్గర నవ్వకూడదన్న సంగతి వాడికి తెలుసు వాడి తెలివితేటల్ని మనవేం శంకించ నక్కర్లేదు

అర్జునుడికి గీతోపదేశం చేస్తున్న కృష్ణుడి పోజుపెట్టి ఏవుంది సార్ మంది ఎక్కువైతే మందు పల్చన అని అతి ఎంఎల్‌గా మందోపదేశం చేశేడు

గీతోపదేశం తరవాత అర్జునుడిలాగే నాకూ యుద్ధం చెయ్యాలనిపించింది వాడితో కాని వాడికా ఊర్లో ప్రైవేటుగా ప్రాక్టీసు పల్లిగ్గా పలుకుబడి చాలా వున్నాయి వాడితోగనక నేను యుద్ధంచేస్తే మాక్సిమమ్ నేను వాడ్ని ఓ రెండు లెంపకాయలు కొడ్తాను లేకపోతే నాలుగు తిట్లు తిడతాను కాని వాడు నా కాళ్ళు విరిచేసి నా పీకకోసేసి నా చేతిలోనేపెట్టి పంపించేస్తాడు వాడ్ని చూసిన ఎవరికైనా కట్లపాము చర్మం తొడుక్కున్న నాగుపాము గుర్తొస్తుంది వాడు ఎప్పుడు నవ్వినా నవ్వు చివర చిటికెడు విషం కనిపిస్తుంది

అంచేత నెమ్మదిగా నచ్చచెప్పేను

చూడు సుందర్రావ్! నీ పేరు సుందర్రావేనా? నువ్విలా చెయ్యడంవల్ల ఎవరికైనా ఏమాత్రం లాభం వుంటుందంటావా? అవును నిజవే మనదగ్గర మందులు స్టాకు వుండదు వాళ్ళేమో కొనుక్కోలేరు ఐ ఎగ్రీ నేను కాదనను కాని యిలా మందంతా మంచినీళ్ళు కలిపేస్తే అదేదో డిస్టల్డ్ వాటరే ఒక్కడూ బాగుపడడు మనకీ చెడ్డపేరు అంచేత నేనో ఉపాయం చెప్తాను మాటవరసకి మనదగ్గర పెన్సిలిన్ పది డోసులే వుందనుకో

పది ఎప్పుడూ వుండదస్సార్ ఎనిమిదో తొమ్మిదో మాటకి అడ్డొచ్చేడు

మాటకి అడ్డురాకురా హరిశ్చంద్రా అన్నమాట నోటిచివరే ఆగిపోయింది "మాట వరసకి అనుకో అప్పుడు ఒక ఎనిమిది మందికో తొమ్మిది మందికో పెన్సిలినే యిచ్చేయ్ ఏదీ కలపకు మరింక ఆ మిగిలిన ఒకటి రెండు డోసులు ఏది ఎంత కలుపుతావో నీ ఓపిక అలా అయితే కనీసం వో ఎనిమిది మందైనా బాగుపడతారు అన్నట్టు ఎరంజికూడా అప్పుడప్పుడు బోయిల్ చేస్తూ వుండు నెమ్మదిగానే నచ్చచెప్పేను

అంతా విన్నాక వాడు అవునన్లేదు కాదన్లేదు ఫరవాలేదు పనికొస్తావు అన్న ఎంకరేజింగ్ చూపొకటి నావేపు విసిరి వెళ్ళిపోయేడు

(కాని వాడు నిజంగా పేషెంట్లకిచ్చేది ఆ ఒకటి రెండు డోసులేనని మిగిలినవి వాడి ప్రైవేట్ ప్రాక్టీసు నిమిత్తం నడిచి వెళిపోతున్నాయన్న నిజం జగన్నాధానికి తెలీదు తెలిసుంటే వాడ్నీపాటికి చంపేసి జైలుకో తన అంతరాత్మని చంపుకోలేక

రిజైన్‌చేసి ఇంటికో వెళిపోయుండేవాడు)

ఎప్పుడైనా ఎవడైనా జబ్బుతగ్గి నన్ను దేవుఁడనీ ధర్మప్రభువనీ దణ్ణా పెడితే నాకు నవ్వాలో ఏడవాలో తెలీక ఓ వేదాంతపు నవ్వు నవ్వుతాను అసలు దగ్గ జలుబు జ్వరం తలనొప్పి వగైరాలు వాటంతటవే తగ్గిపోతాయి మా క్రెడిట్ ఏఁ వుండదు అసలు యీ ప్రిన్సిపల్‌మీదే గవర్నమెంటు హాస్పిటల్సు నడుస్తాయి జబ్బైనా ముందు పెంచేసి తరవాత యిన్‌స్టాల్‌మెంటు బేస్‌మీద తగ్గించాలి అన పాలసీ మీద ప్రైవేటు హాస్పిటల్స్ నడుస్తాయి ఇదీ వైద్యాంతసారం

జగన్నాధం టేబిలుమీద ఒక కాలింగ్ బెల్లు నాలుగు అట్టపెట్టెలూ వుంటాయి అందులో రెండు పెట్టెల్లో ఎ ఎ ఎ టాబ్లెట్లు మరో రెంటిలో ఎ బి ఎ టాబ్లెట్లు (వి మిన్లు) ఉంటాయి ఎప్పుడైనా వాటిలో ఏదైనా ఖాళీ అయితే పని ఆగిపోకుండా వుం డానికి మిగిలిన వాటిలోంచి అప్పుతీసుకొని సర్దేస్తారు బెల్లు ఒకసారి నొక్కితే "అయ్యా అంటూ వస్తుంది ఆయా రెండుసార్లు నొక్కితే అమ్మా! బాబు! అంటు పేషెంటు వస్తాడు కంటిన్యూస్‌గా నొక్కితే కాంపౌండరొస్తాడు క్యా బాత్‌హై అన్న మొహంపెట్టి

ఎప్పుడు చూసినా అక్కడ పేషెంట్ల క్యూ తెలుగు సినిమా రిలీజైన్నాడు నేల బుకింగులా అతి రద్దీగా వుంటుంది ఎంత స్పీడుగా కేసులు డిస్పోజ్ చేసినా అదంతే పేషెంటు ఊరు పేరు వగైరాలు కనుక్కొని చిత్రగుప్తుడి చిట్టాలాంటి ఓ ఎ రిజిష్టర్లో ఎంటర్‌చేసి వాటిని మళ్ళీ సినిమా టిక్కెట్టంత చిన్న కాయితం ముక్కమీద ఎక్కించి దాని మొహాన ఓ నెంబరు వేసి దాన్ని పేషెంటు చేతిలో పెట్టేసరికి పరిగెత్తినట్టు చేసినా పదినిమషాలు పడుతుంది ఆ తరవాత పేషెంటుని పరీక్ష చేయడానికి ఓ అర నిముషం ఏ మందివ్వాలో ఆలోచించడానికి ఓ పావు నిముషం చెయ్యి టేబిలు మీదకు చాపి మందు అందుకోడానికి మరో పావు నిముషం వెరసి ఒక్కొక్క పేషంటుకి పదకొండు నిముషాలు పడుతుంది ఆ రేటున ఐదోవంతు క్యూ కూడా అవదు రోజుకి మిగిలిన వాళ్ళంతా మర్నాడు రావల్సిందే

సాధారణంగా డాక్టరు కుర్చీమీద నుంచి లేవాల్సిన అవసరం ఎప్పుడో కాని రాదు పేషంటుని కళ్ళతోనే పరీక్ష చేసి అప్పుడప్పుడు రెండు ప్రశ్నలడిగి ఎప్పు డైనా వాడు చెప్పే మాటలు వింటాడు ఆ తరవాత తన కబంధ హస్తాన్ని టేబిలు మీదకు చాపి ఏపెట్టి అందితే అందులో మాత్రలు తీసి ఇస్తాడు లెక్కపెట్టి మరీ

ఆ ఆస్పత్రిలో జగన్నాధం కాక ఒక లేడీ డాక్టరుకూడా వుంది ఆమె పేరు రుక్మిణీ బాయి చదువుకునే రోజుల్లో ఆవిణ్ణి మగపిల్లలు ముద్దుగా రుక్మిణీ బోయ్ అని పిలుచుకునేవారు ఆవిడ ఛెస్ట్ వింబుల్డన్ టెన్నిస్ కోర్టులా వుంటుంది కడుపు ఎప్పుడు చూసినా ఆరోనెలా! అనేట్టు వుంటుంది ఎత్తుగా వుండాల్సిన చోట పల్లం గానూ పల్లంగా వుండాల్సినచోట ఎత్తుగానూ వుండి మొత్తానికి ఆవిడ ఎత్తుపల్లాలతో

ృత్తుగా వుంటుంది. ఆవిడ 'ఎత్తు'ల మనిషనికూడా ప్రతీతి. తన కూతుర్ని ర్ను చేస్తానని ఒట్టుపెట్టించుకుని మరీ కన్నది ఆవిడ్ని ఆవిడ తల్లి. ఆవిడకి ఆశ, యం మాత్రం మరో డాక్టర్ని చేపట్టాలని. ఆ ఆశ, ఆవిడకి ముప్పై అయిదేళ్ళు డిపోయినా ఆశగానే మిగిలిపోయింది. అయినా ఆవిడింతవరకు ఏ డాక్టర్నీ చేపట్ట ం సరికదా కాలుకూడా పట్టలేకపోయింది. అందుక్కారణం నలుగురూ పదిరకాలుగా ప్పుకుంటారు.

ఆవిడ ఎమ్.బి.బి. యస్‌లో ఏ పుస్తకమూ రెండోసారి చదవలేదు. మొదటిసారీ వలేదు. అయినా ఆవిడ ఎక్కడా ఏ పార్టూ తప్పలేదు. తప్పకపోవడం ఆవిడ తప్పు దు. ఆవిడ తండ్రి ప్రస్తుత ప్రొఫెసరుగారు, తాత మాజీ మంత్రిగారు కలిసి ఆవిడ్ని క్కడా తప్పనియ్యలేదు. ఆ సంగతి తెలీని ఇ.ఎన్.టి. ప్రొఫెసరొకసారి ఆవిడ్ని కస్మాత్తుగా తప్పించేస్తే యూనివర్సిటీవారు ఆసారి పదిమార్కులు మోడరేషన్లో వేపి విడతో పాటు మరో యిరవై మందినికూడా పాస్ చేశేరు. ఇలాంటి చిన్న చిన్న విష యాలు ఆవిడసలు పట్టించుకునేది కాదు. ఆవిడ మెడికల్ కాలేజీలో చేరినప్పటి నుంచి న్నెగరేసుకుపోయే కృష్ణమూర్తి కోసం వెదకడంతోనే సరిపోయింది. ఆవిడ కలల ంట ఎక్కడా కనిపించలేదు సరికదా కనీసం మెడిసన్ పధ్నాలుగుసార్లో, పదహారు గార్లో దండయాత్ర చేపిన గజనీ, ఘోరీ మహమ్మదులుకూడా ఆవిడకి దొరకలేదు.

చదువై పోయిన వెంటనే తాతగారి తొందరపాటువల్ల ఉద్యోగంకూడా వచ్చింది. అందువల్ల ఆవిడకి వైద్యం నేర్చుకునే అవకాశమే లేకపోయింది. తండ్రి డిగ్రీని, తాత ఉద్యోగాన్ని యిప్పించగలిగేరు కాని ఆవిడ బదులు పనెవ్వరూ చెయ్యలేరు. అంచేత ఆవిడ హాస్పిటల్లో వున్నంతసేపూ నొప్పులు పడుతున్న పెద్దపులిలా వుంటుంది.

ఆ హాస్పిటల్లో పురుళ్ళ కేసులు బాగానే వుంటాయి. ఇంత కాలానికి మనకో లేడీ డాక్టరొచ్చింది, మరింక పురుళ్ళు పరపర పోసేయొచ్చు అనుకున్నారు అక్కడి స్టాఫంతా.

ఆవిడ ఆ వూరొచ్చిన కొత్తలో

ఆవేళ ఆదివారం. కనకమ్మ అనే ఓ కలవారమ్మాయి కనడానికొచ్చింది. పొద్దు టనగా వచ్చిన ఆవిడకి అర్ధరాత్రికి కాని అందుకోలేదు నొప్పులు. అప్పటికి చాలాసార్లు నొప్పులు వచ్చి తగ్గిపోయేయి. కానీ యిప్పుడలా కాదు. నొప్పులు కొంచెం ఎక్కు వయ్యేయి. ఆవిడచుట్టూ చేరినవాళ్ళు హడావిడిగా తిరిగేస్తున్నారు, డాక్టరమ్మని పిలవ మంటూ. ఓ అరవై సార్లు పిలిపించుకున్నాక "చూడండీ, నొప్పులు మరీ ఎక్కువైతే పిలవండి" స్టైయిలిష్‌గా అని హైహీల్సు టకటకలాడించుకుంటూ వెళిపోయిందావిడ.

ఆ అమ్మాయి అసలే చిన్నపిల్ల. పైగా మూడు తరాలకి ఒక్కర్తే అమ్మాయి. బూరుగుదూది పరుపులమీదే పెరిగింది. అంచేత ఆస్పత్రి ఎగిరిపోయేటట్టు అరిచే స్తోంది. ఆ అమ్మాయి అరుపులకి వాళ్ళవాళ్ళంతా భయపడిపోయి మరోసారి డాక్ట రమ్మని తీసుకురమ్మని గోల ప్రారంభించేరు.

"ఇంకా టైము కాలేదు. టైమవుతే మేమేపిలుస్తాం. మీ అమ్మాయిని కొంచెం ఓర్చుకోమనండి" అన్నారు నర్సులు. వాళ్ళు వినలేదు. పైగా వాళ్ళమ్మాయికి ఓర్పు తక్కువన్నందుకు నొచ్చుకున్నారు. "గొడ్రాలికేం తెలుసు బిడ్డ నొప్పులని మా పిల్ల బాధ మీకేం తెలుస్తుంద"ని బాహాటంగానే విసుక్కున్నారు, నర్సులంతా గొడ్డువాళ్ళై నట్టు. కేవలం వాళ్ళగోల భరించలేక డాక్టరమ్మని పిలవక తప్పలేదు, ఎందుకు అప్పుడే పిల్చేరని తిడుతుందేమోనని భయపడుతూనే వాళ్ళ భయం అర్ధంలేనిది. ఎంచేతంటే యింకా టైముపడుతుందన్న సంగతి ఆవిడకి తెలీదు.

ఆ అమ్మాయికిదే తొలికానుపు.

పాపం! డాక్టరమ్మకీ అంతే.

అంచేత ఆ అమ్మాయి కేకలకి ఆవిడకి చాలా కోపం వచ్చింది. ఆవిడ వస్తూనే చాలా హడావిడి చేసింది. ఆ తరవాత యింకేం చెయ్యాలో అర్ధంకాలేదు.

యీలోగా కడుపులోవున్న పిల్లకి బైటికి రావాలని బుద్ధిపుట్టింది. కాని తల్లి వేసే కేకలకే భయపడిందో, డాక్టరమ్మ హడావిడికే బెదిరిపోయిందో కాని తొంగి చూసి లోపలికి పారిపోవడం ప్రారంభించింది. అలా ఆ పిల్ల, డాక్టరమ్మ చాలాసేపు దోబూచు